17-8-84
180 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



భాష్పాంజలి !


92 ఏళ్ల పరిపూర్ణ జీవితాన్ని గడిపిన
ఋషి వంటి కవి–స్వభాషాభిమాని–
నవ్య సాహితీ యుగ కర్త– జాతీయ కవి
ఆచార్య రాయప్రోలు సుకవి-
మృతికి స్మృతిగా –
నా కను కొలకుల,
ఎదజిమ్మిన
బాధా తప్త శోకోద్భృతి
నా యీ సంతాప సూచక ప్రకటనాకృతి

— నవీన సాహితి భాష, పిడుగురాళ్ల

కవితాంజలి

స్త్రీని మాతృమూర్తిగ భావించి
దైవ భావనతో దేవీ పీఠంపై ఉంచి
ఆరాధించిన అకలుష మనీషియతడు
మమతల మావిచిగుళ్లను మెక్కి
మధుర కవితా గానం చేసిన
మచ్చలేని మనసున్న కోకిల స్వామి యతడు
ఆంధ్రభాషా సరస్వతికి
అభినవగ్రైవేయ హారాలను సమర్పించి
జడకుచ్చులన్నిన ధన్యజీవియతడు
ఆంగిక సౌందర్యం కన్న ఆత్మ సౌందర్యం
మిన్నగ యెంచి
అమల శృంగార తత్త్వ ప్రబోధం గావించి
అందరి డెందాలల(ంక)రించిన ఆంధ్ర భాషా
సేవకుడతడు
సంప్రదాయ ప్రీతిలో సొగసు చూపించి
హృద్యమైన పద్యాలను ప్రజల కందించి
తెలుగు వాణికి క్రొత్త వెలుగు నిచ్చిన
వాడతడు
నవ్యకవితకు నాంది పలికిన
భావకవితా పితామహుడతడు
రసమయజగతును
రమ్యాలోకనం చేసిన రాయప్రోలు యతడు

— నారాయణం శేషుబాబు, అప్పాపురం



కథలు

'కుసుమ', 'ప్రేమ పరిమళం' కథలు మాకు బాగున్నాయి ''ప్రేమ పరిమళం'' అచ్చు తెలుగు సినిమా కథలాగే ఉంది

శ్రీమతి సుజాతాశంకర్, ఖమ్మం

* * *

22–6–84 సంచికలో ''ఫైనల్ డయాగ్నొసిస్'' చదివాక–కథకి నోరుతిరగని ఆంగ్లపేరు పెట్టడంలో వున్న ఔచిత్యం అర్థం కాలేదు మాలతిలాంటి యిల్లాలు వెయ్యికి ఒక్కరేనా వుంటారా అని ఆలోచిస్తే, అనుమానమే బద్ధకం–అనే ఒక అతిచిన్న గుణానికి, ఉత్ప్రేక్ష అనే తీవ్రమైన మసాలా తగిలించి, మన ముందు వడ్డించారు రచయిత్రి తెలుగు యింటి గృహిణి, పసి హృదయాలను, భర్త మనస్సును అర్థం చేసుకోకుండా, జబ్బులపేర్లతో జీవితంలో నటిస్తుందంటే చాల అతిశయోక్తి అనిపిస్తుంది వాస్తవాన్ని ఆసక్తికరంగా చిత్రించడం నేటి రచయితలకి అవసరం అని అనిపిస్తుంది అయితే రచన శైలి బాగుంది అందుకు రచయిత్రిని అభినందించవలసిందే నిజంగా జబ్బులతో బాధపడే యిల్లాళ్ళకి మనస్తాపం కలిగించక మానదు ఈ కథావిధానం

బి భారతి, భువనేశ్వరం–2

కుసుమ

6–7–84 నాటి వారపత్రికలో వెలువడిన 'కుసుమ' చదివాక, 'చాల కాలానికి మరో మంచి కథానిక' అన్న భావం కలిగింది

కథావస్తువు చెప్పిన తీరు, పాత్రల రూప కల్పన చాల ఉదాత్తతగా వుండి మనస్సును ఆకట్టుకున్నాయి

అభాగ్యపు అన్నయ్య, చెల్లెలి పాదాలకు నమస్కరించే సన్నివేశం ''తల్లిగా చెల్లిగా తనే నన్ను కాపాడుతోంది'' – అని చెప్పే ఆ అన్న మాటలు హృదయాన్ని ద్రవించివేశాయి కళ్ళు చెమ్మగిల్లాయి 'సుబ్రహ్మణ్యం' వుత్తరంలో రచయిత సంస్కృతీ సంస్కారాలు, విప్లవాత్మకమైన భావాలు ప్రస్ఫుటమై ఈ కథకు సాంఘిక ప్రయోజనాన్ని సంతరింపజేశాయి

పాఠకులకు ఆనందానుభూతిని, రసాస్వాదను కలిగించడమేకాక, సాంఘిక ప్రయోజనకారియైన వర్ణాంతర వివాహాలను సమర్థించిన రచయిత శ్రీ కె కె రామయ్యగారికి నా హృదయపూర్వక అభినందనలు

గంధం బాలగంగాధరశర్మ, చార్‌బటియా

దుబాషీ వ్యాఖ్యలు

డా జయ్‌దుబాషీగారి 'మతఃకలహాలా ? రాజకీయ హత్యలా?' అన్న వ్యాసం [29 6 84 పత్రికలో] చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోతున్నాను

రచయిత పిచ్చి మతోన్మాదిగా వ్రాసినట్లున్నది టీవీలో ఒక మనిషి రూపం చూచి పాపం ఆయన అతన్ని 'ఆవారా' అనుకోటం చాలా పొరపాటు మతోన్మాదులైన 'శివసేన' రాస్వసం వాళ్ళు రెచ్చగొట్టిన 'భివండీ' గొడవను కేవలం టి వి లో చూచి [అదీ రంగు టి వి లో] దాన్ని రాజకీయం అంటున్నాడాయన ఎదురు నిలిచే ధైర్యం లేక దాక్కొని గెరిల్లా యుద్ధం చేసిన 'శివాజీ' మతోన్మాది కాడా ? అతనేమన్నా దైవసమానుడా ? అతని జయంతి జరిపి పరమతస్థులను దూషించితే ఎవరు ఊరుకుంటారు ? అల్ప సంఖ్యాకులు కదా అని ఆయన ఆ వ్యాసం అలా వ్రాయటం ఏం బాగోలేదు ఇలాటి వాళ్ళవలనే పంజాబంతా అల్లకల్లోలం అయింది ఇలాటి రచనలవలనే గొడవలు మరీ ఎక్కువవుతాయి నా ఉత్తరం ప్రచురించకపోయినా ఫర్వాలేదు కానీ మీరు మాత్రం పరోక్షంగా మతోన్మాదులను ప్రోత్సహించవద్దు అని నా మనవి [దేశంలో ఔరంగజేబు జయంతి కూడా జరిపితే ఎలా ఉంటుందో రచయితను కనుక్కోండి పాపం]

ఎన్నో ఏళ్ళనుండీ లౌకిక పత్రికగా ఉన్న మీ సంస్థకు మీరు చెడుపేరు తెచ్చుకోవద్దు

జవహర్, హైదరాబాదు



సపరి వార పత్రిక



ఎన్నాళ్ళగానో మీరు ఎదురు
చూస్తున్న స్వాతి సపరి వారపత్రిక
తొలిసంచిక తొలకరి పులకింతగా
మార్కెట్లోసిద్ధంగా వుంది.

మీ ఉత్తమాభిరుచులకు ప్రతీకగా,
మీఆదరాభిమానాలే ఆభరణాలుగ
వెలువడే స్వాతి సపరి వారపత్రిక
వారం వారం ఓ నవరస మణిహారం...
రసజ్ఞులైన మీకు నిత్యనీరాజనం.

ఉత్తరాలు

సెక్సీ

"జీవితం మైనస్ సెంటిమెంట్" చాలా సెక్సీగా నున్నది. ఇంత సెక్సీగా ప్రచురితమైన నవల 'ఆంధ్రపత్రిక'లో ఇదే మొదటిదేమో? ఇలాంటి కథలు ప్రచురించవద్దని మనవి.

డి. మాధురి, ఇతరులు,
రాయగడ.

నాటిక పోటీలు

స్థానిక కళారంజని కల్చరల్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి 'నాటిక' పోటీలు, మరియు (జిల్లాస్థాయిలో) 'జానపద నృత్య నాటిక'ల పోటీలు, పాటల పోటీలు జరుగుతాయి.

పోటీలో పాల్గొనదలచిన యువ కళాకారులు తమ నాటికలను తెలియచేస్తూ తమ ఎంట్రీలను ఈ నెల 28 వ తేదీలోగా –

కళారంజని కల్చరల్ అసోసియేషన్, స్టేషన్ రోడ్, ఖమ్మం – అడ్రసుకి పంపవలసిందని కోరిక

ఎస్. ఓమెన్‌బాబు, ఖమ్మం.

డాక్టర్ సలహాలు

నేను ప్రతివారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువుతుంటాను డాక్టరు సలహాలకి వెంకటేశ్వరరావుగారు చక్కగా సలహాలు ఇస్తున్నారు దయచేసి డా॥ కె. వెంకటేశ్వరరావు గారి అడ్రసు తెలుపగలరని ప్రార్థన. నా సమస్యను డాక్టరుగార్కి తెలుపవలెననుకుంటు న్నాను

పి వెంకటేశ్వరరావు, దెందుకూరు.

★ డాక్టర్ సలహాలు శీర్షికకి ప్రశ్నలని ఆ శీర్షిక పేర కేరాఫ్ ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి పంపాలి. సం.

జవాభా

22–6–84, ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "ఉత్తరాలు" శీర్షికనందు తిరుపతి నుండి శ్రీ పి కరుణానిధి గారు వ్రాసిన జనాభా–దారిద్ర్యం అను ఉత్తరానికి ఇది నా జవాబు.

శ్రీ పి. కరుణానిధిగారు శ్రీ నరేంద్ర గారిని ఆలోచనలేని వారిగా దుయ్యబట్టడం బాగాలేదు. అంతేగాక జనాభా అధికమయితే దారిద్ర్యం రాదని. అధిక జనాభా అనేక పాలక వర్గాలు, ప్రజల ఆలోచనల్ని ప్రక్కదారికి మళ్ళించి తప్పించుకోడానికి తరతరాలుగా ఆడుతున్న పెద్ద అబద్ధం మాత్రమే అన్న నగ్న సత్యాన్ని పాఠకులకు తెలియజేయడం హాస్యాస్పదంగా ఉన్నది వారు ఉదాహరణకు "చైనా" దేశాన్ని ప్రస్తావించారు కానీ అక్కడ ... నియంత్రణ పథకాన్ని చాలా గొప్పగా అ... చేస్తున్నారు. ఇంటికి ఒక బిడ్డను మాత్రమే కనడానికి హక్కు ఉంది ఆ దేశంలో మరి.

"నేడు ప్రపంచమంతటా జనాభా శాస్త్రవేత్తలు, ఆర్థిక శాస్త్రవేత్తలు, ప్రభుత్వాధినేతలు "జనాభా సమస్య"ను ప్రముఖ సమస్యగా గుర్తించి అందుకు పరిష్కారం కొరకు అనేక పద్ధతులను ప్రవేశ పెడుతున్నారు. జనాభా సమస్య మాత్రము దారిద్ర్యమునకు మూల హేతువు అని ఘంటాపథంగా చెప్పగలను. జనాభా సమస్య మన దేశమునకు మాత్రమే సమస్య కాదనీ ప్రతి దేశంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్య అనీ ముందుగా గుర్తించి, అందుకు తగినట్లు ప్రతి వ్యక్తి కుటుంబ సంక్షేమ పథకాలను ఆచరించి. తద్వారా సుఖ సంతోషాలతో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే మన దేశం కంటె మరొక సౌభాగ్యదేశం మరొకటి ఉండదని విశ్వసిస్తున్నాను.

ఎస్. సి. హుశేన్, తిరుపతి.

తాజ్ మహల్ ....

నేను రాసిన తాజ్‌మహల్ వ్యాసంపై వస్తున్న విమర్శలు గ్రహించి ఈ ఉత్తరం రాయవలిసి వచ్చింది.

అసలు తాజ్‌మహల్ తేజేశ్వరాలయమని చరిత్రను శోధిస్తున్న శాస్త్రకారులు అంటున్నారు. ఇప్పుడు కుతుబ్ మీనార్ మిహిరభోజుని కీర్తి స్తంభమని కూడ వారే సెలవిస్తున్నారు.

వాస్తవాలను వక్రీకరించారేమోనని మాత్రమే నేను అభియోగం తెచ్చాను నేను రాసింది నిజం కాకపోవడానికి చాల తక్కువ అవకాశముంది. ఎందుకంటే ఆర్కియోమెట్రీ నూటికి నూరుపాళ్లు "విజ్ఞానశాస్త్రం!"

ఎన్నో హిందూ దేవళాలను సమాధి చేసిన సంఘటనలు మహమ్మదీయ రాజుల కాలంలోనే మనకు ఎక్కువగా కానవస్తాయి.

ఈ మాట అన్నంత మాత్రాన ముస్లిమ్‌లను చిన్నచూపు చూడడం జరిగిందని అనుకొంటే ఎలా? నిజానిజాలు ఇంకా తేల్చకుండానే మత మీమాంస తీసుకురావడం వివేకం కాదనే నేను అభిప్రాయ పడుతున్నాను.

డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు,
తిరుపతి

గమనిక

3.8 84 సంచిక విషయానుక్రమణికలో 'ఫాలాక్షుని డైరీ-63 అని పొరపాటున ప్రచురింపబడింది. అచ్చు పొరపాటుకి చింతిస్తున్నాము -సం.

[66 వ పేజీ చూడండి]

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

శుక్రవారం 17-8-'84
శ్రీ రక్తాక్షినామ సం శ్రావణ బ షష్ఠి

సంపుటము 76 : సంచిక 49

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు 1-80
ఆరు మాసాల చందా	రు 46-80
పోస్టులో ఏడాది చందా	రు 101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
అనూరాధ, జయశ్రీ, శిరీష
ఫోటో - ఎస్ జి కె మూర్తి (ఎస్ బి ఐ)

కథలు :

ముగింపు	9
అంతఃపురంలో కటిక చీకట్లు	23
వలయం	50

సీరియల్ నవలలు :

దాగుడు మూతలు	14
స్వాతి జల్లు	26
శ్రావణి	44
జీవితం మైనస్ సెంటిమెంట్	54

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు-4, న్యూఢిల్లీ లేఖ-8, అద్భుత వ్యక్తులు-21, ఇ'వేమన' పద్యాలు-24, వారఫలం, వ్యక్తిగతం-25 డాక్టర్ సలహాలు-33, సినిమా-36, ధర్మపథం-48, ఫాలాక్షుని డైరీ-53, ప్రశ్నావళి-64, హైదరాబాద్ నోట్‌బుక్-65, అవీ–ఇవీ–అన్నీ-66

విదేశంలో దుబాషీ

ఇంగ్లీషు మాట్లాడటానికి ఇష్టపడరు

పారిస్ :

పారిస్‌కి రాకూడని రోజు వచ్చాను నేను వచ్చిన వేళ కూడా సరయినది కాదు ఆ వేళ ఆది వారం ఆదివారాలనాడు పారిస్ నగర వాసులు కొంచెం సలతగా లేదా బద్దకంగా ఉంటారు కాని ఆ రోజు ఒక పెద్ద ప్రదర్శన ఎదురయింది నాకు ఇలాంటిది ఈ మధ్య జరగలేదని టి వి లో అన్నారు ఇంతకీ ఆ ప్రదర్శన ఏమిటి? కాథలిక్కు పాఠశాలల వ్యవహారాలలో ప్రభుత్వం వారు పెత్తనం చెయ్య రాదు - అంటూ చాలా మంది ఊరేగింపు వెళ్లారు చాలా మంది అంటే పది లక్షల మంది అధ్యక్షుడు మిట్టరాండ్ ఏవేవో చిట్కాలు ప్రయోగిస్తూ ఉంటారు రాజకీయాలలో అలాంటిది ఇదొకటి అది కాస్తా వెడిసి కొట్టింది ఇన్ని లక్షల మందీ "బాస్టిల్" కారా గృహం దగ్గరికి ఊరేగింపు వెళ్లారు ఫ్రాన్సు విప్లవం ఈ జెయిలు వల్లనేగా పెల్లుబికింది? నేను చూసిన ఊరేగింపులో జనం చిన్న జండాలనీ, బడి పుస్తకాలనీ గాలిలో ఆడిస్తూ, నినాదాలు పలుకుతూ వెళ్లారు పారిస్‌లో అల్లరులతో కూడిన ప్రదర్శనలు అపురూపం అనిపిస్తుంది - ఎందుకో గాని (విప్లవం సంగతి ఎలాగ ఉన్నప్పటికీ, డిగాలే కాలంలో ఏమయినప్పటికీ) నన్ను విమానాశ్రమంలో కలుసుకోవటానికి గవర్నమెంటు ఉద్యోగి ఒకాయన వచ్చాడు ఆయన ఈ ప్రదర్శన మూలంగా కలిగిన ఇబ్బందికి క్షమించమని నన్ను అడిగాడు ఊరేగింపు ముందు వెళ్లిన ఆయన ఒక బిషప్ సంపులో కావలసినంత మంది "ఫాదరీలు" కనపడ్డారు నాకు ఫ్రాన్సు దేశం వారికి విద్యాభ్యాసం, మతం పట్ల అభిమానాలు ఎక్కువ ప్రభుత్వం వారు మతం జోలికి వెడితే వాళ్ళు ఊరుకోరు అసలు ఫ్రాన్సు ఒక క్రయిస్తవ దేశం క్రయిస్తవ దేశమే కాదు కాథలిక్ దేశం కూడా మా పద్ధతి ఇంతే అంటారు కాథలిక్కు క్రయిస్తవులు అధ్యక్షుడు మిట్టరాండ్ తన పొరపాటు తెలుసుకుని వెనక్కి తగ్గారు శాసనాన్ని ఉపసంహరించుకున్నారు ప్రధాన మంత్రిని మార్చారు

మిట్టరాండ్ ఒక సోషలిస్టు అధ్యక్షుడు ఆయన చేసే పనులన్నీ కాపిటలిస్టులు చేసేవే కొత్తగా అధికారంలోకి వచ్చిన రోజులలో తన సోషలిస్టు వాదాల మీద తనకే మోజు పుట్టి ఆయన కొన్ని పనులు చేశాడు వాటి ఫలితాలు ఇప్పుడు తెలిసి వస్తున్నాయి ప్రస్తుతం మిట్టరాండ్ అనుసరిచే విధానాలు సముద్రం అవతల ద్వీపంలో మార్గరెట్ థాచర్ అనుసరిస్తున్న విధానాలే ఫ్రాన్సు ప్రభుత్వం వారు కొన్ని పరిశ్రమలనీ, బాంకులనీ జాతీయం చేశారు దీని వల్ల ఆర్థిక పరిస్థితి మెరుగు పడ లేదు

మిట్టరాండ్ మంత్రి వర్గంలో లోక జ్ఞానం కల వ్యక్తి ఒకరే - ఆయన అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి లోరాన్ ఫాబియస్ ఈయన పేరు వింతగా ఉంటుంది కాని మనిషి చాలా లెక్కుడు మిట్టరాండ్ ఒక సోషలిస్టు నాయకుడే కావచ్చు ఆయన మంత్రులు మాత్రం యదార్థవాదులు అనతి కాలంలో వాళ్ళు తమ దొంగ సోషలిజాన్ని వదులుకుని పాతకాలపు కాపిటలిస్టు విధానాలని స్వీకరించ వచ్చుననుకుంటూ ఉంటారు

★ ★ ★

పారిస్ ఒక మహా నగరమా? లేకపోతే కొన్ని చిన్న నగరాల సమూహమా? ఒక్కొక్క పేటకీ సొంత "సంస్కృతి" ఒకటి ఉంటుంది ఒక్కొక్క పేటా ఒక నగరమే నేను దిగిన చోటు పారిస్ మధ్యన ఉంటుంది (షాంసెరీస్ మధ్య ఉన్న కోన్‌కాదర్ పక్కనే ఇది) ఈ ప్రాంతం ప్రపంచంలోనే పేరు పొందిన "ఫాషన్ కేంద్రం ఉదయమే నడిచి షికారు వెళ్లాను మెయిన్ రోడ్ మీద ఉన్న కొన్ని పెద్ద షాపులలో షర్టుకి రు 500 తీసుకుంటారు అదే షర్టు పక్క సందులో ఉండే చిన్న షాపులలో రు 200 కి అమ్ముడు పోతోంది పియెర్ కార్డాన్ తయారుచేసే త్రి-పీస్ ఖరీదు రు 1000 ఉండ వచ్చు అలాంటిదే చిన్న అంగళ్లలో రు 100కి దొరుకుతుంది కొన్ని షాపులలో ప్రసిద్ధమయిన కంపెనీల లేబిల్‌లనే అమ్ముతారు! పారిస్ వాసులు మహా నాగరికులు వాళ్లకి ఫాషన్‌లంటే ప్రాణం ఒక్కొక్క పారిస్ అమ్మాయి తన నెల జీతంలో సగం దాకా దుస్తుల మీద కర్చు పెట్టగలదు మిగతా సగం సువాసన ద్రవ్యాల (సెంట్ల) మీద కర్చు పెట్టినా పెట్టవచ్చు పారిస్ గాలి పీల్చి బతకగలమని అక్కడి వాళ్ళు అంటూ ఉంటారు - అలాంటి గాలి ఉంది!

పారిస్ వీధుల వెంబడి నడుస్తూ ఉంటే మనుషుల కన్నా హోటేళ్ళు (రిస్టారెంట్లు) కనపడ తాయి ఆదివారం ఉదయం, చర్చికి వెళ్లవలసిన వేళ, జనం ఈ హోటేళ్లలో కిక్కిరిసి ఉంటారు పొద్దున టిఫిన్, తర్వాత కాఫీ, తర్వాత భోజనం, తర్వాత కాఫీ, చివరికి ఇంటికి, ఇదీ తంతు యూనివర్సిటీ దగ్గిరే "లాటిన్" పేట ఒకటి ఉంది ఇందులో ఎక్కువ మంది అల్జీరియా, మొరాక్కో దేశం వాళ్ళు ఉంటారు కొందరు ఆఫ్రికా వాళ్ళు కూడా కనపడుతారు పారిస్‌లోని కొన్ని పేటలలో ఫ్రాన్సు దేశం వాళ్ల కన్నా విదేశాల వాళ్లే కనిపిస్తారు అరబ్బులూ, తురకలూ (టర్కీ దేశస్తులు) 30 లక్షల మంది పయినే ఉంటారు ఇక్కడ భారత దేశంలో అయితే వాళ్లని అల్ప సంఖ్యాక వర్గాల వాళ్లంటాము వాళ్ళు అంతే కదా మరి? ఫ్రాన్సులో వాళ్లని అలాగే చూస్తారు ఇలాంటి వాళ్ళు మన దేశంలో ఎందుకు ఉండాలి?మన ఉద్యోగాలు వాళ్లకి ఎందుకు పోవాలి? అంటారు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న ఫ్రాన్సు దేశస్తులు వీళ్లందరినీ ఇంటికి పంపెయ్యాలన్న కోరిక ఎన్నికలలో ఒక ముఖ్యమయిన అంశం కాగలదు


★ ★ ★

ఫ్రాన్సు దేశస్తులలో చాలా మందికి ఇంగ్లీషు వచ్చినా మాటలాడరు టాక్సీ డ్రయివర్లు అసలే మాటలాడరు ఇది ఒక కిటుకు కూడా - భాష రాదంటూ ఎక్కువ కిరాయి పుచ్చుకోవచ్చు కదా! ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఇదే పరిస్థితి గమనించాను ఒక సారి నేను విసిగిపోయి హిందీలో మాట్లాడాను అప్పుడు ఒక చిక్కు వచ్చిది హిందీని ఇంగ్లీషులోకి, ఇంగ్లీషుని ఫ్రాన్సులోకి తర్జుమా చేయవలసి వచ్చింది! ఇక లాభం లేదని అంతా ఇంగ్లీషులోకి దిగారు

యూరోపులో భాషా సమస్య అనేది లేకపోలేదు డెన్‌మార్కులో రెండవ భాషగా ఇంగ్లీషు నేర్పుతారు కాబట్టి అంతా ఆ భాష మాటలాడగలరు ఫ్రాన్సు, జర్మనీ దేశాలలో వాళ్ళు తమ భాషలనే మాటలాడుతామంటారు యూరోపు ఐక్య విపణి కేంద్ర కార్యాలయం బ్రోసెల్స్‌లో ఉంటుంది ఇక్కడ ఇంగ్లీషు వాడుతూ ఉంటారు కాని దాని వాడకం ఎందరో జర్మనీ, ఫ్రాన్సు దేశస్తులకి ఇష్టం లేదని నాకు అనిపించింది ఈ ఐక్య విపణిలో జర్మనీ, ఫ్రాన్సు దేశాలు ముందు చేరితే తరువాతనే బ్రిటన్ చేరింది నేను కలుసుకున్న జర్మనీ వాళ్ళు చక్కగా ఇంగ్లీషు మాటలాడారు "హిందీ నేర్చుకోండి, అప్పుడే భారత దేశం మీకు బాగా అర్థం అవుతుంది" అని అక్కడి వాళ్లకి చెప్పాను యూరోపు వాళ్ళు భారత దేశాన్ని బ్రిటిషు వాళ్ల కళ్లతో చూస్తారు బ్రిటిషు టి వి, వార్తా పత్రికలూ వగయిరాల ద్వారానే వాళ్లకి ఏదయినా తెలుస్తుంది బ్రిటిషు ప్రచార సాధనాలు తరచు భారత దేశానికి వ్యతిరేకంగా ఉంటూ ఉంటాయి ఈ విషయం ప్రస్తావన వచ్చినప్పుడు బి బి సి ని గురించి చెప్పక తప్పదు - ఆ సంస్థ వాళ్ళు ఏదో చేశారని అంత హాయిరానా పడటం దేనికి? వాళ్లది దేవుడి గొంతుకా ఏమిటి? బి బి సి ఒక ప్రభుత్వ సంస్థ అందులో పని చేసే మార్క్ టుల్లీ తన పయి అధికారులు చెప్పి నట్లు చెయ్యక ఏమి చేస్తాడు? అమృత్ సర్ బంగారు గుడి వ్యవహారం జరిగినంత కాలమూ బి బి సి భారత దేశానికి కొంచెం వ్యతిరేకంగానే ఉన్నది ఈ సంగతే జర్మనీ వాళ్లకి చెప్పాను బి బి సి ఒక బ్రిటీషు సంస్థ కాని భారతీయ సంస్థ కాదు, అన్నాను

— డా. జయ్‌దుబాషీ.

ఆంధ్రసచిత్రవారపత్రిక 17-8-'84



ముగింపు - నగేష్

"ఎదిగివచ్చిన కొడుకులను స్నేహితుడిగా చూడాలి" అన్న దానిని అనుసరిస్తాడు పరంధామయ్య తన కొడుకు రాజేష్‌కు కొడుకులా కాక, తన స్నేహితుడిలా అన్ని విషయాలు చెపుతూంటాడు

పరంధామయ్యకు రాజేష్ అంటే ప్రాణం చిన్నప్పటినుంచీ, ఎంతో ముద్దుగా పెంచాడు అతడు కోరినవి దేనినీ కాదనలేదు అంత ప్రేమగా చూడడానికి కారణం బహుశ, రాజేష్ తల్లిలేనివాడు కావడమేనేమో !

కొడుకు కోరికల్ని దేన్ని కాదనలేదు కాలేజి దూరంగా ఉంది సిటీబస్సులు టైముకు రావడంలేదు అని స్కూటరు కొన్నాడు అతడు స్నేహితులతో అర్ధరాత్రివరకూ తిరిగినా, అంతలా తిరగకురా ! అన్నాడేగానీ, ఏనాడూ మందలించలేదు ఆఖరుకు బి కామ్ పరీక్షలో రెండు సబ్జెక్టులు తప్పినప్పటికీ, ఈసారైనా జాగ్రత్తగా చదువురా అన్నాడు అంతే !! అలాంటిది ఈనాడు తాను ఇలాంటి వార్త వినవలసివస్తుందని అనుకోలేదు అయినా తాను మొదట అతనిపై శ్రద్ధ వహించకపోవడమే ఇలాంటి పరిస్థితులు కల్పించింది అనుకొన్నారు

పరంధామయ్యగారికి రాజేష్‌మీద ఎన్నడూ లేనంత కోపం వచ్చింది ఈరోజు తాను ఎంత ముద్దుగా పెంచినా, వీడు ఇలా తయారయ్యాడేమిటా అని ఆలోచించారు కొంత సేపు ఈ విషయం అంతటికీ కారణం గంట క్రితం ప్రక్కవీధిలో ధనుంజయరావుగారు వారి అమ్మాయితోసహా వచ్చారు ఆయనతో తనకు కనీసం ముఖ పరిచయంకూడా లేదు అలాంటిది ఈయన వచ్చాడంటే, ఏమిటో అనుకొన్నాడు మర్యాదగా కూర్చోండి అని "ఏమిటి ఇలా వచ్చారు?" అని అడిగారు "నన్ను ధనంజయరావు అంటారండీ ! ప్రక్కవీధిలో ఉంటున్నాను ఈ అమ్మాయి నా కుమార్తె పల్లవి బి కాం సెకండియర్ చదువుతున్నాది" అంటూ తనను తాను పరిచయం చెసుకొన్నారు

ఆ అమ్మాయిని చూసారు పరంధామయ్య గారు అందంగా ఉంది ఆమె చేసిన నమస్కారానికి ప్రతి నమస్కారం చేస్తూ "నాతో ఏమైనా అవుసరం ఉన్నాదాండీ?" అన్నారు

"అమ్మాయి నాకు చెప్పిందండీ ! కానీ, నా ద్వారాకంటె ఆమె ద్వారానే జరిగిన విషయం వినడం మంచిదండీ" అన్నారు ధనుంజయరావు గారు

"ఏంటమ్మా చెప్పు" అన్నారు పరంధామయ్యగారు

జవాబుగా వెక్కుతున్న శబ్దం

"అరెరే ! ఏంటమ్మా ఏడుస్తున్నావు? చెప్పు పరవాలేదు" అన్నారు

పల్లవి చెప్పసాగింది

నేను సెకెండియర్‌కి ప్రమోట్ అయిన కొత్తలో మీ అబ్బాయి రాజేష్ రోజూ నా వెంట పడేవాడండీ ! ఏదో అల్లరి పెట్టడానికి అనుకొని, నేను ఏమీ అనేదాన్ని కాదండీ ! తర్వాత తర్వాత నాకు లెటర్స్ వ్రాసేవాడండీ నీవు లేకపోతే నేను బ్రతుకలేననీ తప్పక మా నాన్నగారితో చెప్పి, మన పెళ్ళి జరిపిస్తాననీ ఇంకా చాలా చాలా వ్రాసేవారండీ ! నేను అతని మాటలు నమ్మి, అతని ప్రేమలో పడ్డాను అతను అప్పుడుకూడా మా నాన్నగారితో చెప్పి, నిన్ను పెళ్ళి చేసుకొంటాను అంటూనే ఉన్నాడండీ ఆ నమ్మకంతోనే అతడు కోరిన "కోర్కె"ను తీర్చానండీ ! ఫలితం !! నాకు ఇప్పుడు గర్భం !! పెళ్ళి చేసుకోమంటే, "నిన్ను ఎవడు చేసుకొంటాడు? నేను చేసుకోవాలంటే ఇంకా చాలామంది ఉన్నారు నిన్ను మాత్రం చేసుకోను" అనేసి వెళ్ళిపోయాడండీ ! తర్వాత ఎన్నిసార్లు కలవడానికి ప్రయత్నించినా, తప్పించుకొని తిరుగుతున్నాడండీ' అని చెప్పింది పల్లవి రాజేష్ తనకు వ్రాసిన ఉత్తరాలను, తనతో కలిపి తీయించుకొన్న ఫోటోను ఆయనకు ఇచ్చింది

పరంధామయ్యగారు అంతా విని, అలా ఉండిపోయారు తనముందు ఎంతో చిన్న పిల్లాడిలా ఉండే రాజేష్ ఇంతవాడు అయ్యాడంటే ఆయనకు నమ్మశక్యం కావడంలేదు

'బాబూ ! ఏదో పరువుగా బ్రతుకుతున్న వాడిని మీరు నాకు మార్గం చూపెడతారని వచ్చాం" అన్నారు ధనుంజయరావుగారు గుడ్లనీరు కక్కుకుంటూ

"ఛ ఛ అంత మాట లెందుకండీ !

నేను మీకు న్యాయమైన మార్గం చూపెడతాను మీరేం దిగులు చెందకండి నేనే మీ ఇంటికి వస్తాను వీలుచూసుకొని'' అంటూ వాళ్ళను పంపించేసారు

ఆ విషయం జ్ఞాపకం వచ్చిన పరంధామయ్య గారు ఆ అమ్మాయి విషయం ఏం చెయ్యాలి? ఆ అమ్మాయి జీవితానికి ''ముగింపు'' ఎలా? అని ఆలోచించసాగారు రాజేష్ చేసిన పని విని ఆయనకు తన గతం జ్ఞాపకం వచ్చింది

ఆ రోజుల్లో అంటే పరంధామయ్యగారు చదువుతున్న రోజులలో, ఆయన రాజేష్‌లాగే జానకి అనే అమ్మాయిని ప్రేమించారు ఆ జానకి కూడా ఈయన ప్రేమను అంగీకరించడంతో, షికారు మొదలైనవి కొన్నాళ్ళ తరువాత రాజేష్‌లాగే తనూ తొందరపడ్డాడు ఫలితం జరగరానిది జరిగిపోయింది జానకికి గర్భం వచ్చింది తాను ఇంట్లో తన తండ్రిని అడిగాడు వివాహం చేసుకొంటానని కానీ, తన తండ్రి ఆచారాలు, కట్టుబాట్లు సాంప్రదాయాలు అనేసి, తను జానకిని పెళ్ళి చేసుకోవడానికి అంగీకరించలేదు జానకిని పెళ్ళి చేసుకొందామన్న కోరిక తనకు బలంగా ఉన్నా, అది తన తండ్రి కోపంలో కరిగిపోయింది తన నిస్సహాయతను తెలియచేస్తే జానకి ఏడుస్తూ వెళ్ళిపోయింది తర్వాత ఆమె తండ్రి గర్భం తీయిస్తానంటే వద్దని, దూరంగా ఉన్న మేనత్త వద్దకు వెళ్ళిపోయింది అక్కడ నవమాసాలు నిండిన తరువాత బాబును కని కన్నుమూసింది ఆ విషయం తెలిసిన తర్వాత తనకు ఉద్యోగం రావడంతో వాళ్ళ మేనత్తను బ్రతిమాలుకొని ఆ బాబునుతెచ్చుకొని పెంచుకున్నాడు ఆ బాబులోనే జానకిని చూసుకొంటూ, పెళ్ళి కూడా చేసుకోలేదు ఆ బాబు ఎవరో కాదు రాజేష్ ఆనాడు తను జానకిని పెళ్ళి చేసుకొని ఉండినట్లయితే ఈనాడు చక్కగా తల్లిచాటున పెరిగి ఉండేవాడు రాజేష్

ఆనాడు తాను ఎలాంటి తప్పు చేసాడో, సరిగ్గా అలాంటి తప్పే తన కొడుకు చేసాడు ఈనాడు జానకిలాంటి పరిస్థితి ఈ అమ్మాయికి కలుగనీయకూడదని, ఆమె గురించి ఒక నిర్ణయానికి వచ్చేసాడు

బూట్లు టకటక లాడించుకొంటూ, ఈల పాటతో వచ్చిన రాజేష్‌ను చూసి ఆయన వాస్తవంలోకి వచ్చారు గతం నుంచి

''ఎక్కడికి వెళ్ళావు రాజేష్?'' అడిగారు పరంధామయ్యగారు

''ఏంటి డాడీ కొత్తగా అడుగుతున్నావు?'' అన్నాడు రాజేష్ ఆశ్చర్యంగా

''ఎక్కడకు వెళ్ళావని అడుగుతున్నాను అంతేగానీ వెధవ ప్రశ్నలు కాదు''

''ఫ్రెండ్స్‌తో 'మార్నింగ్ షో'కి వెళ్ళాను''

ముగింపు

''మీ పరీక్షలు ఎన్నాళ్ళున్నాయి ఇంకా?' కాస్త గద్దించి అడిగారు

''ఎల్లుండి నుంచే కదా!'' అన్నాడు రాజేష్

''ఇదేనా నీ చదువు?'' అంటూ ఎగిరి పడ్డారు రాజేష్ మీద కోపంగా

'అదేంటి డాడీ! అలా ఉన్నారు?'' గాభరాగా అన్నాడు రాజేష్

''ఈసారి పరీక్ష తప్పితే మరి కట్టించేది లేదు ఈ రెండ్రోజులూ బయటకు కదిలితే, ఊరుకొనేది లేదు'' కోపంగా అని లోపలకు వెళ్ళిపోయారు

ఆ రోజు సాయంకాలం ధనంజయరావు గారింటికి వెళ్ళారు పరంధామయ్యగారు ఆయన సాదరంగా ఆహ్వానించారు ''చూడండి ధనంజయరావుగారూ! అబ్బాయికి ఈ వారంలో పరీక్షలు అయిపోతాయి మరో నెల రోజుల్లో పెళ్ళి నిశ్చయం చేసాను పెళ్ళికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేసుకోండి అంతకంటే ఏమీ చెప్పలేను'' అన్నారు

'బాబూ! మీరు నిజంగా '

'దేవుడినికాదు కొడుకు చేసిన తప్పును సరిదిద్దుకొంటున్నాను అంతే!'' అని వచ్చేసారు

ఈ నిర్ణయం ఆయనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది రాజేష్ పరీక్షలు అయిపోయాయి ఆయన రాజేష్‌ను ఎక్కడకూ కదలనీయడం లేదు పెళ్ళి మరో వారం రోజులు ఉందనగా, రాజేష్‌ను పిలిచి ''శుభలేఖ'' ఇచ్చారు చదవమని

''ఎవరికి డాడీ పెళ్ళి?'' అన్నాడు కవర్ వంక చూస్తూ

''చదువు నీకే తెలుస్తుంది' అన్నారు

''పరంధామయ్యగారి పుత్రుడు చిరంజీవి రాజేష్‌ను, ధనంజయరావుగారి కుమార్తె ''

''చదువు ఆగిపోయావేం?'' అన్నారు పరంధామయ్యగారు

''డాడీ! నా ఇష్టంతో ప్రమేయంలేదా? వారం రోజుల్లో పెళ్ళా? ఇప్పుడా నాకు చెప్పడం? ఆ అమ్మాయి ఎలా ఉంటుందో, ఏమిటో ''

''ఆగరా ఆగు ఆ అమ్మాయి ఎలా ఉంటుందా? ఇదిగో ఈ అబ్బాయి వర్ణించినట్లుంటుంది'' అంటూ రాజేష్ పల్లవికి వ్రాసిన ఉత్తరాలు చూపారు ఆ అమ్మాయిని చూస్తావా? ఇదిగో ఇలా ఉంటుంది అంటూ రాజేష్, పల్లవి ఉన్న ఫోటో చూపించాడు ఏం ఇంకా జ్ఞాపకం రాలేదా? నివు ఆమెతో జరిపిన ప్రేమాయణం, ఆ అమ్మాయికి గర్భం వస్తే చేసుకోననడం ఇంకా జ్ఞాపకం రాలేదా? పల్లవి ఎవరో?'' అన్నారు ఆవేశంగా

''డాడీ! నీకు ఎలా ' అన్నాడు తడబడుతూ

''ఏం డాడీరా! ఒరేయ్! ప్రేమించడం గొప్ప కాదురా! దానిని పెళ్ళివరకూ నిలబెట్టుకోవడం గొప్పరా అది తెలుసుకో! ఇక నీవేం చెప్పినా, నేను వినదల్చుకోలేదు సరిగ్గా వారం రోజులకి పెళ్ళి జరుగుతుంది ఒకనాడు నేను చేసిన ఇలాంటి తప్పుకే నీవు ఒంటరివాడవు అయ్యావురా! నాకు ఆనాడు నా తల్లిదండ్రుల వద్దనుంచి ఆంక్షలు ఉన్నాయిరా! కానీ నీకు? నేను పూర్తిగా సహకరిస్తున్నా ఇంకా ఏంటిరా ఆలోచన? అదీ నీవు ''కోరుకున్న'' అమ్మాయి తోనేగా పెళ్ళి చేసుకొన్నాక అల్లరిపెట్టావో చూస్కో '' అంటూ వెళ్ళిపోయారు

సరిగ్గా వారం రోజులకి రాజేష్, పల్లవిల వివాహం సక్రమంగా జరిగిపోయింది పరంధామయ్యగారు అనుకొన్నారు –

''యవ్వనంలో కొడుకులు చేస్తున్న ఇలాంటి తప్పులకు ప్రతి తండ్రీ కొంచెం ఆలోచించి, జాగ్రత్త తీసుకొంటే, ఆడపిల్ల జీవితం ఇంత నికృష్టం కాకపోను సమాజంలో ఈ అమ్మాయి బ్రతుకు జానకి బ్రతుకులా ముగింపు కాదేదు' ★

బుద్బుదానందం

నిగనిగ లూరుతూ
గుసగుస లాడుతూ
గుండ్రంగా
అందంగా
హాయిగా తేలిపోయే
బుడగను నేను
ఆనందమే నా
డెందమైన
ఈ అరక్షణం
నాకు చాలు!

* * *

గుండె ఉగ్గబట్టుకొని
గుబులు గూడుకట్టుకొని
ఆత్రంగా
అసూయగా
నా వంకే
చూసే నీవు
యుగాంతం దాకా
జగమంతా
ఏలు!

— భండారు పర్వతాలరావు

ఇప్పుడు... మీ చర్మ సమస్యలను కడిగి పారవెయ్యండి...
మీ చర్మానికి శుభ్రమైన, ఆరోగ్యవంతమైన నిగనిగ ఇవ్వండి.



Godrej నిమిన్

శుద్ధమైన వేపనూనె యొక్క సహజ సద్గుణాలు కలిగినది.




నీమ్ మర్గోసా అన్న పేర్లతో పిలువబడే వేపచెట్టు చర్మ సంబంధ సమస్యలకై
మానవజాతికి ప్రకృతి ప్రసాదించిన వరాలలో ఒకటి వేపనూనెను క్రమం తప్పకుండా వాడితే
అది మీ చర్మం నునుపుగా తేటగా ఉండడానికి తోడ్పడుతుంది

గోద్రెజ్ శుద్ధమైన వేపనూనెను చేర్చి రూపొందించిన సబ్బు నిమిన్— మీ చర్మ
సమస్యలను డిగి పారవేసే లగ్జరీ టాయిలెట్ సోపు ఈ గోద్రెజ్ నిమిన్ మరింతకాలం మన్నుతుంది
ఎందుకంటే ఇది ఇతర కొన్ని మర్గోసా సబ్బులవలె మెత్తబడిపోదు

నిమిన్ – మీ అంత శ్రద్ధగా మీ చర్మాన్ని కాపాడే సబ్బు

CHAITRA B G 230 TEL



ఉదయాస్తమానం పని వుంటూనేవుంటే ఉత్తేజాన్నిచ్చే టీ వుండాలంతే...


Lipton
RUBY DUST
ఉత్తేజాన్నిచ్చే, అతి చిక్కని టీ లిప్టన్ రుబి డస్ట్ టీ !!
లిప్టన్
రుబి డస్ట్
టీ
LINTAS(C)/RD/20/2332 TL

సీరియల్

దాగుడుమూతలు

కప్పగంతుల మల్లికార్జునరావు

(గత సంచిక తరువాయి)

'సులోచనా ఎ లిటిల్ స్మైల్ ఆన్ ది ఫేస్ కాస్త నవ్వమ్మా' రామారావు కెమెరా అడ్జెస్ట్ చేసుకొంటూ అన్నాడు

రామారావు ఆ పెళ్లికి అఫీషియల్ ఫొటోగ్రాఫర్ జనార్ధనం చిన్నమ్మ కొడుకు అతను చిన్నప్పటి నుంచీ ఫొటోగ్రఫీ అతని హాబీ చదువు అబ్బలేదు ఫొటోగ్రఫీలో డిప్లొమా పొంది యిప్పుడు వో ప్రఖ్యాత ఛాయాగ్రహ దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా సినిమా రంగంలో దిగబడ్డాడు అతనికింకా వివాహం కాలేదు

గౌరీ పూజకు కూర్చున్న సులోచన తల యెత్తి చూడలేదు

'పెళ్లికూతురికి అంత సీరియస్‌నెస్ ఏమిటో! వొక్క స్మైల్ అభినయిద్దూ ? నీకు పుణ్యముంటుంది '

సులోచన నవ్వటానికి ప్రయత్నించింది కానీ ఆమె మనసునిండా ఏవేవో ఆలోచనలు !

సులోచనను జనార్ధనం చాలా గారాబంగా పెంచేడు పెద్ద కూతురని ఆమె అంటే అతనికి ప్రత్యేకమైన ప్రేమ

'నాన్నా, నేను కాలేజీలో చదువుతాను' అని సులోచన అన్నప్పుడు జనార్ధనం ఆమె కోరికను కాదనలేదు ఆ గ్రామంలో కాలేజీ చదువు లేదు అతను వ్యవసాయాన్ని, వూరిని, వదిలి మరో చోటికి వెళ్లే వీలులేదు

'అలాగేనమ్మా నీకు ఏ వూళ్లో చదవాలని వుందో చెప్పు. అక్కడ కాపురం పెడ్తాం, నేను అప్పుడప్పుడు యిక్కడికొచ్చి వ్యవసాయం చూచుకొంటాను' అన్నాడు.

తనకోసం- తన కోరిక తీర్చటం కోసం, సంసారాన్ని మరో వూరికి మార్చటమా ?

'అలా వద్దు నాన్నా నేను హాస్టల్‌లో చేరుతాను హాస్టల్ వున్న కాలేజీలోనే చేరతాను అది ఎంత దూరమైనా ఫర్వాలేదు '

అలా సులోచన వూరికి దూరంగా వున్న వో పట్నంలో హాస్టల్ వసతి బాగా వున్న ఖరీదైన కాలేజీలో చేరింది

'అమ్మా నాదో కోరిక నువ్వు వారానికి వో వుత్తరం రాస్తుండాలి నెలకొకసారి వచ్చి నేను నిన్ను చూచి పోతుంటాను మూడు నెలల కొకసారి శలవు లిస్తారు కనుక శలవులివ్వంగానే నువ్వు తప్పకుండా వూరికి వచ్చేయాలి సరేనా ?''

'సరే నాన్నా '

రామారావు కెమెరా లెన్స్‌లోనుంచి సులోచనను చూస్తున్నాడు, కానీ వొక్క ఫోటో తియ్యలేదు

జరిగిన కథ—1 : జనార్ధనంగారు తమ కుమార్తె పెళ్లి వైభవంగా చేయ సంకల్పించారు పెళ్లికొడుకు రమేష్ స్నేహితులు కోరే కోరికలకు హద్దూ, పద్దూ లేకుండాపోయింది

తను సినీ ఫొటోగ్రాఫర్ తను ఫొటో తీస్తే ఆ ఫోటోలో మనుష్యలు కాని, వస్తువులు కానీ జీవంతో కళకళలాడుతూ వుండాలి రాయిలాంటి ఫేస్‌తో వున్న పెళ్లికూతురు ఫొటో తీస్తే పెళ్లికూతుర్ని తప్పపట్టరెవరూ. తన ప్రొఫెషనల్ కెపేసిటీని వంక పెడ్తారు

సినిమాల్లో అలాంటి సందర్భంలో కొత్తగా కెమేరా ముందు నిల్చున్న నటీమణులకు మూడ్ తెప్పించటానికి దర్శకులు కొందరు వుపయోగించే టెక్నిక్కులు అతనికి గుర్తుకొచ్చాయి

యిద్దరు పిల్లల్ని పక్కకు తీసుకెళ్లి చెవులో ఏదో చెప్పేడు ఆ తర్వాత కెమెరాను అడ్జస్టు చేసుకొని రెడీగా వున్నాడు

''కోతి కోతి ''

హఠాత్తుగా పిల్లల అరుపులు విన్పించి సులోచన ఆలోచనల నుంచి బయటపడి రామారావు వైపు చూచింది

రామారావు కోతిలా పోజ్ పెట్టి, అభినయిస్తున్నాడు

కోతి, ఫొటో తీయటానికి సన్నిద్ధమవుతున్నట్లుంది— అతని పోజు ఆ పోజు చూడగానే ఆమెకు నవ్వొచ్చింది

'అమ్మయ్య ' అంటూ సులోచన అదే మూడ్‌లో వుండగా వివిధ భంగిమలలో ఫొటోలు లాగేసేడు రామారావు

'అమ్మా పూజ అయిందా ? నారాయణాచార్యులుగారు నీ పేరిట దైవపూజ జరిపించి ప్రసాదం తీసుకొచ్చారు పూజారిగారికి నమస్కరించి ప్రసాదం స్వీకరించు.'

సులోచన పీటమీదనుంచి లేచింది

'బంగారు బొమ్మలా వున్నావమ్మా చూడటానికి రెండు కళ్ళు చాలటంలేదు పెళ్లి చేసుకొని అత్తవారింటికెళ్తే నీ పుట్టినిల్లేకాదు యీ గ్రామమే కళావిహీనమవుతుంది నిన్ను భగవంతుడు చల్లగా చూడాలమ్మా '

నారాయణాచార్యులుగారికి సులోచనలంటే చిన్ననాటినుంచీ ప్రత్యేకమైన అభిమానం

జనార్ధనంగారి పూర్వీకులు ఆయన అర్చకత్వం చేసే రామాలయ నిర్మాతలు కాగా ఆ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖవారు తీసుకొన్నాకకూడా అర్చకత్వం నారాయణాచార్యులుగారికే నిలవటానికి జనార్ధనంగారు కారకులు నారాయణాచార్యులునుంచి అర్చకత్వం తన్నుకు పోవాలని అతని దాయాదులు ప్రయత్నం చేసేరు

కాగా నారాయణాచార్యులుకు సులోచన యీడువున్న కూతురు వుంది. సులోచనకు చిన్నప్పుడు స్నేహితురాలే—అయితే ఆమె హఠాత్తుగా పధ్నాలుగో ఏట కన్నుమూసింది

సులోచన నారాయణాచార్యులుకు నమస్కరించింది ఆయన యిచ్చిన ప్రసాదం స్వీకరించింది

'అన్నయ్యా యిలా రా వో మాట' సోమసుందరం హడావుడిగా వచ్చి జనార్ధనంను పక్కకి పిల్చుకొని వెళ్లేడు

'ఏరా ? చీరెల విషయం సెటిల్ అయిందా ?'

'లేదన్నయ్యా వియ్యపురాలుగారు చీరెలకి భోజనాలయ్యాక

వెళ్దామన్నది కానీ యిప్పుడు తుంపర్లు పడుతున్నాయికదా ? పెళ్లి వారికి గొడుగులు కావాలిట '

అలా వాళ్లు మాట్లాడుకొంటుండగానే రఘురావ్ వచ్చాడు

'నీ సంగతేమిటి ?' అన్నట్లు చూచాడు జనార్దనం అతనివైపు

'చీటీ నెంబరు 10. యిదిగో స్వయంగా పెళ్లికొడుకు చేత్తో రాసినది చూడండి. మీకే తెలుస్తుంది నేను మటుకు యిక వారి మర్యాదలు చూడలేను మరెవరినైనా ఆ పనికి పురమాయించండి లేకపోతే యీ పెళ్లి అయేలోగానే బిపీ పెరుగుతుంది '

'ఛీ ఛీ, యీ చీటీని రాసింది పెళ్లికొడుకేనా ?' జనార్దనం చీటీ చదివి అన్నాడు

'ఊఁ ఆ చీటీకి చివరనున్న చేర్పు పెళ్లికొడుకు తండ్రిగారిది గొడుగులు ఎన్ని కావాలని రాసేర్లో చూశారుగా ?'

'బాబుగోరూ. మబ్బులు తేలిపోయాయి ఎండొచ్చింది అమ్మాయ్‌గోరు బియ్యం కాసినే తిని వుంటారు అంచేత పెళ్నిరోజు చిన్న జల్లు చల్లగా పడి పోయింది. యింకేంపర్లేదు బాబుగోరూ.'

'సరే యింతదూరం వచ్చేక యిప్పుడు గొడవలు పెట్టుకొని లాభంలేదు పదికి పాతికకు లోభించి మనం సాధించేదేమీ వుండదు కదా ?'

'అంటే— వాళ్లడిగిన లిస్టు '

'గొడుగులు మినహా మిగతా విషయాలు నువ్వు చూసుకో రఘూ గొడుగుల విషయం వారు మళ్లీ ఎత్తరనుకొంటాను ఆ ప్రసక్తి వాళ్లుగా వాళ్లు తెస్తే నాకు చెప్పినట్లు చెప్పండి. యిక మీరు వెళ్లి మీ పనులు చూసుకోండి.'

తమ్ముడిని, బావమర్దిని పంపించేడన్నమాటేకాని జనార్దనం కళ్లముందు చీటీ నెంబరు 10 లో అంశాలే మెదులుతున్నాయి ఆ చీటీని తీసి మరోసారి చదివేడు

జనార్దనంది ఎంత భారీ మనసో అంత భారీ సెయ్యి వక్రంగా ఆలోచించటం ఆయనకి చేతకాదు సంపాదించినా ఖర్చుచేసినా అంతా సక్రమ మార్గంలో జరగాల్సిందేకానీ అడ్డు మార్గాలను తొక్కడాయన

పరబ్రహ్మమూర్తి సంబంధాన్ని మధ్యవర్తులెవరో సూచించినప్పుడు ఆయన ఎన్నో ఆలోచించాడు

పరబ్రహ్మమూర్తిగారు ఆస్తి అంతస్తులలో తనకన్నా తక్కువ వారు కావచ్చు కానీ సంబంధం కలుపుకోవటానికి అదో అనర్హత అవుతుందా ?

పరబ్రహ్మమూర్తిగారు మంచిగా మెత్తగా మాట్లాడేరు వారి కుటుంబం మంచిదిగా కన్పించింది పెళ్లికొడుకు రమేశ్ అందగాడు చదువుంది ఉద్యోగం వుంది యింకేం ?

కానీ తను పొరపాటు పడలేదు కదా ?

వారు తను వూహించినంత సంస్కారవంతులు కారా ?

అవుతే ఎంత తమాషాకయినా అలాంటి వుత్తరం రాస్తారా ? యిలాంటి గొంతెమ్మ కోరికలు కోరటం ఎంత నీచం !

అప్పటికీ తను వారు కోరినవన్నీ అంగీకరిస్తూన్నాడే ? కోరని విధంగా వారు వూహించలేని విధంగా పెళ్లి జరిపించటానికి భారీ ఎత్తున ప్రయత్నాలు చేసేడే ?

పెళ్లికి ముందే యింత సంకుచిత ధోరణిని, వక్రదృష్టిని ప్రదర్శిస్తున్న వీళ్లు రేపు తన కూతుర్ని సుఖపెడ్తారా ?

జనార్దనం ఆలోచనగా కూతురి వైపు చూచాడు

పెళ్లికూతురు అలంకరణలో ఆమె మెరిసిపోతోంది





దాగుడు మూతలు

కానీ ఆమె మొహంలో.. పెళ్ళికూతురు మొహంలో వుండాల్సిన ఆ మెరుపు కానరాదేం? కాగా ఏదో పోగొట్టుకున్నట్లు ఆమె వదనంలో ఆ నిర్వేదం ఏమిటి?

'అమ్మా! నీకు అతను నచ్చాడా?' పెళ్ళిచూపులు కాగానే జనార్దనం సులోచనను అడిగేడు

'నాకు నచ్చేదేముంది నాన్నగారూ? మీకు నచ్చితే నాకు నచ్చినట్లే గదా?'

'అలా కాదమ్మా జీవిత భాగస్వామి ఎంపిక యిది కలకాలం సుఖమైనా దుఃఖమైనా అనుభవించాల్సినదానివి నీవేకదా? నీ మనసు అన్నివిధాల తృప్తి చెందితేనే యీ సంబంధం ఖాయం చేస్తా లేకపోతే మరోటి అవుతుంది ఏమంటావ్?'

'వద్దు నాన్నా నాకు యిష్టమయింది'

'పోనీ అతడిని మరోసారి చూస్తావా?'

'అక్కర్లేదు నాన్నా యీ సంబంధం ఖాయం చేయండి' అలా సులోచన అన్నాకే తను యీ సంబంధాన్ని స్థిరపర్చేడు మరి పెళ్ళికి ముందు సులోచన మనసులో భావనేమిటి? మెళ్ళో ఆ మూడు ముళ్ళు పడేముందే కూతురు మనసులో బాధ తెల్సుకొంటే మంచిది కాదూ?

తను యిప్పటికైనా గుర్తించటం మంచిదయింది.

'అమ్మా సులోచనా నీతో నేను వో చిన్న విషయం మాట్లాడాలి కొంచెం అలా నా గదివైపు వస్తావా?'

'ఏ విషయం నాన్నా?'

'పెళ్ళికి ముందు సంతోషంతో కళకళ లాడాల్సిన నీ మొహంలో నాకేదో లోపం కన్పిస్తున్నదమ్మా'

'ఓ! అదా? ఏంలేదు నాన్నా'

సులోచన మొహంలోకి సంతోషాన్ని నింపుకొని నవ్వటానికి ప్రయత్నించింది.


'నామీద ప్రేమకొద్దీ నీకలా అన్పిస్తున్నది నాన్నా నేను సంతోషంగానే వున్నానే!'

అది అబద్ధమని ఆమె నవ్వు అతనికి చెప్పింది

'బావగారూ మీరు కూతురోతో ముచ్చటిస్తూ కూర్చున్నారా? అవతల పెళ్ళివాళ్ళు స్నాతకవ్రతం పీటలమీద కూర్చోనున్నాం అని పిలిచి

ఇటీవల మచిలీపట్నం సాహితీ మిత్రులు ప్రారంభించిన ''కవిత'' త్రైమాసిక పత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీ ఎమ్వీయల్, సభాధ్యక్షులు డాక్టరు కుప్పా వెంకటరామశాస్త్రి, సంచిక పరిచయకర్త డాక్టరు ఎం రామలింగేశ్వరరావు, సంపాదకుడు శ్రీ రావి రంగారావుగార్లని చిత్రంలో చూడవచ్చు.





వెళ్లేరు కాశీయాత్ర వుంది మనం వాళ్లకు పెట్టాల్సినవేమిటో, వాళ్లు మనకు పెట్టాల్సినవేమిటో ' చిన్న మరదలు హడావుడిపడూ్త వచ్చి అంది.

'ఫర్వాలేదమ్మా అవన్నీ మీ వదినకు తెల్సు అన్ని పురమాయింపులు చేసేనుగా ? నువ్వు కంగారుపడకు మీరు విడిదింటికి బాబిగాడిని తీసుకొని పదండి నేను మీ వెనకే వస్తున్నా '

'అలాగే' అంటూ మరదలు వెళ్లింది

యింతలో 'హాయ్ లోచన్' అంటూ వో అమ్మాయిల గుంపు అక్కడ ప్రత్యక్షమయింది

వాళ్లను చూడగానే సులోచన మొహంలోకి వెలుగు రావటం గమనించాడు జనార్దనం

'స్నేహితురాళ్లు రాలేదని దిగులుపడూ్త కూర్చుందేమో ! పిచ్చిపిల్ల — పటాలం పటాలం దిగిందిగా ? యిక ఏ బాధా వుండదు నా తల్లికి' అనుకొన్నాడు జనార్దనం

సులోచన పటాలంలోని వొక్కొక్క సభ్యురాలిని పలకరిసూ్త, కబుర్లుచెపూ్త తండ్రినికూడా మర్చిపోయింది

దూరంగా విడిదింట్లో మంగళ వాద్యాలు మోగుతూనే వున్నాయి !

2

'అరవిందా నీతో వో నిముషం ఏకాంతంగా మాట్లాడాలి '

సులోచన అలా అనగానే మిగతా స్నేహితురాళ్లు మొహమొహాలు చూచుకొన్నారు

'డియర్ ఫ్రెండ్స్ అరవింద నాకు పాత స్నేహితురాలు పైగా పెళ్లయిన స్నేహితురాలు దాంపత్య జీవితంలోని కష్టసుఖాలు తెల్సినది కనుక దానితో నేను కాస్సేపు ఏకాంతంగా మాట్లాడుకోటానికి పర్మిషన్ కోరుతున్నాను '

'పెళ్లయాక' 'మొగుడిని ఎలా లొంగతీసుకోవాలి' అనే విషయంలో ఆమె సలహాలు తీసుకొంటావన్నమాట !'

'అరవిందగారూ సలహా వొకటికి యింత అని ఫీజు వసూలు చెయ్యండి వూరికే వుచితంగా యిచ్చిన సలహాలకి విలువ వుండదుకదా?'

'అవునే అరవింద గారికి నీ సలహా కూడా వుచితమే కదా ? '

'సులోచనకి డబ్బుకేం లోటు లేదు వాళ్ల నాన్నగారు భారీ మనిషి లాగే వుంది ఎంత అట్టహాసంగా ఏర్పాట్లు చేసేడో చూడండి కనుక.'

'అలాగే. మీ సలహాను గుర్తుంచు కొంటాను ఫీజ్ వసూలు చేస్తాను ఏమే—లోచనా యిస్తావుగా ? '

అరవింద సులోచన వెంట ఆమె గదిలోకి వెళ్లింది.

వాళ్లిద్దరూ ఇంటర్ నుంచి క్లాస్‌మేట్స్— హాస్టల్ మేట్స్— రూమ్‌మేట్స్— బెంచీ మేట్స్— వొక కంచంలో తిని వొక మంచంలో పడుకునేవారు

డిగ్రీ ఫైనల్‌యియర్ చదువుతుండగా అరవింద వివాహం అయింది అత్తగారింటి కెళ్లినా అప్పుడప్పుడూ కాలేజీకి వచ్చి ఎలాగో లాగు డిగ్రీ పూర్తయిందనిపించింది

సులోచన డిగ్రీ తర్వాత పోస్ట్‌గ్రేడ్యుఏట్ కోర్సులో చేరింది అక్కడి స్నేహితులే మిగతావారంతా అంతా కాబోయే తెలుగుయమ్మేలు

రైల్లో పరిచయం అయింది వాళ్లతో అలా వాళ్లతో కల్సి వచ్చింది పెళ్లికి కానీ వాళ్లతో స్వల్ప పరిచయమే కానీ స్నేహం లేదామెకు

సులోచన అరవింద గదిలో మాట్లాడు కొంటుండగా స్నేహితురాళ్లంతా తమ తర్వాత కార్యక్రమాన్ని చర్చించి నిర్ణయించు కొన్నారు

'మనం అర్జంటుగా పెళ్లికొడుకుగారి దివ్యసుందర విగ్రహాన్ని దర్శించాలి ముందు' ప్రభావతి అంది

'అందుకిదే మంచి ఛాన్సు విడిది గృహ మందు స్నాతక వ్రతం బను నొక వ్రతంబు జరుగుచున్న వార్తను యొక వార్తాహరుండు దెలిపె '

'అయిన నింక ఆలస్యంబేల ? వెంటనే అచటికి జనిన మేలు గదా ?'

'అవును మేలు మేలు గానీయరవింద యను నాపె గూడ మన వెంట వచ్చునేమోనని నా సందియంబు '

'అటులైన నా యరవింద నిప్పుడే బిలువుడు '

అంతా కల్సి 'కోరస్'గా అరవిందను పిల్చారు

'అబ్బబ్బ ఏమిటే మీ గోల ?' సులోచన బయటికి వచ్చింది

'బెండ్లికొడుకును దర్శించవలెనన్న కోరిక మా మనమునందు జనించె, మేమా కార్యార్థమై కట్టకట్టుకొని యరుగుజుంటిమి యరవిందగారొచ్చెదరా రారా ?'

అరవింద స్నేహితురాలివైపు వెళ్తానన్నట్టు చూచింది

'రొచ్చెదరు రొచ్చెదరు' అంది సులోచన నవ్వుతూ

* * *

స్నాతక వ్రతం పీటలమీద కూర్చున్నాడన్న పేరేకాని రమేశ్ కళ్లముదు పేకముక్కలే కన్పిస్తున్నాయి

రమేశ్‌కి పేకాట వ్యసనం సగం జీతం పేకాటకే ఖర్చు చేస్తాడు మిగతా సగం తతిమ్మా వ్యసనాలకు ఖర్చవుతుంది తల్లిదండ్రులను ఎప్పుడూ డబ్బుకోసం ముష్టెత్తుతూనే వుంటాడు

పేకాట ఆలోచనలో పురోహితుడు ఏదో చెప్తే తను మరేదో చేస్తున్నాడ

అతి సర్వత్ర వర్జయేత్

నిశ్శబ్దము కొంతసేపె
నిస్తుల సుఖహేతువౌను
నిశ్శబ్ద మనంతమైన
నిర్భర నిర్ఘోషవౌను

ద్యుతిరేఖలు మితములైన
ద్యోతక కరపుంజవౌను
ద్యుతిరేఖలనంతమైన
దుర్భర దుర్ధ్వాంతవౌను

మధుర పదార్థమొకింతయె
అధరామృత సదృశవౌను
మధురమ్మతివేలమైన
మర్దిత పిచుమందవౌను

చెలిపెదవుల చిరుహాసనము
కల వీణాక్వణనవౌను
చెలి చేసెడి పెనుహాసము
అల ఝల్లం రావవౌను

జీవన భృతికై వలసిన
సిరులే కద క్షేమవౌను
చేతికి మించిన సిరులే
క్షేమానికి భంగవౌను

అతి రాగము పనికిరాదు
అతి భోగము పనికిరాదు
అతి తత్త్వము పనికిరాదు
అతి సర్వత్ర వర్జయేత్

— కె. వెంకట శివయ్య

దాగుడు మూతలు

'ఒరేయ్ రమేశ్. నీ కంటికి అన్నీ జోకర్‌లుగానే కన్పిస్తున్నట్లున్నాయే. భోజనాలయ్యాక బిగ్ సెషన్ వుందిలే కాని యీ తంతు త్వరగా పూర్తిచెయ్' భీమ్‌సేన్ హెచ్చరించాడు దూరం నుంచే

కాశీయాత్రకు అవసరమైన వేషాన్ని వేయించాడు పురోహితుడు పావుకోళ్ళ వేసుకొని రమేశ్ వాకిట్లోకి నడవలేక రెండుసార్లు తూలి పడ్డాడు

'ఒరేయ్. కాశీయాత్రంటే కాళ్ళు వణుకుతున్నట్లున్నాయే క్లబ్బుకంటే హుషారొస్తుందేం ?'

కాబోయే బావమర్ది కాళ్ళు కడిగి 'కాశీయాత్రకు వెళ్లవద్దు మా అక్కయ్యను పెళ్లి చేసుకోడానికి రండి' అని అర్థించాడు రమేశ్‌ని

'త్వరగా. భోజనాల కార్యక్రమం ముగించండి మేం పేకాట సెషన్‌లో కూర్చోవాలి. మా డాక్టరుగాడు కూడా వచ్చాడు' అని చెప్పరా మీ మామగారితో' నిరంజన్ రమేశ్‌కు మాత్రమే వినబడేలా గొణిగేడు

అంతలోనే సులోచన స్నేహితురాళ్ల పటాలం అక్కడ దిగింది

'హాయ్ పెళ్లికొడుకు అడుగో.'

అందరిదృష్టి వారిపైన పడింది ముఖ్యంగా రమేశ్ యొక్క మిత్రబృందం దృష్టిని ఆకర్షించారు వాళ్ళు.

'ఎవ్రరా రమేశ్, వాళ్ళు ? హఠాత్తుగా వూడిపడ్డారు — అప్సరసలా ?' భీమసేన్ అడిగేడు

'ఏమోరా నాకూ తెలీదు '

'అయితే నేను కనుక్కొస్తానుండు '

భీమసేన్ ఆ పటాలం వద్దకెళ్లేడు

'పెళ్లికొడుకు బాగానేవున్నాడు కానీ — లోచన్‌కి తగిన అందగాడు కాదే.'

'ఎత్తు, లావు, వున్నాడన్నమాటే కాని మొహంలో కళ లేదే '

'లోచన్ ఎలా అంగీకరించిందో అతడిని ?'

'ప్రాప్తమే విధి మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ '

స్నేహితురాళ్ళు వాళ్లలో వాళ్ళు మాట్లాడుకొంటున్నారు

'ఎక్స్క్యూజ్‌మి మేడమ్ మా రమేశ్‌కి వంకలు పెడుతున్నారు అసలు మీరెవరు ?'

'మీరెవరో ?'

'మేము రమేశ్ మిత్రబృందంలోని స భ్యు లం నా పేరు భీమ్‌సేన్.'

'చాలా అందమైన పేరు' వో అమ్మాయి గొణిగింది

'అతడు నిరంజన్ నిరంజన్‌కి అవతలపక్కనున్న అతని పేరు సుబ్బారావు. అడుగో అతడు మధు చెస్ ఎక్స్‌పర్ట్. అతడి ప్రక్కనున్నది నటరాజ్. మా బృందంలోని ఆరోవ్యక్తి అల్లడుగో — అక్కడ ఆకాశం లోకి, పంట పొలాలలోకి చూస్తూవున్నాడే — అతడు — భావుకుడు, కవి, రచయిత, గోపీచంద్.'

'గోపీచంద్ !' అంతా చూచారు అతడిని ఆరాధనగా

'యిక పెళ్లికొడుకుకాక మా 'అష్టదిక్పాలకుల్లో' మిగిలిన వ్యక్తి డాక్టర్ సుధాకర్ అడుగో అష్టదిక్పాలకులుగా ప్రసిద్ధి చెందిన మా అందరిలోకి ధనవంతుడు సుధాకర్. వివాహితుడుకూడా అతనొక్కడే అష్టదిక్పాలకులమైన మేమందరమూ ఉద్యోగులమే వొక్క గోపీచంద్‌ని మినహాయిస్తే అందరం గెజటెడ్ ఆఫీసర్ హోదాలలోవున్నవారిమే యిక మీరెవరో చెప్తారా ?'

'మేమా ?' వో అమ్మాయి కంగారుగా అంది

'మేము పెళ్లికూతురు స్నేహితురాళ్లం పెళ్లికూతురితోసహా మేముకూడా మొత్తం ఎనిమిదిమందిమి 'అష్టలక్ష్ములు' అని మమ్మల్ని వ్యవహరించవచ్చు అదుగో — ఆ అమ్మాయి అరవింద తప్ప వివాహమయిన వాళ్లెవరూ లేరు మా పేళ్ళు వూర్లు యిక్కడ చెప్పటం సందర్భోచితం కాదు కనుక చెప్పము కానీ మేము అందరం విద్యావంతులం యమ్మే చదువుతున్నాం '

'బాగుంది. కానీ మా రమేశ్ అందాన్ని విమర్శించే అధికారాన్ని మీకెవరిచ్చారు ? అందులో పెళ్లికొడుకు అతను గుర్తులేదా ?'

'ఎందుకు లేదు ? వుంది కనుకనే, మాకు కళ్ళున్నాయి కనుకనే, గుండె వుంది కనుకనే మాట్లాడుకొంటున్నాం తప్పా ?'

'అవునుగానీ — మమ్మల్ని యిలా నిలేసి మాట్లాడే అధికారాన్ని మీకెవరిచ్చారు ? మా మాటల్ని దొంగచాటుగా వినే సిగ్గుమాలిన పనిని ఎవరు చేయమన్నారుట ?'

'భీమసేన్‌గారూ మీరు నన్ను పెళ్లి చేసుకొంటారా ?' వున్నట్లుండి కాస్త లావుపాటి వో అమ్మాయి అడిగింది

'మంచి జంట అవుతారండీ మీ యిద్దరూ చేసుకోండి మా బాలామణిని పేరుకు మీరు భీమసేనులు. ఆకారమందు మా బాలామణి భీమసేనుని సోదరి ఏమంటారు ?'

'అయ్యబాబోయ్ '

భీమసేన్ పరుగెత్తుకెళ్ళి స్నేహితుల్ని కలిసేడు

అప్పటికి కాశీయాత్ర తంతు పూర్తయింది అంతా లోపలి కెళ్లేరు

భీమసేన్ స్నేహితులతో ఏదో మాట్లాడేడు

అదేమీ గుర్తించనట్లే సులోచన స్నేహ బృందం విడిదినుంచి కదిలింది

కదిలివెళ్తుండగా డాక్టర్ సుధాకర్ దృష్టిని అరవింద ఆకర్షించింది అరవింద అతడిని చూడలేదు.

'ఆ అమ్మాయిని ఎక్కడో చూచానురా' డాక్టర్ సుధాకర్ అన్నాడు

'ఆ అమ్మాయికి పెళ్లయిందట్రా — నీకులాగే ఏ పెళ్లి చూపుల్లోనో చూచివుంటాలే ?'

'ఊహూ కాదు కానీ ఆ అమ్మాయిని ఎక్కడో చూచాను' సుధాకర్ ఆలోచనలోపడ్డాడు.

సులోచన మిత్ర బృందం వూరి వీధులమీద పడ్డారు

'ఒరేయ్ మన రమేశ్ పెళ్లికూతురికి తగనివాడట అది స్నేహితురాళ్ల కామెంట్'

'ఏమో ? పెళ్లికూతురు అంత అతిలోక సౌందర్యవతా ?'

'అసలు పెళ్లికూతురు పేరేమిటన్నారు ?' సుధాకర్ అడిగాడు హఠాత్తుగా

'సులోచన'

'సులోచన. సులోచన' ఆలోచనలో పడ్డాడు మళ్లీ

'మన మిత్రుడిని పెళ్లికూతురు స్నేహబృందం వచ్చి చూచి పోయిందిగా ? మనం వెళ్లి పెళ్లికిముందే పెళ్లికూతురిని ఎందుకు చూడకూడదు ? పెళ్లికొడుకు మిత్రులుగా మనకామాత్రం అధికారం లేదా ?'

'వున్నది వున్నది చూడాలి చూచి తీరాలి లేకపోతే ఆ రాక్షసురాళ్ల గుంపు మన చెవులకి తాటేకులు కట్తారు పెళ్లికూతురు ఎలాంటి అతిలోక సౌందర్యవతో మనం చూచి తీరాల్సిందే'

అంతా అదే నిర్ణయానికొచ్చారు

'ఛ అది బాగుండదురా. రమేశ్ అంటే మొగవాడు పైగా అతడిని చూడటానికి సందర్భం వుంది కానీ మనం పెళ్లికూతుర్ని చూడటానికి సందర్భం ఏముంది ? యీ రాత్రికి కాస్త వోపికపడితే తెల్లవారేసరికి ఎలాగూ ఆమెను పీటలమీద చూస్తాంకదా ?' గోపీచంద్ అభ్యంతరం చెప్పేడు

అతని అభ్యంతరాన్ని అందరూ త్రోసిపుచ్చారు డాక్టర్ సుధాకర్ కూడా మిగతావారినే సపోర్ట్ చేయటంతో గోపీచంద్ అసహాయుడయ్యాడు

'పోనీయ్ రమేశ్‌తోనన్నా ముందుగా యీ విషయం చెప్పి వెళ్లండి' అన్నాడు ఆఖరి ప్రయత్నంగా గోపీచంద్.

'అంటే — నువ్వు రావా ?'

'రాను ఎందుకంటే పెళ్లికి ముందు పెళ్లికూతుర్ని చూస్తామని పెళ్లింటికి పెళ్లికొడుకు మిత్రులమైన మనం వెళ్లటం అసభ్యం కనుక మన కోరికను కాదనలేక వాళ్లు పెళ్లికూతుర్ని మనకు చూపించినా ఆ సంఘటన పెళ్లికూతురి మనసులో వో చేదు భావనను కలగచేస్తుందని నా నమ్మకంకనుక అయినా మనమేమన్నా ఆడవాళ్లమా లేక పెళ్లికొడుకు ఆత్మీయ బంధువులమా— పెళ్లికూతుర్ని చూడటానికి వెళ్లటానికి ?'

'అంతకన్నా ముఖ్యమోయ్ పెళ్లికొడుకు మిత్రులం !'

చివరికి రమేశ్‌కి కూడా చెప్పకుండా పెళ్లింటికి వెళ్లి పెళ్లి కూతురిని చూచిరావాలని నిర్ణయించుకొని వెంటనే బయలుదేరేరంతా గోపీచంద్ వొంటరిగా విడిదివైపు వెళ్లేడు

* * *

భోజనాలు చేసేమనిపించి అష్టదిక్పాలకులు విడిది కేంప్ నెంబరు టులో చేరేరు

రమేష్ చేతులు పేకముక్కలకోసం గులగులమంటున్నాయి పేకాటలో డాక్టర్ సుధాకర్ ఛాంపియన్ ఎన్నో బ్రిడ్జి టైటిల్స్ గెల్చుకొన్నాడు దేశమంతటా అలా పేరున్నవాడతను సుబ్బారావులు, రమేశ్‌లు అతని కేమాత్రం తీసిపోరు నిరంజన్ పేకాటలో వారి నీడలాంటివాడు

కానీ భోజనం చేస్తున్న దగ్గరినుంచి డాక్టర్ సుధాకర్ అదో విధంగా వుండటాన్ని రమేశ్ గమనిస్తూనే వున్నాడు

'ఏం డాక్టర్ ? అలా వున్నావు ? పేకాటలో నష్టపోతానేమోనని భయమా ?'

డాక్టర్ సుధాకర్‌ను రమేశ్ వుడికించినా వులకలేదు

'సారీ రమేశ్ నేనీవేళ పేకాట ఆడలేను'

'అదేం పాపం ? అప్పుడే భార్యమీదికి మనసు పోయిందా ?'


'లేదు కానీ'

'కానీ పెళ్లి వాళ్లింటికి వెళ్లి వచ్చిన దగ్గరినుంచి డాక్టర్ వరుస యిదే రమేశ్ మాకు హఠాత్తుగా మారిపోయిన అతని ధోరణి అర్థం కావటం లేదు'

'అవునూ ? మీరు పెళ్లివారింటికెళ్లేరా ? ఎప్పుడూ ఎందుకూ ?'

'భోజనానికి ముందే పెళ్లికూతుర్ని చూచొద్దామనీ—' అంటూ భీమ్‌సేన్, కాశీయాత్ర అప్పుడు పెళ్లికూతురు బృందం వచ్చినప్పుడు జరిగిందంతా చెప్పేడు

'వాళ్లు నిన్ను చూచి పెళ్లికూతురితో అలా పోల్చటం మాకు ఇన్‌సల్ట్ అనిపించింది రమేశ్ నీ కాబోయే భార్య ఎలా వుంటుందో చూద్దామని వెళ్లేం కంగ్రాచ్యులేషన్స్ వాళ్లన్నట్లు పెళ్లికూతురు చాలా అందగత్తె'



ఇదొక విశ్వ బాంధవ్యం

ప్రకృతి గుండె సవ్వడితో
నీ హృదయాన్ని శృతి కలుపు
అక్కడొక మనోజ్ఞ సందేశం
ఆ సవ్వడిలో

''ముద్దు ముద్దుగా స్వార్థాన్నే
పెంచుకుంటూ
మానవతనే మన్ను కలిపావో
జాతీయతా సౌధం సమూలంగా
కూలిపోగలదు
సహోదరత్వ ధర్మాన్ని హృద్గతం చేసుకుని
ఇదొక విశ్వ బాంధవ్యమని
సర్వ విశ్వంతో గల అభిన్నత్వాన్ని
సర్వులతో గల ఏకత్వాన్ని
అనుభూతం చేసుకుని,
ఆ పవిత్ర భావ తేజంలో
ద్వేషభావ తమస్సులను
చీల్చుకొని
దౌర్బల్యాన్ని
అంధ విశ్వాసాన్ని,
అజ్ఞానాన్ని
అధిగమించి
ముందుకు పోయావో
ఆ
ప్రతిధ్వనించే సమశృతిలో
ప్రేమకాంతులే వర్షిస్తాయి
శాంతి వాహినులు ఉప్పొంగి ప్రవహిస్తాయి''

అని వినిపిస్తోందొక అమృతవాణి
అనంత విశ్వానికీ సూనృతవాణి

— పి. ఆదిలక్ష్మి

దాగుడు మూతలు

'అంటే నేను కానా ?'

'ఆ వాదనెందుకులేవోయ్ అసలు మొగాడికి అందం ఏమిట్ట ! ఎలావున్నా పురుషత్వంలోనే అసలు వో అందం వుందని ఎవరో చెప్పిన గుర్తు స్త్రీలు అలా కాదే అంచేత అందమైన భార్య లభించిన పురుషుడు అదృష్టవంతుడు'

'అది సరేకానీ నా కాబోయే భార్య అందంగా వుండటానికి మన డాక్టర్‌గాడురాజు మౌనం వహించటానికి సంబంధం ఏమిట్ట !'

అదేమిటొ తెల్సుకోవాలని చాలాసేపు ప్రయత్నించారంతా కానీ సుధాకర్ వులకలేదు పలకలేదు పేకాట ఆడటానికి వుత్సుకత చూపలేదు

అతను లేకుండా పేకాటకు మిగతావాళ్ళు కూర్చున్నారు కానీ ఆట మీద ఎవరి మనసూ లగ్నం కాలేదు

'ఒరేయ్ నీ పెళ్ళిలో పేకాట ఆడాలని, ఎంతో సర్దాగా కాలక్షేపం చేయాలని ఎన్నో ప్రణాళికలు వేసుకొన్నాం మనం అన్ని ప్రణాళికల్నీ డాక్టర్ గాడొచ్చి ధ్వంసం చేసేడు వాడు రాకుండినా బాగుండిపోను' సుబ్బారావు అన్నాడు దిగులు నిండిన స్వరంతో— పేకముక్కల్ని విసిరి నేలకేసి కొట్టివేస్తూ

సుబ్బారావుతోపాటు అందరూ లేచారు

చెస్ వాళ్ళు మాత్రం ఏకాగ్రతను వదలకుండా గళ్ళవంకే చూస్తూ కూర్చుంటే విసుగొచ్చి చెస్ బోర్డ్‌ని లాగి పారేశాడు రమేష్.

'ఒరేయ్ యింతకీ డాక్టరుగాడు ఎక్కడికెళ్ళాడు ? విడిదిలో లేడా' భీమసేన్ వున్నట్లుండి అరిచాడు

డాక్టర్ కోసం వెతుకుతుండగా గోపీచంద్ కూడా అక్కడ లేడని గుర్తించారు మిత్రబృందం

'యిద్దరూ యిద్దరే ముచ్చు వెధవలు ఏదో కొంప ముంచే ప్రణాళికలేస్తుంటారు ఎక్కడికెళ్ళేరో ?'

వాళ్ళిద్దరినీ వెతికి పట్టుకొనేసరికి చీకటిపడింది

ఎదురుకోలని, వరపూజని హడావుడి పడుతున్నారు పెళ్ళివాళ్ళు

'ఏరా ఎక్కడికెళ్ళేరు ? కొత్తవూరు, చెప్పిపోవద్దా ? మీరు పడి పోయారేమోనని హడలి చస్తున్నాం పోలీసులకి రిపోర్టిద్దామని కూడా అనుకొంటున్నాం' జోక్ పేలలేదు

'ఊరి బయట ప్రకృతి బాగుంటేనూ, పొలాల వొడ్డున కూర్చొని ఆనందించి వస్తున్నాం' గోపీచంద్ అన్నాడు

'సరే పదండి ఎదురుకోలట'

డాక్టర్ సుధాకర్ ఎదురుకోల జరుగుతున్నంతసేపు పెళ్ళికూతుర్నే చూస్తుండటం అంతా గమనించారు.

'ఒరేయ్ డాక్టరూ నీకేమైనా బుద్ధి వుందా ? రమేశ్‌గాడికి కాబోయే భార్యను అలా పబ్లిక్‌గా కన్నార్పకుండా చూడటం నీకేమైనా మర్యాదేనా ? పైగా పెళ్ళయినవాడివి'

'అంటే — మీ ఉద్దేశ్యం ? ఛ వెధవ వక్రబుద్ధులురా మీవి సుధాకర్‌ని అంత మాటనటానికి మీకు నోరెలా వచ్చిందిరా ?' గోపీచంద్ సుధాకర్‌ని సపోర్టు చేస్తూ మిత్రులమీద చిరాకుపడ్డాడు

'చెప్పొచ్చావులేవోయ్ మహా ! అలా వాడు ఆ అమ్మాయి వంక చూడటం బాగుందేం ? పెద్ద ఆదర్శవాదిలా మాట్లాడకు అందరూ నీ అంత గొప్పవారు కాదు. పైనుంచి చూసేవారు ఏమనుకొంటారు ?'

'సారీ—రా పొరపాటే. వొప్పుకొంటున్నాను రమేశ్‌కి నా క్షమాపణలు తెలియచెయ్యండి' సుధాకర్ అన్నాడు

'ఆల్‌రైట్. కానీ ఏమిటిదంతా ? హఠాత్తుగా వున్నట్లుండి నీకేమైందిట ? గాలో, ధూళో, దయ్యమో బూతమో పట్టలేదుకదా?'

'లేదు కానీ .'

సుధాకర్ ఏదో చెప్పబోతుంటే వద్దవద్దని గోపీచంద్ సౌంజ్ఞ చేయటం అంతా గుర్తించారు

'ఏమ్రా పింజారీ వెధవ — సౌంజ్ఞ చేస్తున్నావ్ ?'

అప్పటికే సుధాకర్ మళ్ళీ ఆలోచనలో పడ్డాడు

గోపీచంద్ రిలీఫ్‌గా వూపిరి పీల్చాడు

మిత్ర బృందంలో మిగతా సభ్యులు ఎవరికివారు ఆలోచనలో పడ్డారు

(ఇంకా వుంది)

గ్రేట్ మెజీషియన్ హెర్మన్



కొందరు ఇంద్రజాల విద్య అభిమానంతో అభ్యసించి మెజీషియన్లుగా మారితే, మరికొందరిని, ఇంద్రజాల విద్యే వరించి వారిని అద్భుతమైన మెజీషియన్లుగా చేస్తుంది. రెండో కోవకు చెందినవాడు ప్రొఫెసర్ అలగ్జాండరు హెర్మన్. ''హెర్మన్ ది గ్రేట్''గా ప్రసిద్ధి చెందిన అతను ఇంద్రజాల రంగంలో ఎన్నో కొత్త మేజిక్కులు కనిపెట్టి కొన్ని వేలమంది మెజీషియన్లకు మార్గదర్శి అయ్యాడు.

1843 ఫిబ్రవరి 11న ఫ్రాన్సులో జన్మించిన హెర్మన్ తల్లిదండ్రులిద్దరూ జర్మనీ దేశానికి చెందినవారే. తండ్రి సామ్యేల్ హెర్మన్ వృత్తిరీత్యా డాక్టరైనప్పటికీ అతనికి మేజిక్‌పై మక్కువ ఎక్కువగా ఉండేది. అందుచేత కొన్నాళ్ళు వైద్యవృత్తికి స్వస్తిచెప్పి మేజిక్ ప్రదర్శనలు ఇచ్చాడు. కానీ అది లాభసాటిగా లేకపోవటంవలన తిరిగి వైద్యుడుగా మారాడు. అతనికి పదహారు మంది సంతానం. ఎనిమిదిమంది మగ, ఎనిమిదిమంది ఆడ పిల్లలు. అతని పెద్ద కొడుకు కార్ల్ హెర్మన్ మేజిక్ నభ్యసించి ప్రదర్శనలు చేయ సంకల్పించినపుడు, తండ్రి తన చేదు అనుభవాలను వివరించి స్వస్తి చెప్పమని చెప్పాడు. కానీ ఆ విద్యలోని అయస్కాంతపు శక్తి కార్ల్‌చేత ఆ పని చేయించలేకపోయింది. 1853లో కార్ల్ తండ్రికి తెలియకుండా తన చిన్న తమ్ముడు అలగ్జాండర్ హెర్మన్‌ను తీసుకుని దొంగతనంగా పారిపోయి తన ప్రదర్శనలలో అసిస్టెంటుగా ఉపయోగించుకున్నాడు.

కార్ల్ ప్రదర్శనలలో అసిస్టెంటుగా ఉన్న అలగ్జాండరు హెర్మన్‌కు ఇంద్రజాలంపై అభిమానం ఉన్నా, నేర్చుకోవాలన్న ఆసక్తి ఎప్పుడూ ఉండేదికాదు. ప్రదర్శన చేయాలనే అభిలాష అసలు లేదు. కానీ తన అన్న అన్ని దేశాలూ తిప్పుతూ, మహారాజుల ముందు, రాణుల ముందు చక్రవర్తుల ముందు ప్రదర్శనలివ్వటం,వాటిని వారు ఎంతగానో కొనియాడటం, కొన్ని ప్రదేశాలలో తన అన్నకు విశ్రాంతి ఇవ్వటం కొరకు మధ్య మధ్యలో చిన్న చిన్న మేజిక్కులు చేయటం, హెర్మన్‌ను ఒక సంపూర్ణ కళాకారుడిగా చేసింది. అతనికి తెలియకుండానే అతను ఒక పెద్ద మెజీషియనుగా అయ్యాడు.

హెర్మన్ తనలో దాగి ఉన్న కళాకారుణ్ణి గుర్తించిన తరువాత స్వంతంగా కొన్ని ప్రదర్శనలు ఇవ్వటం ప్రారంభించాడు. అతని అన్న కూడా మొదట్లో ఎంతో సహకరించాడు. అనతి కాలంలోనే హెర్మన్ అతి గొప్ప మెజీషియనుగా గుర్తింపబడ్డాడు. దేశ దేశాల ప్రముఖులెందరో హెర్మన్‌ని స్వయంగా వారి దేశాలకు ఆహ్వానించి ప్రదర్శనలు చేయించారు. ఇది చూసిన అతని అన్న ఎంతో అసూయ చెంది హెర్మన్ పై దుష్ప్రచారం ప్రారంభించాడు. ముఖ్యంగా తన తమ్ముడికి దుష్టశక్తులతో సాంగత్యం ఉందనీ, బ్లాక్ మేజిక్ వంటి విద్యలలో బాగా ప్రావీణ్యం ఉందని, అతనితో స్నేహం చేసిన వారందరికీ హాని తలబెడతాడని కనపడిన ప్రతీ మనిషికీ చెప్పేవాడు.

''క్రిటిసిజం ఈజ్ ది బెస్ట్ పబ్లిసిటీ'' అని ఒక కవి అన్నట్లుగా హెర్మెన్ పై అతని అన్న చేసిన దుష్ప్రచారం, ఒకరకంగా అతనికి ఎంతో ఉపయోగపడింది. అంతకు ముందు అతనెవరో తెలియని ఎంతో మందికి అతని సంగతి తెలిసింది. అతని ప్రదర్శనలు చూసారు. అతనిపై విశ్వాసం కలిగింది. అతని అన్న కేవలం ''ప్రొఫెషనల్ జెలసీ''తో విమర్శిస్తున్నట్లు అందరూ గ్రహించగలిగారు.

నిజానికి, చేతబడి, బాణామతి వంటి దుష్టశక్తులు వట్టి బూటకం, మాంత్రికులు చేసే మహత్తులు, గమ్మత్తులులో నిజంగా ఏ మంత్రమూ తంత్రమూ లేదు అని ప్రకటించిన మొట్టమొదటి ఇంద్రజాలికుడు ఇతడే! అతని తరువాత హౌడినీ ఆ విధంగా ప్రకటించాడు. దెయ్యాలు భూతాలు వదిలించే వారిని హెర్మన్ కలుసుకుని, ఛాలెంజి చేసి తన ముందు దయ్యాలను రప్పించమని, లేదా తనపై దయ్యాల్ని ప్రయోగించమని, లేనిపక్షంలో వారు చేస్తున్న ''అసలు'' పనుల రహస్యాలను బయట పెడ్తానని హెచ్చరించాడు.

ఒకసారి అమెరికాలో యోగసాధకుడని ప్రఖ్యాతి చెందిన ఒక యోగి ప్రదర్శించే శక్తులు గురించి విని హెర్మన్ ఆయనను పరీక్షించడానికి వెళ్ళాడు. హెర్మన్‌కి యోగ శక్తిపై విశ్వాసం ఉంది, కానీ యోగం పేరుతో మేజిక్కులు ప్రదర్శించే కపట యోగులు ఆ కాలంలో చాలా ఎక్కువగా ఉండేవారు. ఆ యోగి ప్రదర్శనకు హెర్మన్ వెళ్ళినపుడు అతను తన యోగశక్తితో నాడిని ఆపగలనని ఛాలెంజి చేయటం విన్నాడు. అనంతరం ఇద్దరు డాక్టర్లను స్టేజిపైకి ఆహ్వానించి, తన నాడి చూడమని చెప్పి రెండు చేతులను వారికిచ్చి, ఒకసారి గట్టిగా ఊపిరి పీల్చాడు. అంతే! మరుక్షణం నాడి చూస్తున్న డాక్టర్లు ఆశ్చర్యపడుతూ నాడి కొట్టుకోవటంలేదని ప్రకటించారు. తరువాత కంగారుగా మళ్ళీ చూసారు. నాడి కొట్టుకోవటంలేదు. రెండు చేతులలోనూ నాడి అందటంలేదు. అలాగ ఒక రెండు నిమిషాలు చూసిన తరువాత ఆ యోగి చాలా గొప్పవాడు అని ప్రకటించబోతూండగా, హెర్మన్ గబగబా స్టేజీమీదకు వచ్చి ఆ యోగిని తను కూడా పరీక్ష చేస్తానని కోరాడు. ఆ యోగి సరేనని తన చేతులను పరీక్షకిచ్చాడు.

హెర్మన్ అతని చేతులను పరీక్షచేస్తూ మెల్లిగా మోచేతుల వద్దకు తన చేతులను పోనిచ్చాడు. తరువాత తన చేతులను ఇంకాపైకి పోనిస్తూండగా ఆ యోగి గట్టిగా అరుస్తూ ''నువ్వు నన్ను అనుమానిస్తున్నావు. దేవుడికి కోపం వస్తుంది జాగ్రత్త! దూరంగా వెళ్ళిపో'' అని హెచ్చరించాడు. అయినా జడవక, హెర్మన్ తన చేతులను ఆ యోగి చంకలలోనికి పోనిచ్చి

అద్భుత వ్యక్తులు

బి.వి. పట్టాభిరామ్

మెజీషియన్—హిప్నాటిస్ట్

అక్కడ రహస్యంగా దాచి ఉంచిన రెండు రబ్బరు బంతులను గబుక్కున బయటకు లాగాడు అంతే! ఆ యోగి ముఖంలో రక్తం చుక్కలేదు వెంటనే హెర్‌మన్ ప్రేక్షకులతో "ఈ యోగిలో నిజంగా ఎటువంటి మహత్తూ లేదు ఒక చిన్న మేజిక్ చేస్తూ మీ అందరినీ మోసం చేసాడు ఇది మీరు కూడా చేయవచ్చు, ఒక నిమ్మకాయను గానీ, చిన్న బంతిని లేదా అగ్గిపెట్టెనుగానీ, తీసుకుని చంకలోనికి నొక్కి ఉంచి, చేతిని మామూలుగా ఉంచి, ఊపిరి ఒక్కసారిగా తీసుకుని, చంకలో ఉన్న బంతిని గట్టిగా నొక్కి, నాడి పరీక్ష చేయమని చెప్పండి చూసేవారికి నాడి అందదు ఎంతో ఆశ్చర్యపోతారు కానీ ఇందులో నిజంగా నాడి ఆగదు. నాడి కొట్టుకుంటూనే ఉంటుంది, కానీ చేతిమీద నాడి అందదు కారణం మధ్యలోనున్న బంతి మాత్రమే ఇలాగ రెండు చేతుల క్రింద, రెండు బంతులు పెట్టుకుని ఈ యోగి ఇంతసేపు ప్రదర్శించి మిమ్మల్ని మోసం చేసాడు" అని ప్రకటించడంతో, ప్రేక్షకులందరూ ఉగ్రులై యోగిని తంతామని లేచారు కానీ అప్పటికే యోగి ఊరు దాటేసాడు

1875లో హెర్‌మన్ న్యూయార్కుకు చెందిన మిస్ ఎడిలైడ్ అనే డాన్సరును వివాహమాడి ఆమెను తన ప్రదర్శనలో ముఖ్య సహాయకురాలిగా చేసాడు కొంత కాలానికి ఆమె

అద్భుత వ్యక్తులు

కూడా చక్కని మెజీషియనుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుని "ఫస్ట్ లేడీ మెజీషియను"గా గుర్తింపు పొందింది

హెర్‌మన్, అతని భార్య కలసి ప్రపంచంలోని దాదాపు ప్రతీ దేశమూ పర్యటించి ప్రదర్శనలిచ్చి మూఢనమ్మకాలపై దండయాత్ర చేసి "గ్రేట్ ఎంటర్ టైనర్స్" అనే బిరుదు పొందారు మూఢనమ్మకాలను ఖండించి, దెయ్యాల మాంత్రికుల భరతం పట్టిన హెర్‌మన్‌కి దేవుడంటే అపారమైన భయమూ భక్తీ ఉన్నాయి కానీ దేవుడి పేరు చెప్పి మోసం చేసేవారిని నిర్దాక్షిణ్యంగా అవమానం చేసేవాడు ప్రతీ ఇంద్రజాలికుడూ ఇదే పద్ధతిలో ఉండాలని ఆయన కోరుకునేవాడు

హెర్‌మన్ ఎన్నో కొత్త మేజిక్కులు కనిపెట్టి వాటిని ప్రదర్శించాడు "బ్లాక్ ఆర్ట్" అనే ఒక మేజిక్కుని దాదాపు అన్ని దేశాలలోనూ మొట్టమొదట ప్రదర్శించిన మెజీషియన్ అతడే ఆ అంశంలో స్టేజిమీద అస్థిపంజరాలు ప్రత్యక్షమవటం, మెజీషియను వాటితో ఆటలాడటం, చివరికి అవి మెజీషియన్ని చంపడానికి దగ్గరికి వచ్చేసరికి మెజీషియన్ అక్కడ మాయమయ్యి ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్షమవటం అంతా ఏదో ఒక కలలాగ ఉండేది.

ఒకసారి కొంతమంది పత్రికా విలేకరులు అతనిని కలిసి "మీరు ఇన్ని మేజిక్కులు చేయగలుగుతున్నారు, ఎంతో పేరు వచ్చింది, మీకు తెలియని మేజిక్ లేదు, అలాంటప్పుడు మీరు దేవుడిని ఎందుకు నమ్ముతున్నారు? మీకున్న అతీత శక్తులతో, మీరే ఒక దేవుడినని ప్రకటించుకోవచ్చుకదా" అని అడిగినపుడు హెర్‌మన్ ది గ్రేట్ సమాధానంచెప్తూ "మేజిక్ నేర్చుకున్నంత మాత్రాన దేవుడిని దూషించాలని ఎక్కడా రాసి లేదు మేజిక్ అనేది ఒక కళ, ఇతర కళాకారుల లాగనే నేనూ ఈ కళను అభ్యసించాను నిజానికి ఈ కళలో నాకింతటి ప్రావీణ్యత ప్రసాదించిన ఆ భగవంతుడికి నేను ఎప్పటికీ ఋణపడి ఉంటాను" అని అన్నాడు

కేవలం ఇంద్రజాలంతో వినోదం కలిగించడమేకాక అమాయకులైన ప్రజలను మోసంచేసే కపట యోగుల రహస్యాలను బట్టబయలు చేసిన "హెర్‌మన్ ది గ్రేట్" మేజిక్ రంగానికి ఒక అణిముత్యం అతను 1896 లో మరణించారు అతని తరువాత భార్య ఎడిలైడ్ 25 సంవత్సరాలు ఇంద్రజాలరంగంలో మకుటంలేని మహారాణిగా వెలుగొందింది ★

(పై వారం : జీవులలోని జీవకాంతిని కనుగొన్న క్లిరియన్)

అంతఃపురంలో కటిక చీకట్లు

చల్లా. రాధాకృష్ణశర్మ



"సీతా !"

"... ... .."

"సీతా !"

ఈసారి కంఠస్వరం మరింత స్పష్టంగా ఉంది. అయినా సీత ప్రత్యుత్తరం వినిపించ లేదు.

'కోడలింకా నిద్రలేవలేదు కాబోలు...పాపం, నెలల మనిషిగదా! బద్ధకంగా పడుకుందేమో!..' అనుకుని, కౌసల్య కొంచెం బిగ్గరగా, "సీతా! వేపపుల్ల తీసుకురావూ. " అంది.

కౌసల్యకి ముసలితనం వచ్చింది. కంటి చూపు తగ్గుముఖం పట్టింది. అందువల్ల ఇతరుల సహాయంలేకుండా ఏ పనీ చేసేదికాదు.

సీత అంటే కౌసల్యకి వల్లమాలన అభిమానం. దాస దాసీజనం ఎంతమంది వున్నా, తన పనులు సీత చేస్తేనే ఆమెకి అంతులేని తృప్తి పైగా ఏ పని చేసినా, సీత సహర్షంగా చేసేది; తృప్తికరంగా చేసేది అదీకాక అత్తగారి మనస్సు, అభిరుచులూ ఆమెకి తెలిసినట్లుగా మరొకరికి తెలియవు నెలల మనిషయినా ఆమె స్వయంగా అత్తగారి పనులు చూసేది. దంత ధావనం మొదలుకొని వస్త్రధారణవరకూగల అన్ని పనులూ — చిన్నవీ — పెద్దవీ— ఆమె చూసేది.

ఉదయం నిద్రనుంచి మేల్కొనగానే సీత నిర్వర్తించవలసిన మొదటి పని అత్తగారి దంతధావనానికి కావలసిన యేర్పాట్లు చేయడం

ఆ రోజు సీత నిద్రనుంచి లేవడం ఆలస్య మయింది. అప్పుడే అత్తగారు కోడల్ని రెండు సార్లు పిలవడం జరిగింది

తల్లి సీతను పిలవడం రామచంద్రుడు విన్నాడు. వెంటనే మేడమీది తన గదిలోంచి బయటికి వచ్చాడు కిందికి చూశాడు. తల్లి మెట్ల దగ్గర నిలబడివుంది.


"వస్తున్నానమ్మా" అంటూ రాముడు ఒక హేమపాత్ర నిండా నీళ్ళ నింపుకుని మెట్లు దిగసాగాడు

"ఇదుగో నీళ్ళూ ... వేపపుల్ల .."

"నువ్వే తెచ్చావా నాయనా ..." అంటూ కౌసల్య రామచంద్రుడి వైపు దీక్షగా చూసింది. ప్రసన్నవదనుడుగా లేదు

ఆమె భయభ్రాంత అయింది. "కోడలింకా నిద్రలేవలేదు కాబోలు ... నెలల మనిషిగదా..."

వేమన పద్యాలు



బొంది వేయి కద్దె భువి ప్రాణమొక్కటే
అన్నములిల వేయి యాకలొకటి
పుష్పములిల వేయి పూజలొక్కటే సుమ్ము
విశ్వదాభిరామ వినురవేమ.

తల్లి మాటలు రామడికి వినిపించినట్టు లేదు

"ఇంకేవన్నా కావాలా అమ్మా !"

"వద్దులే నాయనా ... అదుగో కోడలే వస్తోంది ."

రాముడు చరచర వెళ్లిపోయాడు

అంతఃపురంలో కటిక చీకట్లు

కౌసల్య ఎందుకో తల్లడిల్లిపోయింది

"అత్తయ్యా ! యివాళ లేవడం చాలా ఆలస్యమయింది" అంటూ సీత అత్తగారిని సమీపించింది అక్కడున్న హేమ పాత్ర, వేపపుల్ల మొదలైన వాటిని చూసి, "నా వల్ల ఆయన కెంత శ్రమ కలిగింది యివ్వాళ " అంది

"ఇంత మాత్రానికే ఏమీ అరిగిపోదులే " అంటూ కౌసల్య దంతధావనలో మునిగిపోయింది

రోజూ ఉల్లాసంగా కనిపించే సీత ఆనాడు నిరుత్సాహంగా కనిపించింది

అలా కొంచెంసేపు ఉద్యానవనంలో విహరించి వద్దామనుకుని బయలుదేరిన సీత మధ్యలోనే ఆగిపోయింది ముందుకి నడక సాగలేదు రామ లక్ష్మణుల సంభాషణ వినిపిస్తోంది

"అన్నయ్యా ! వదిన అంత తప్పు ఏం చేసిందని యీ శిక్ష ?"

"ఇది నా ఆజ్ఞ "

"నీ ఆజ్ఞను పాటించడం నా విద్యుక్త ధర్మం అయినా కారణం అడక్కూడదా ?"

"అమ్మ మాటను విననట్లుగా వదిన నటించింది . యమునా నదీతీరాన ఒక పర్ణశాల నిర్మించు అక్కడే వదిన వుంటుంది "

"అన్నయ్యా !"

"ఇది నా ఆజ్ఞ అన్నానుగా " రాముడు మాట్లాడలేకపోయాడు అక్కడినుంచి వెళ్లిపోయాడు

దీనవదనుడైన లక్ష్మణుడు నాలుగు అడుగులు ముందుకు వేశాడో లేదో వదినగారు తల వంచుకుని కనిపించింది అతనికి దుఃఖం ముంచుకువచ్చింది ఉత్తరీయంతో ముఖం చాటు చేసుకున్నాడు

మరిదిని చూడలేకపోయింది సీత రాముణ్ణి కలుసుకునేందుకు మేడవైపుకి దారితీసింది

"ఏమిటీ అన్యాయం "

సీతని చూసేసరికి రాముడికి కళ్లవెంట నీళ్ళు తిరిగాయి

"నేను చేసిన తప్పేమిటి ? నన్నెందుకు యిలా శిక్షిస్తున్నారు ? నా మీద మీకు ప్రేమ లేదా జాలిలేదా ."

"సీతా ! " రాముడి నోటివెంట మాట రాలేదు

సీత రాముడి యెదను తలచేర్చి వెక్కి వెక్కి యేడవసాగింది

"సీతా ! నువ్వు నా కంఠహారానివి " గద్గద కంఠుడై రాముడు చెపుతున్నాడు. ఆమెకి అంతా అగమ్యగోచరంగా వుంది కాళ్లకింద నేల కంపించిపోతోంది అప్పటికప్పుడే పరిసరాలు కటికి చీకట్లతో నిండిపోయాయి

"సీతా ! నువ్వెందుకు అత్తగారి మాట విననట్లు ." రాముడి దగ్గరకంఠం వినిపిస్తూ వుంది సీత చెవుల్లో చెట్లు మొలిచినట్లయింది

అంతఃపురంలో ఎవరు చూసినా నిరుత్సాహంగా కనిపించారు అంతఃపుర కాంతలు శోకదేవతల్లా గోచరించారు.. కౌసల్య అయితే కుప్పలా కూలిపోయింది ★



17-8-1984 శుక్రవారం మొదలు 23-8-1984 గురువారం వరకు

★ **మేషం :** ధనాదాయమున్నది అవకాశ వాదులు దాపునకు రాగలరు మాటకు విలువ పెరుగుతుంది కళా సాహితీ రంగాలలో పేరు ప్రతిష్ఠలు అభివృద్ధినందగల సమయం స్త్రీలకు ఆశించిన ప్రకారం ఉద్యోగంలో ప్రమోషన్ లభించే అవకాశమున్నది

★ **వృషభం :** ఆలోచనలు ఫలవంతం కాగలవు ఉద్యోగ వృత్తులందు మేలు సమకూడుతుంది న్యాయ రీత్యా మీకు జరుగవలసిన పనులు సమకూరగలవు స్త్రీలకు నూతనాంశాలు గ్రహింపగలరు కళా సాహితీ రంగాలలో అభివృద్ధి కనిపిస్తుంది లాభదాయక వారమే

★ **మిధునం :** నూతనాంశాలు గ్రహిస్తారు అధికారుల ఆదరణ లభిస్తుంది వస్తు విక్రయ మందుమేలు చేకూరుతుంది రాజకీయంగా మేలు చేకూరుట నిశ్చయం శ్రమకరమైనా మేలు చేకూరగల సమయం వారాంతంలో ధనాదాయమున్నది స్త్రీలకు వృత్తి యందు పెంపు, ఆదాయమందు అభివృద్ధి చేకూరుట గమనింపదగిన అంశాలు

★ **కర్కాటకం :** అధికారంలో అభివృద్ధి ప్రత్యేకంగా ఒకానొక విషయంలో పెంపు, రాజకీయంగా మేలు చేకూరగల సమయం ప్రయాణాలందు అనుకూలత కూడ చెప్పదగిన సమయం స్త్రీలకు నూతన మిత్ర సంపద, 'స్పెక్యులేషన్' ఫలదాయకం కావటం గమనింపదగిన అంశాలు

★ **సింహం :** ఆదాయమందు చెప్పుకోదగినంత అభివృద్ధి చేకూరుతుంది ఏమయినా, అవకాశవాదులను దాపునకు రానీయకండి దూర బంధు మిత్రులు యింటికి రాగలరు స్త్రీలకు అధికారాభివృద్ధి సమయం కొందరకు రచనా విధానాన పెంపు చేకూరుతుంది

★ **కన్య :** గమనించండి వస్తు వాహన సేకరణకు అనుకూల సమయం మిత్రులు శత్రువులగుటకు సన్ని వేశాలు ఏర్పడుతాయి జాగ్రత్త పడాలి శుభ కార్య ప్రస్తావనలుండగలవు స్త్రీలకు నూతనాంశాలు గ్రహించుటకు అప్రయత్న ధన లబ్ధికి అవకాశం గల వారం

★ **తుల :** రాక రాక లాభదాయకమైన వ్యవహారం చేజిక్కుతుంది మీ ప్రతిభకు తగిన పారితోషికం లభిస్తుంది ఆదాయంలో ఒక మెట్టు పైకెక్కనున్నారు స్త్రీలకు విద్యార్జన యందు సదవకాశాలు లభ్యం కాలవు కొందరకు అనుకోకుండా ప్రయాణాలు తటస్థం కాగలవు

★ **వృశ్చికం :** మీకు గల నైజమైన తెలివి తేటలు రాణించే మార్గమున్నది విద్యా విషయమందు పెంపు కనిపించటం కూడా గమనింపదగిన అంశం 'రోడ్డు' ప్రయాణమందు జాగ్రత్త వహించాలి చాల మందికి వ్యాపారమందు అనుకూల్యత చెప్పదగిన అంశం స్త్రీలకు అధికార వృద్ధి, ఆశించిన విధంగా ఉద్యోగానుకూలత చేకూర గలదు

★ **ధనుస్సు :** పది మందిలో పేరు ప్రతిష్ఠలు అభివృద్ధినందగలవు శత్రు వర్గీయులు మిమ్ము లొంచు కోవాలని చేసే ప్రయత్నాలు విఫలం కాగలవు రాశి యందు స్థితుడైన గురు గ్రహానుకూల్యత గలదని గ్రహించాలి స్త్రీలకు అనుకోకుండా ప్రయాణం చేయవలసిన పరిస్థితులుంటాయి వస్తు వాహన సేకరణ యందు అనుకూలత గలదు

★ **మకరం :** మీ వ్యవహార జ్ఞానానికి గాని తెలివి తేటల ప్రదర్శనకు గాని యిదొక పరీక్షా సమయం రాజకీయ రంగాన మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది మీ అధికారం అభివృద్ధి నందగల అదను గల వారం స్త్రీలకు రాజకీయ రంగానుభవం గల వారికి సదవకాశాలు లభ్యం కాగలవు సాహిత్య పరంగా మేలు చేకూరుతుంది

★ **కుంభం :** గమనించండి, నూనెలు నల్లని వస్తు విక్రయ మందు ప్రగతి ఏర్పడనున్నవి వైజ్ఞానిక రంగాన కొందరకు మేలున్నది గృహ నిర్మాణ విషయాన మీ కృషి ఫలించనున్నది స్త్రీలకు అన్ని విధాలా మేలున్నది వైజ్ఞానిక రంగాన మీ ఆశయం ఫలిస్తుంది

★ **మీనం :** వ్యాపారం అనుకూలదాయకం విద్యార్జనా అవకాశాలు చాల మందికి లభ్యం కాగలవు మీ ప్రతిభ రాణించే అవకాశాలు అన్ని రంగాలలో ఏర్పడుతాయి స్త్రీలకు ఉద్యోగ మందు మార్పు గాని, స్థల మార్పు గాని సంభవం

—విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి


వ్యక్తిగతం



ప్రముఖ హిందీ నటుడు ఓంపురి కార్లోవీవరీలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఉత్తమ నటుడిగా అవార్డు గెలుచుకున్నాడు 'అర్ధ సత్య' చిత్రంలో ఆయన పాత్ర పోషణకి ఈ అవార్డు లభించింది ఇది ఆయనకి వచ్చిన తొలి అంతర్జాతీయ అవార్డు కార్లోవీవరీలో నటనకి అవార్డు అందుకున్న భారతీయులలో ఈయన మూడవ వారు గతంలో పృధ్వీ రాజ్‌కపూర్ నర్గీస్‌లు ఈ గౌరవాన్ని అందుకున్నారు



రాక్ సంగీతం వగయిరా పాటి పేరు తెచ్చుకున్న లిండా రోన్‌స్టాట్ వాటిని పాడటం మానుకుని లలిత సంగీతం అనతగినవి పాడి మళ్ళీ పేరు తెచ్చుకుని ఇప్పుడు శాస్త్రీయ సంగీతంలోకి దిగుతోందట ఈమె వయసు 37



అమృతసర్ బంగారు గుడిలో పునర్ నిర్మాణ కార్యక్రమం కార్ సేవకి పూనుకున్న నిహంగ్ అదినేత బాబా సంతాసింగ్ (60) శిరోమణి పంత్ అకాలీ బుధదళ్ అదినేత తమ అనుమతి లేకుండా కార్‌సేవని ప్రారంభించినందుకు శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధిపతులైన అయిదుగురు సిక్కు ప్రధానాచార్యులు తమ సమాజంనించి ఆయనని వెలివేస్తున్నట్లు ప్రకటించారు కానీ బుద్దళ్ ఖల్సాకి చెందిన తమది వారికన్నా అత్యున్నత స్థానం అని ఆ ఉత్తర్వులు తమకి వర్తించవని కార్‌సేవని తాము కొనసాగిస్తామని బాబా సంతా సింగ్ అన్నారు

స్వాతి జల్లు

సీరియల్

రావినూతల సువర్ణ కన్నన్

ఆ రోజు సాయంత్రం ఆలయానికి వెళ్ళి తిరిగి వస్తొంటే బజార్నుంచి వస్తున్న చలపతి కనిపించి పలకరించాడు

ఇద్దరూ మాట్లాడుతూ అడుగులు వేస్తున్నారు

"పావనీ!" హటాత్తుగా పిల్చాడు చలపతి

"ఏమిటి?" అన్నట్టు చూసింది పావని ఆమెకీరోజు చలపతి కొత్తగా కనిపించాడు

"నీతో కొంచెం మాట్లాడాలి! అలా గీతా మందిరం దాకా వెడదామా?" మెల్లగా అంటున్న అతన్ని వింతగా చూసింది పావని "ప్రతి మగాడికీ పుట్టే పైత్యం ఇతగాడిక్కూడా పుట్టిందా?" అనుకుందో క్షణం

"ప్లీజ్! రెండే రెండు నిమిషాలు!" అభ్యర్థించాడతను రెండు క్షణాలు ఆలోచించిన పావని "పదండి!" అంది మందిరం కేసి నడుస్తూ

"థ్యాంక్స్!"

ఇద్దరూ మందిరంలోకి నడిచి ఓ చోట కూర్చున్నారు అక్కడంతా నీట్‌గా నిశ్శబ్దంగా ఉంది

"నా గురించి నీ అభిప్రాయం ఏమిటి?" ఏలాంటి ఉపోద్ఘాతమూ లేకుండానే అన్నాడు చలపతి

తుళ్ళిపడింది పావని

"ఓ మంచి వ్యక్తి!" తేరుకున్న పావని చిన్నగా నవ్వి అంది

"అంతేనా!"

"కాక?"

"మరి. ."

"మరి? .."ఐ లవ్ యూ!" అంటారా?" మళ్ళీ నవ్వింది పావని

అతను చిన్నబుచ్చుకున్నాడు

"నేను సీరియస్‌గా అడుగుతున్నాను!"

"ఓ! కే! .. చెప్పండి! నేనూ సీరియస్‌గానే వింటాను" బుద్ధిగా కూర్చుంది పావని.

(గత సంచిక తరువాయి)

"నిజంగా నిన్ను ప్రేమిస్తున్నాను పావనీ! నిన్ను చూసిన తొలిక్షణం నుంచీ నా హృదయంలో నిల్పుకుని నిన్నారాధిస్తున్నాను"

"అంటే ప్రేమపూజారి అన్నమాట?"

"అదిగో! నీకంతా నవ్వులాటగా వుంది! నా హృదయంలో నీకు తప్ప అన్యులకు చోటు లేదంటే నమ్ముతావా?"

"నమ్మను!" సీరియస్‌గా అయిపోయిందామె ముఖం

"పావనీ!"

"సారీ! చలపతిగారూ! నేను లోకం పోకడ అంతగా తెలియని పసిదాన్నే కావచ్చు!... కానీ . ఓ లెక్చరర్, అన్నింట నేను కలనైనా ఆశించలేనంతటి అధికుడు! ఓ పూట తిండి కూడా నోచుకోక పరాయి పంచన అనాధగా బతుకుతున్న నన్ను ప్రేమించానంటే . నమ్మి మురిసిపోయేంతటి అమాయకురాల్ని మాత్రం కాదు!" గంభీరంగా ఉందామె స్వరం

"నా మాట పూర్తిగా విను!"

"సారీ! ఈ మాట కోసమేనా ఇంత దూరం తీసుకొచ్చారు? పదండి! పోదాం!" పదునుగా వున్నాయామె మాటలు

"పావనీ!" దెబ్బతిన్నట్టు చూశాడు చలపతి

"మనకి వాదం వద్దు చలపతిగారూ!. నేను మాట్లాడేది కేవలం ఈ రోజుల్లోని యువకుల సంగతే!"

"అబ్బో! ఈతరం గురించి అరవై ఏళ్ళ అనుభవం ఉన్నట్టు మాట్లాడుతున్నావే?" అదోలా అన్నాడు.

"అదీ కాలప్రభావమే మరి!" నవ్వింది పావని

"పావనీ! నిజం చెప్పు! నన్ను చూస్తొంటే నీ కన్నె మనసులో ఎలాంటి భావం రాలేదా? ఒక్కసారైనా నా గురించి తియ్యని ఊహ రాలేదా?"

"లేదు!"

"పావనీ!" బిత్తరపోయాడు చలపతి

"సారీ! చలపతి గారూ! నాకు ప్రేమలు, దోమలు, హృదయాలు పారేసుకోవడాలు లాంటి వంటే పరమ అసహ్యం! అన్నీ ఆలోచించి పెద్దలు నిర్ణయించి చేసే పెళ్ళిళ్ళే పదికాలాల పాటు చల్లగా ఉంటాయని నా నమ్మకం! అదే నాకు ఇష్టం!" నిర్మొహమాటంగా అంది పావని

"అంటే ప్రేమ వివాహాలన్నీ సరిగ్గా ఉండవని నీ అభిప్రాయమా?"

"అలా అనను! ఎవరిష్టం వారిది నాకు మాత్రం ఇష్టంలేదన్నాను! అంతే!"

"అయితే నేనా పెద్దలనే సంప్రదిస్తాను" చివ్వున లేచాడు చలపతి

పావని సూటిగా అతని కేసి చూసింది అతను తల వంచుకుని నేల చూపులు చూస్తూ నిల్చున్నాడు

ఇద్దరూ మౌనంగా ఇల్లు చేరుకున్నారు.

ఆ రాత్రి చలపతి నోట విషయం విన్న ముకుందంగారు ముందు తెల్లబోయి ఆపై ఎగిరి గంతేసినంత పని చేశారు పావని అదృష్టానికి మురిసి పోయారు

"పెళ్ళి పేరిట ఉన్నదీ, మన్నదీ ఖర్చుపెట్టి ఆపై నానాతిప్పలూ పడుతూ బతికే వారంటే తనకి సదభిప్రాయం లేదనీ ఏ ఆలయంలోనో, లేక రిజిస్ట్రాఫీసులోనో ఆ పెళ్ళి అయిందనిపిస్తే మంచిది" అన్న చలపతి కేసి మొదటిసారిగా కృతజ్ఞతగా చూసింది పావని

"నిజంగా లోకంలో ఇలాంటి వారు ఎంత

జరిగిన కథ—3 : కొన్ని వ్యాపార సంస్థలకు యజమానురాలయిన మాధవికి మేనకోడలు వాసంతి వాసంతి, ప్రతాప్‌ల ప్రేమ ఉదంతం తెలుసుకొన్న మాధవి ప్రతాప్‌ను తమ ఇంటికి తీసుకొనిరమ్మని వాసంతితో చెపుతుంది. ప్రతాప్‌ను చూసిన మాధవి తన మేనకోడలి సెలక్షను బాగుందని మనస్సులోనే మెచ్చుకొంటుంది. ప్రతాప్ అన్న రాజారావని తెలుసుకొని, ఈ పెళ్ళి జరగదని వాసంతితో చెపుతుంది తను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్లు వాసంతితో చెపుతుంది మాధవి. ప్రతాప్, వాసంతిలు తమ పట్టుదలలు వదలకపోవడంతో వారి పెళ్ళికి అంగీకరిస్తుంది మాధవి. వాసంతి తన మేనత్త పెళ్ళి చేసుకోబోతున్నట్లు చెప్పిన మరుక్షణం నుంచి ప్రతాప్ కనుపించడం మానేస్తాడు ప్రతాప్ ఇంటికి వెళ్లిన వాసంతి అవమానాల పాలవుతుంది వీటికంతా కారణం మాధవే అని ఆమెను నిందిస్తుంది వాసంతికి పరంధామయ్యగారు ఒక కథను చెప్పటం ప్రారంభిస్తారు

మంది ఉంటారు ? '' అనుకున్నారు ముకుందం గారు

తండ్రికి కట్నం మీద బాగా ఆశ అనీ, అందుకే పెద్ద కట్నంతో ఓ సంబంధం తన కిష్టం లేకుండానే స్థిరపరచాలని చూస్తున్నాడనీ ఈలోగా పావని మెళ్ళో మూడుముళ్లా వేసేస్తే ఆ తరువాత ఆయనే దిగివస్తారనీ అన్న చలపతి మాటలకి కాస్త ఆలోచనలో పడ్డారు

ఎంతయినా పెద్దలను సంప్రదించకుండా ఇలా రహస్యంగా పెళ్ళి చెయ్యడం సభ్యత కాదంటున్న ఆయన్ని మరి మాట్లాడనీలేదు చలపతి

''మీకెందుకు ఆ తరువాత నాన్నని వప్పించే పూచీ నాది! అంతగా కాదంటే అమ్మని తీసుకొస్తాను! కానీ నేను ప్రేమించిన పావనిని మాత్రం వదులుకోను!'' అంటూ మూడు రోజుల్లో లగ్నం పెట్టించేశాడు.

కబురెలా అందిందో గానీ ఆ మర్నాటికే అతని తల్లి వచ్చేసింది హడావిడి పడుతూ పావనిని చూసి మురిసిపోతున్న ఆవిణ్ణి చూశాక తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు ముకుందంగారు, భార్య

''కళ్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదం టారు! ఇదే కాబోలు!'' అనుకున్నారంతా

ఆ రాత్రి తియ్యని కలలు కంటూ పడుకున్న పావని తృళ్ళిపడి లేచింది. తన మంచం దగ్గర ఎవరో ఓ వ్యక్తి తచ్చాడుతున్నట్టు గమనించిన ఆమె వెన్నులోంచి ఒణుకు వచ్చేసింది

గట్టిగా అరవాలనుకున్న ఆమె ప్రయత్నం ప్రయత్నంగానే ఉండిపోయింది ఆమె నోట భయంతో శబ్దం రావడం లేదు

అతను ప్రెసిడెంట్‌గారి బావమరిదిలా గుర్తించిన పావని అప్రయత్నంగా ''ఎవరు?'' గట్టిగా అరిచింది

''ష్! అరవకు! నేను! ప్లీజ్! పావనీ'' బ్రతిమాలుతున్న అతని మాటలు ఆమెకి వినిపించడం మానేశాయి ఆమెకి ఆనాటి సంఘటనే గుర్తొస్తోంది ఒళ్ళంతా ముచ్చె మటలు పోసేస్తున్నాయి

''వద్దు! వద్దు! నన్ను ముట్టుకో వద్దు!'' అంటూనే అతను సమీపించగానే కెవ్వున భయంకరంగా అరిచింది

ఆమె అరుపుకి భయపడిన అతను ఒక్క అంగలో ఆమెని సమీపించి మంచంమీద కూలబడి చటుక్కున ఆమె నోరు మూసేశాడు.

పావని ''ఎవరు ?'' అన్న ప్రశ్న, వెంటనే భయంకరమైన అరుపు విన్న ఇంటిల్లపాదీ కంగారుగా లేచారు

వీధిలో పడుకున్న ముకుందంగారూ, వంటింట్లో పడుకున్న దుర్గమ్మ, పక్కగదిలో పడుకున్న చలపతీ, అతని తల్లీ బిలబిల్లాడుతూ పావని గదిలో చొరబడ్డారు

ఎవరో స్విచ్ వెయ్యగానే మంచం మీద కనిపించిన దృశ్యం చూసి కొయ్యబారి పోయా రంతా



స్వాతి జల్లు

మంచం మీద దిగ్భ్రాంతిగా పావనిని పొదివి పట్టుకున్న రఘు, బలమైన అతని చెయ్యి నోరు నొక్కుతుంటే భీతహరిణిలా ఒణికిపోతున్న పావని కనిపించి అందరిలోనూ ఆవేశం పెల్లుబికింది

ఇంతమంది వచ్చినా ఆ పిల్ల నోటిమీది నుంచి చెయ్యి తియ్యాలనే జ్ఞానమైనాలేని రఘు మరింత కొయ్యబారిపోయాడు

''ఛ! ఛ! వెధవ జన్మ! ఇంట్లో చెల్లెల్లా తిరిగిన పిల్లమీద నయం! కాస్తుంటే ఎంత ఘోరం జరిగిపోయేది?'' బుగ్గలు నొక్కుకుంటూ తమ భాగంలోనికెళ్ళిపోయింది చలపతి తల్లి

రఘుకేసి ఓసారి అసహ్యంగా చూసి తల్లి ననుసరించాడు చలపతి

తేరుకున్న పావని ఒక్క ఉదుటున లేచి దుర్గమ్మని కౌగలించుకుని భోరుమంది

ముకుందంగారి కళ్ళు నిప్పులు వర్షించాయి మెల్లగా గదిలోని తలుపు మూసేశారు

అంతే! కొడుకుని గొడ్డును బాదినట్టు బాదేశారు ''నాన్నా! నా మాట కాస్త విన్నాన్నా!'' అన్న అతని మాటలు గాల్లో కలిసిపోయాయి

''పాపిష్టి వాడా! నా కడుపున చెడ బుట్టావురా! ఇంట్లో తిరిగే పసిపిల్లపై బడేంత కామాంధుడివైపోతే ఏ మొరక వీధికో తగలడరా! అంతేకానీ ఏ దేవతలు కరుణించో కష్టాలు తప్ప మరొకటి చవిమాడని అమాయకురాలికి బంగారం లాంటి సంబంధం వచ్చి పెళ్ళి స్థిరపడితే వచ్చిన ఆ పిల్ల జీవితంలో నిప్పులు చెరుగుతావా?'' ఆయనకి మాట తడబడుతోంది

''నాన్నా!''

''నోర్ముయ్యి! నీకు తండ్రినైనందుకు సిగ్గు పడుతున్నానా! ఇలాంటి బ్రతుకు బ్రతికే కన్నా ఎందులోనన్నా పడి చావు! నువ్వుల, నీళ్ళు వదిలేసి ఊరుకుంటాను!'' ప్రళయకాల రుద్రుడిలా విలయతాండవం చేస్తున్న తండ్రికి ఎలాంటి సమాధానం చెప్పలేని రఘు శరీరాన్ని తండ్రికి అప్పజెప్పి నిలువుగుడ్లేసుకుని అలా చూస్తూండిపోయాడు

''మీకేమైనా పిచ్చిపట్టిందా? వాణ్ణి చంపిగానీ వదల్రా ఏం?'' అన్న భార్య అరుపులు, ''రఘుని కొట్టద్దు మామయ్యా! దయచేసి అతన్ని విడిచిపెట్టు మామయ్యా!'' అంటూ తలుపుకేసి తలబాదుకుని ఏడుస్తున్న పావని వేడికోలు మాటలుగానీ ఆయన్ని ఆపలేకపోయాయి

కొట్టి కొట్టి చేతులు నొప్పెట్టి చేతిలోని బెత్తం విరిచిపడేసి ''ధూ! వెధవ జన్మ! రేపు నీ ముఖం చూపించకు!'' అనేసి విసురుగా తలుపులు తీసుకుని రామాలయంకేసి వెళ్ళిపోయారు ముకుందంగారు

''నాయనా! చంపేశారుగదరా! అయినా ఇలాంటి పాడుపనికెందుకు తలబడ్డావురా తండ్రీ!'' ఒళ్ళంతా వాతలు తేలినా రాయిలా కూర్చుండిపోయిన కొడుకుని పట్టుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది దుర్గమ్మ

* * *

భారంగా తెల్లవారింది

కొడుకు మంచం పక్కన చెంగు పరుచుకు పడుకున్న దుర్గమ్మ కెవ్వుమంది

''ఏమైందత్తా?'' కంగారుగా వచ్చిన పావనికూడా తెల్లబోయింది మంచంమీద రఘు లేదు.

''అమ్మో! పావనీ! మన రఘు!'' ఆమెకి దుఃఖం ఆగడంలేదు

''ఛ! నువ్వేం కంగారు పడకత్తా! మనసు బావుండక మామయ్యలాగే తనూ అలా బయటికెళ్ళివుంటాడు!'' అంది నమ్మకంగా

కానీ ఆ పిల్లకీ కంగారుగానే ఉంది ''అసలే రఘు చాలా అభిమానస్తుడు. ఏనాడూ గట్టిగా మందలించి ఎరగని మామయ్య రఘుని ఏదో పూనినట్టు ముందు, వెనకా చూడకుండా బాదేశాడు! తాత్కాలికావేశంతో అతనేదో తొందరపడితే మందలించి ఊరుకోవాలిగానీ చెట్టంత మనిషిని ఇలా బాదేస్తే? ఛీ! ఛీ! ఇదంతా నా వల్లే జరిగింది! ఒకవేళ అభిమానధనుడైన రఘు ఏదైనా అఘాయిత్యానికి? అమ్మో!'' ఆమె గుండె క్షణం ఆగింది

క్షణాలమీద ఈ వార్త ఊరంతా వ్యాపించింది తోటలు, దొడ్లు, నూతులు, గోతులు, చెరువులు, కాలువలూ అన్నీ గాలించారు రఘు జాడలేదు

ముకుందంగారి ఆవేశం పూర్తిగా జారిపోయి దాని స్థానంలో దుఃఖం, ఆదుర్దా చోటు చేసుకున్నాయి

మరో రోజు గడిచింది రఘు కనిపించలేదు బంధువులందరికీ టెలిగ్రాంలు వెళ్ళి అతను రాలేదంటూ తిరుగు టెలిగ్రాంలు కూడా వచ్చాయి

ముకుందంగారింటి సభ్యులు జీవచ్ఛవాల్లా మిగిలారు

* * *

''పావనీ!'' మెల్లగా పిల్చాడు చలపతి.

పావని ఎర్రబారిన కళ్ళతో ఓసారి అతనికేసి చూసి తలదించుకుంది

''సారీ! రఘు ఇలా చేస్తాడనుకోలేదు!'' జాలిగా అన్నాడు.

పావని మాట్లాడలేదు

''మన పెళ్ళి ''

చివ్వున తల ఎత్తింది పావని

''మన పెళ్ళి కాగానే నేనే వెళ్ళి ఎలాగైనా వెతికి అతన్ని తీసుకొస్తాను!'' అనునయంగా అన్నాడు చలపతి

ఆశతో ఆమె కళ్ళు మెరిశాయి.


''ప్లీజ్! మీరెళ్ళి పేపర్లో ప్రకటించో, రేడియోలో చెప్పించో రఘుని తీసుకురండి! అతనంటే అందరికీ ఇష్టమనీ, అతను చేసిన ఈ చిన్న తప్పుని మనసులోంచి ఏనాడో తీసేశామని బుజ్జగించి తీసుకురండి! నా మూలంగా ఉన్న ఒక్క కొడుకునీ దూరం చేసుకుని వంటరిగా జీవితాంతం బ్రతికే ఆ దంపతుల్ని చూసి భరించే శక్తి నాకు లేదు!'' రెండు చేతుల్లోనూ ముఖాన్ని ఉంచుకొని భోరుమంది పావని.

''అలాగే! మన పెళ్ళి కాగానే ''

చిరాగ్గా చూసింది పావని

''పెళ్ళి! పెళ్ళి! పెళ్ళి! పెళ్ళెక్కడికి పోతుంది. మనం ఎక్కడికి పోతాం? ముందు

ఇటీవల అమలాపురంలో జరిగిన కోనసీమ సైన్సు పరిషత్తు నాల్గవ మహాసభలో పరిషత్ ఆశయాలను చదువుతున్న కోశాధికారి శ్రీ మద్దూరి సోమసుందరం, శ్రీ చల్లా మృత్యుంజయశాస్త్రి, సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ, ఉప విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ రవికుమార్ గార్లని చిత్రంలో కూడవచ్చు



రఘు కనిపించాలి! ఆ తరువాతే పెళ్ళి!'' కఠినంగా అంది

''అంటే పెళ్ళికి అట్టే వ్యవధి లేదు గదా అని ''

''అంటే ఎల్లుండి మనం పెళ్ళి చేసుకోబోతున్నామా ?'' అదోలా అడిగింది పావని

''మరి అనుకున్నాంగా మళ్ళీ నాన్నగారు . .''

''ఇదిగో చూడండి! నా ఆత్మీయులు పుట్టెడు దుఃఖంలో మునిగివున్నారు అదీ నా మూలానే! అలాంటి వార్ని'' మీ మానాన మీరు చావండి! అని నేను పెళ్ళిపీట • ఎక్కి కూర్చో లేను! ఒకవేళ అలా కూర్చున్నా లోకం, భగవంతుడు కూడా హర్షించరు

ఇలా అన్నందుకు వెరీ వెరీ సారీ! మీ నాన్న గారు కాదు కూడదంటే మీరా గొప్పింటి పిల్లనే చేసుకోవచ్చు!'' స్థిరంగా ఉన్నాయామె మాటలు.

చలపతి మొహం పాలిపోయింది

''ఛ! ఏమిటి పావనీ! నీ పిచ్చిమాటలు? నువ్వు పెళ్ళి మానేస్తే రఘు దొరుకుతాడా? అనుకొన్నట్టు నీ పెళ్ళి జరిగిపోనీ! వాడివాళ కాకపోతే రేపొస్తాడు'' అజ్ఞలా ఉంది ముకుందంగారి మాటలు

''మామయ్యా!'' బాధగా చూసింది పావని

''నీ భాధ నాకు తెలుసమ్మా! కాని దానికి పరిష్కారమార్గం మాత్రం ఇది కాదు! అతనేం వీధులు కట్టి విస్తళ్ళెయ్యమని కోరడం లేదు! క్లుప్తంగా పెళ్ళి! నా మాట విని అతని మనసు నొప్పించకుండా అనుకున్న ముహూర్తానికి పెళ్ళికి సిద్ధంగా వుండు!'' అనేసి చరచరా వెళ్ళిపోయాడాయన

పావని చలపతికేసి చూసింది

''సారీ!'' మెల్లగా అన్నాడతను

''ఫరవాలేదు! నేనే తొందరపడ్డాను! ఏమనుకోకండి! ఎల్లుండి మన పెళ్ళి జరుగుతుంది!'' మెల్లగా అంది పావని

అతను పెద్ద బరువు దించుకున్నట్టు ఫీలయి ఆమెకి ధ్యాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు

విషయం విన్న పావని స్నేహితురాలు కల్పన వచ్చి పరామర్శించింది ఆ పిల్లది పక్కనే ఉన్న మరో పల్లె ఇద్దరూ క్లాస్‌మేట్సు! ఆ పిల్లకి ముకుందం గారింట్లో బాగా చనువుంది

ఆ సాయంత్రందాకా ఉండి మర్నాడు పావనిని పెళ్ళికూతుర్ని చేసే కైముకల్లా వస్తానని వెళ్ళిపోయింది

పావని ముఖంలోని నీలి నీడలు చూసిన చలపతి జాలిగా ఓదార్చాడామెను

''మీలాంటి భర్త లభించడం నిజంగా నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతం!'' కృతజ్ఞతగా అంది పావని.

చిన్నగా నవ్వాడు చలపతి

''పెళ్ళయ్యాక మా రఘుని వెతికించాలి!'' ఎన్నాళ్ళో కాపురం చేసిన ఆరిందాలా అంది

''ష్యూర్! ..'' ముభావంగా ఉండే పావని ఫ్రీగా మాట్లాడేసరికి ఏనుగు ఎక్కినంత సంతోషం కలింది అతనికి

ముకుందరావుగారికి మాత్రం ఈ రోజు పావని ప్రవర్తన వింతగా తోచింది అడిగినవారికి అడగనివారికీ చలపతి పెద్ద మనసుని వర్ణించి మరీ చెప్తోంది పదేపదే అతని భాగంలోకెళ్ళి చలపతితోనూ, అతని తల్లితోనూ తెగ కబుర్లు చెప్తోంది.

పూర్వం మాటెలా వున్నా ఎల్లుండి పెళ్ళి పెట్టుకుని సిగ్గులేకుండా అలా ప్రవర్తిస్తున్న పావనిని చూస్తే చిరాగ్గా కూడా వుంది దుర్గమ్మకి.

మర్నాడు మనసులో ఏడుస్తూనే పైకి నవ్వుతూ పావనిని పెళ్ళికూతుర్ని చేసింది

చలపతి, తల్లి, కాక మరో ఒకరిద్దరు బంధువులు వస్తే వార్ని కూడా ఆ రోజు భోజనానికి పిల్చింది

ఇంటినిండా పేరంటాలు!

పెళ్ళికూతురి అలంకరణలో అపరంజి బొమ్మలా మెరిసి పోతోంది పావని పదే పదే కళ్ళు స్నేహితురాలికోసం వీధికేసిచూస్తున్నాయి

పావన్ని కుర్చీలో కూర్చోపెట్టారు అమ్మలక్కల సరసోక్తులకి చెంపలు కెంపులు కాగా హాల్లోనే ఓ మూల పెళ్ళికొడుకు వేషంలో పావనినే ఓరగా చూస్తున్న చలపతి చూపులకు తల మరీ వంగిపోయింది

''హాయ్! పావనీ! గుడ్ న్యూస్!'' వస్తూనే అరిచింది కల్పన

''ఏమిటే ?'' కంగారుగా లేచింది పావని

అంతా ఆ పిల్లకేసి కుతూహలంగా చూస్తున్నారు

''నాకు నాకు లాట్రీలో పది లక్షలు! ఫస్ట్ ప్రైజ్! ఫస్ట్ ప్రైజ్ వచ్చిందే! '' స్నేహితురాల్ని గిరగిర తిప్పేస్తూ అంది కల్పన

''ఆఁ నిజం ?'' ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవైనాయి పావనికి

అమ్మలక్కలు విస్తుపోయారు

''నిజం! నీతోడు! నేనీ రోజునుంచీ లక్షాధికారిని!'' గర్వంగా అంది కల్పన ఆమె కళ్ళలో అప్పుడే అహంకారం తొంగిచూస్తోంది


చివాల్న లేచాడు చలపతి

''అదృష్టవంతురాలివే!'' అదోలా నిట్టూర్చింది పావని ఆమె కళ్ళల్లో కదిలిన ఈర్ష్యని గమనించిన కల్పన, ''ఛ! కేవలం పేరు నాది!... నీ చేతో్తనే కొన్నావ్ కాబట్టి అది నన్ను వరించింది నీకో మంచి కంచిపట్టు చీర బహూకరించబోతున్నాను! ఆఁ నా మాట విని ఈసారి నువ్వుకూడా ఓ టికెట్ కొను! రోజులు బావుంటే మరో పది లక్షలు నీకూ వస్తాయి!'' ఉత్సాహంగా ఏదేదో వాగేస్తోంది

''ఏమిటి ?'' ఆతృతగా అడిగాడు చలపతి

''సారీ! మీకు విషయం తెలియదు కదూ! ఆమధ్య దీనికో కలొచ్చిందట, నాచేత ఓ లాట్రీ టికెట్ కొనిపించినట్టు, దానికే పది లక్షలు ఫస్ట్ ప్రైజ్ వచ్చినట్టు!

ఇంకేముంది ఓ రెండు రూపాయిలు నా చేతికిచ్చి టికెట్ తెస్తావా, ఛస్తావా అని కూర్చుంది! ఏం చెయ్యను! అసలే మొండి మనిషి!. చేసేదిలేక దాన్ని తిట్టుకుంటూ అదే మన గాంధీ లేడూ అతని దగ్గరికెళ్ళి ఓ టికెట్ ఇమ్మన్నాను అతను ముందు తెల్లబోయి తరువాత మురిసిపోయి ''ఇదిగో పావనమ్మా! ఏనాడూ వీటిజోలికి రాని నువ్వు వచ్చి స్వయంగా టికెట్ కొన్నావ్ కాబట్టి నీదే లక్కీ ఛాన్స్!'' అనేసి ఓ టికెట్ నా చేతిలో పెట్టాడు'' వివరించింది పావని



చలపతి అందమైన ముఖం కుండపెంకులా వికృతంగా తయారైంది

''ఇదో ! కల్పనా ! రేపుదయం ఆరింటికే మా పెళ్ళి ! తెలుసుగా !. . అందుకే ఇంక నువ్వు వెళ్ళడానికి వీల్లేదు!'' అని ''మీరూ చెప్పండి చలపతిగారూ ! దీనికప్పుడే ఇలాధికారి పోజు వచ్చేసింది !'' కల్పన చెవ్వు మెలిపెడుతూ నవ్వుతూ అంది పావని

అతను నవ్వలేదు ! జవాబు చెప్పలేదు ! ఎవరో తరుముతున్నట్టు ఆ పెళ్లి అలంకరణ తోనే వీధిలో కెళ్ళిపోయాడు.

అతని ప్రవర్తనకి అంతా విస్తుపోయారు

* * *

చలపతి తల్లి హటాత్తుగా పెట్టె వుచ్చుకుని బండెక్కుతుంటె విస్తుపోయిన దుర్గమ్మ ''అదేమిటి వదినగారూ ! ఉదయం పెళ్లి పెట్టుకుని ఇప్పుడీ ప్రయాణ మేమిటి అన్న గారెలాగూ రాలేదు ! '' అంది

''అదంతా మా వాణ్ణడగండి ! '' అనేసి వెళ్లిపోయిందావిడ.

మకుందం గారి కాళ్లూచేతులూ ఆడలేదు

''ఎవరైనా చలపతిని గానీ, అతని తల్లిని గానీ అవమానించేలా ప్రవర్తించారా ?'' భార్యనీ, పావన్నీ అడిగారు

''రామ ! రామ !'' అనేశారిద్దరూ.

గబగబా కండువా బుజాన వేసుకుని చలపతి కోసం వెదుతున్న ముకుందంగారికి గుమ్మంలోనే ఎదురైనాడతను

''ఏమైంది నాయనా ? హ రా త్తు గా అమ్మగారు వెళ్లిపోయారు '' అన్నారు.

చలపతి ఆయన కెలాంటి సమాధానం ఇవ్వకుండానే గదిలోకెళ్లి సామాన్లు, బట్టలు సర్దడం మొదలు పెట్టాడు

''ఎక్కడికి ప్రయాణం ? '' అతనితో పాటు గదిలోకొచ్చిన ముకుందంగారు వింతగా చూస్తూ అన్నారు

''మా వూరు ! నాన్నగారు అర్జంటుగా రమ్మని వైరిచ్చారు '' ముభావంగా అన్నాడు చలపతి

''అయ్యో ! అదెలా ? ఉదయమే పెళ్లి ! అందర్నీ పిల్చుకున్నాం కూడ ! '' ఆయన స్వరం ఖంగారుగా ఉంది

''ఏం చెయ్యమంటారు ? ఈ పెళ్లి కోసం నాన్నగారి మాట కాదనలేను ''

''అంటే ?'' విస్తుపోయాడాయన

''అంటే ఏముంది ? రేపు పెళ్లి జరగదు '' త్రుళ్లిపడ్డారు ముకుందంగారు

''ఇది న్యాయమేనా బాబూ ! ఇప్పుడు వద్దంటున్నా కాదూ కూడదని ఈ ముహూర్తం పెట్టించి, తీరా ముహూర్తం టైముకి వెళ్లిపోతే దాని బ్రతుకేంగాను ?''

''మీ రు ం డ ం డి బాబాయి ! పాపం !

స్వాతి జల్లు

అతనెంత అర్జంట్ పని మీద వెళ్లాలో ! ఇంతోటి లగ్నం మరి రెండు మూడు రోజుల తరువాత ఉండపోదు, అప్పటికి ఆయన పని చూసుకుని వచ్చేస్తారు. అవునా చలపతి గారూ'' అంది కల్పన కల్పించుకుని

''సారీ ! నేనిప్పుడేం చెప్పలేను.''

''అంటే ? ''

''మీరు పావనికి మరో సంబంధం చూసుకోవచ్చు.'' అనేసి తన పనిలో నిమగ్నుడై పోయాడు చలపతి

కొయ్యబారిపోయారు ముకుందంగారు

''బాబూ !'' అన్నారు మరో మాట రాక

''నన్ను అ న్యా య ం చెయ్యకండి ! మిమ్మల్నే దైవంగా చూసుకుంటున్నాను ! మాలో ఏదైనా లోపం వుంటే చెప్పండి ! దిద్దుకుంటాము ! తప్పుంటే మందలించండి అంతేగానీ . నన్ను వదిలి మాత్రం పోకండి !'' దీనంగా ఏడుస్తూ కూలబడిపోయింది పావని ఆమెకి బ్రతుకంతా శూన్యంగా తోచింది

''ఆయనకి ఇ ష్ట ం లే దే మో '' అనుమానంగా పావనికేసి చూస్తూ అంది కల్పన

''ఛ ! ఆయన కిష్టంలేదా ? ఎంత మాటన్నావే కల్పనా ? నన్నాయన ప్రాణ ప్రదంగా ప్రేమించారే ! నన్ను తప్ప మరో యువతిని కల్లో కూడా తలంచని పురుషోత్తముడే ఆయన ! కన్నతండ్రి మాట, కట్టుకానుకల్ని తృణప్రాయంగా భావించి, అనాథనైన నన్ను ఉద్ధరించడానికొచ్చిన ఉదార పురుషుడే !'' అంత బాధలోనూ తన్మయత్వంగా అంది పావని

ఈ గోడవకి ఇంటెనిండా జనం చేరారు

''ఏమిటయ్యా ! కారణం చెప్పకుండా ఉడాయిస్తానంటే ఎవరూరుకుంటారు? ముందు విషయంచెప్పు !'' కస్సుకున్నాడు ఓ ముసలాయన.

''వార్నేమీ అనకండి బాబాయి ! వారి మనసుకెంత బాధకలక్కపోతే ఇలాంటి నిర్ణయం తీసుకుంటారు ?'' బాధగా అంది పావని ఆమెకి దంతా కలలా ఉంది

చలపతికి ముళ్ళమీదున్నట్టుంది

''బాబాయి ! మీరు తొందర పడుతున్నారు చలపతిగారి గురించి నాకు బాగా తెలుసు ! ఆయనకి కాలేజీలోకూడా మంచి పేరుంది ! ఇంత దాకా వచ్చినదాన్ని ఇప్పుడు కాదంటున్నారంటే ఏదో పెద్ద కారణమే ఉండచ్చు !'' జాలిగా చూస్తూ అంది కల్పన

''కల్పనా !'' బిత రబోయాడు ముకుందం గారు

''అవును ! అతను కేవలం అద్దెకుంటున్నారు దీనికీ మధ్య వైరివేషాలెక్కువై పోయాయ్ ! మీరు గమనించారో లేదో గంట ముస్తాబు చెయ్యందే వీధి గడపలోక్కూడా వెళ్ళడంలేదు ఆయినా మన స్థితి ననుసరించి నడవాలిగానీ ఎంత ఆశవుంటే మాత్రం అందని దానికోసం అర్రులు జాస్తే ఫలితం వుండదు సరిగదా, కాలో చెయ్యో విరుగుతుంది'' ఈర్ష్యగా పావనికేసి చూస్తూ అంది కల్పన

''ఛ ! ఏం వాగుడే అది ? నీకు మతి పోయిందా ?'' అరిచింది అప్పటిదాకా కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న పావని

''కల్పనా ! '' కోపంతో మీదికెళ్ళారు ముకుందంగారు

''మీరుండండి మామయ్యా ! '' అని ఆయన్ని వెనక్కి నెట్టేసి ''మీరైనా నిజం చెప్పండి ! మీరు నన్ను ప్రేమించలేదూ? ఆరాధిస్తున్నానని గీతామందిరంలో చెప్పలేదూ ?'' చలపతి చేతులు పట్టుకోబోయింది పావని

అతను దూరంగా జరిగి, ''సారీ పావనీ! నేనుగా నీ దగ్గరికి రాలేదు ! అసలు ఆ ఉద్దేశమే నాకు లేదు ! నువ్వు బ్రతిమాలితే ఎటూ తేల్చుకోలేక గంగిరెద్దులా తల ఊపేశాను ! నీ తెలివి తేటలతో నంగనాచిలా మీ మామయ్యతో మాట్లాడించావ్ ! క్షణాల మీద ముహూర్తాలు పెట్టించావ్ ! అలా చెయ్యక పోతే చచ్చిపోతానని బెదిరించి నాచేత అలా పలికించావ్ !

కానీ నా తొందరపాటు నాకు తెలిసింది! నువ్వేమైపోతావో నాకనసరం ! '' ధయిర్యంగా చెప్పాడు చలపతి

''హియర్ ! హియర్ ! '' అభినందిస్తూ చప్పట్లు కొట్టింది కల్పన ప్రతిమల్లా నిల్చుండిపోయారంతా

పావని తెల్లపోలేదు ! ఏడ్చి గొడవ చెయ్యలేదు ! నవ్వింది !.. పకపక నవ్వింది ! పడిపడి నవ్వింది ! కళ్ళలో నీరొచ్చేదాకా, డొక్కలో పోటొచ్చేదాకా నవ్వింది !

ఆమె నవ్వు చూసిన వారంతా మరీ తెల్లబోయారు ''మతి చెలించినట్టుంది ! పాపం !'' అనుకున్నారు

''పావనీ! '' కంగారుగా ముందుకొస్తున్న ముకుందంగార్ని ఆగమని సైగచేసి నవ్వు ఆపుకోలేక కడుపు చేత్తో పట్టుకుని కూలబడిపోయింది

''పావనీ ! ఏమైందమ్మా ?'' దుర్గమ్మ ఏడుస్తూ ముందుకొచ్చింది

''నాకేం కాలేదత్తా ! పాపం ! చలపతి గారు'' మళ్ళీ నవ్వింది పావని

ఆమె నవ్వుకు వెన్ను జలదరించింది చలపతికి, అయోమయంగా చూశాడామెకేసి

''ఏమిట్రా ఇదంతా?'' చిరాగ్గా చూశారు ముకుందంగారు ఇది ఓ ఆటలా తోచిందాయనకి

''నేను చెప్తాను వినండి మామయ్యా ! ఆరోజు నేను ఎక్కడికో వెళ్ళి వస్తుంటే ఓ రెండు రూపాయల నోటు దొరికింది ''ఎవరు పారేసుకున్నారో పాపం!'' అనుకుంటూ పరిసరాలు చూశాను ఎవరూ లేరు ! వెంటనే దాన్ని చేతిలోని పుస్తకంలో పెట బోతూండగా



ఈ ఏర్‌కండిషనర్‌నకు ఎలెక్ట్రిసిటీ అక్కరలేదు, భరించు ఖర్చులు చాలా తక్కువ, కంటికి కనబడదు, చూచుటకు హుందాగా వుంటుంది.

కాయర్: (కొబ్బరి పీచు)

ప్రజలు యీ దినములలో దీనిని అద్భుతమైన క్రొత్త విధములైన ఉపయోగములకు వాడుచున్నారు. "ఏర్ కండిషనర్", యిలాంటి వానిలో మచ్చునకొకటి. కాయర్ (కొబ్బరి పీచు) ఉష్ణము నుండియు శబ్దము నుండియు కాపాడగల ఉత్తమమైన సాధనం, అంటే యిది మిమ్ము వేసవియందు చల్లగాను, చలికాలమునందు వెచ్చగాను వుంచుతుంది. శబ్దమును దూరం చేస్తుంది. కాయర్ (కొబ్బరి పీచు) తివాసీలు, గోడ చాపలు, ఫాల్స్ సీలింగులు, మీకు స్వాభావికమైన ఏర్‌కండిషనర్లుగా అనుకోవచ్చు.

మీరు ఆధారపడదగిన సుఖము:

రబ్బరుతో కలిసిన కాయర్ (కొబ్బరి పీచు) ఫోమ్ మేట్రెస్ యిచ్చునంతటి సుఖము నిచ్చును. ఇంతేగాక అనేక విధాల ఆరోగ్యకరమైనది. మీ వెన్నుకు ఆధార మిచ్చుటకై యిది కొంచెం గట్టిగా వుంటుంది.

ఇందులో గాలి సులభంగా "యిటునటు" వస్తుంది. ఎక్కువ వెచ్చదనముగాని యెక్కువ చల్లదనముగాని పొందదు. ప్రపంచమంతటాగల యెముకల నిపుణులు మరియు డాక్టర్లు ఫోమ్‌న కంటే రబ్బరు కలిసిన కాయర్ (కొబ్బరి పీచు) నే యెన్నుకొంటారు.

మీరుకూడా రబ్బరు కలిసిన కాయర్ (కొబ్బరి పీచు)ను మీ ఇంటియందు, కారునందు ఆఫీసు నందు వాడుకొనవచ్చు.

20వ శతాబ్దంలో కాయర్ (కొబ్బరి పీచు)

కొంతకాలంగానే శబ్దం దూరంగా వుంచుటలో పరిమితమైన ఖరీదుగల ఉత్తమమైన సాధనంగా ప్రపంచమంతటా ప్రత్యేక అభిమానమును పొందింద. ఇది ఏర్‌కండిషనర్లలో ఏర్ ఫిల్టరుగా కూడా వుపయోగింపబడుచున్నది.

ఇక యిప్పుడు కాయర్ (కొబ్బరి పీచు)ను అనేక విధములైన క్రొత్త పద్ధతులలో ఉపయోగించుటకై కాయర్ బోర్డ్ పరిశోధనలు చేస్తున్నారు,

నూనెకు లేక నీటికి ఫిల్టరుగాను,

బొగ్గు గనులందు మరియు గొట్టపు బావులందు ఉపయోగించుటకు.

కొబ్బరిచెట్టు, మానవునికి ప్రకృతి ప్రసాదించిన బహుమతులలో యెంతో చక్కనిదిగా వేరుగాంచింది. అత్యుత్తమైన సరిక్రొత్త అవధులు అందుకొన మానవుడు అభివృద్ధి చెందుకొలది, వాని నమ్మకమైన పాత మిత్రము కూడా, వానితోనే ముందుకు సాగిపోవుచున్నది.



కాయర్ బోర్డ్

కొచ్చిన్-682 016

కాయర్ – కంటికి హుందాగా కనుపించుటయేకాదు, ఇది మీ కొఱకు పనిచేస్తుంది.

SAA/CB/2102/Tel

ఎక్కణ్ణుంచి ఊడిపడ్డాడో మన లాటరీ టిక్కెట్ల గాంధీ "పావనమ్మా! ఒక్కటంటే ఒక్క టికెట్ కొనమ్మా! నీదే తొలి బోణీ!" అంటూ పట్టుకున్నాడు

"నాకీ లాటరీలంటే అసహ్యం అని నీకు తెలియదా గాంధీ?" అన్నాను! అతను వదల్లేదు "ఎప్పుడూ కొననిదానివి ఈ రోజు కొని చూడు పోతే రెండు రూపాయలు! వస్తే పది లక్షలు!" అంటూ తన ధోరణిలో పాడ్డం మొదలు పెట్టాడు

ఇంక తప్పుకోలేక ఎలాగూ దొరికిన డబ్బే కదా ఇతనైనా తృప్తి పడతాడనుకుని ఓ టికెట్ కొని ఇంటికొచ్చి పెట్టె అడుగున పడేసి దాదాపు దాని సంగతే మర్చిపోయాను

నాకు ఫస్ట్ ప్రైజ్ వచ్చింది ఆ సంగతి నాతో చెప్పాలని గాంధీ పరుగున రాబోతూంటే చలపతిగారు ఆపి విషయం తెలుసుకున్నారు

వెంటనే అతన్ని చాటుకు తీసుకుపోయి ఈ సంగతి ఎవరితోనూ చెప్పొద్దని ఓ వంద కాగితం చేతిలో పెట్టారు

వట్టి తాగుబోతు వెధవైన గాంధీ ఆ నోటుని జేబులో కుక్కేసుకుని ఎవరికీ చెప్పనని ఓ ప్రమాణం చేసేసి ఫుల్‌గా తాగి ఇంటికెళ్ళిపోయాడు

ఆ వెంటనే చలపతిగారు నన్ను గాఢంగా ప్రేమించేశారు! ఆరాధించేశారు! ఏ క్షణానైనా విషయం తెలిసిపోయి నేనెక్కడ వెనుకాడతానో అని మిమ్మల్ని రంగంలోకి దించి, నిమిషంమీద లగ్నం పెట్టించారు, తండ్రికి తెలియదంటూ

నిజంగా నేను మురిసిపోయాను ఆయన కోరి నన్ను చేసుకుంటున్నందుకు

స్వాతి జల్లు

నిన్న ఉదయం గాంధీ తప్పతాగి మన ఇంటి కొస్తున్న కల్పన నాపి మొత్తం వాగేశాట్ట!. అదీ అతనికి తెలుసుగా! ముందు బిత్తరబోయి, మెల్లగా అతన్ని మాటల్లో పెట్టి విషయమంతా లాగి చలపతిగారు నన్నెంత తెలివిగా బుట్టలో పడేశారో కనిపెట్టేసింది

"ఇదిగో కల్పనమ్మా! నువ్ నా కూతుర్లాంటి దానివి గాబట్టి చెప్పాను! నేన్చెప్పినట్టు ఆ చలపతి బాబుకు చెప్పమాకు!" అంటూ హెచ్చరించాడు అతనికి చలపతి ద్వారా ఎంత డబ్బు ముట్టిందీ ఆ మైకంలోనైనా అణాపైసలతో సహా చెప్పాట్ట!

కల్పన విషయమంతా నాకు చెప్పింది నాకు డబ్బు వచ్చిందన్న ఆనందంకన్నా అతనిచేత మోసగింపబడ్డానే అన్న బాధే ఎక్కువ కలిగింది

"పోనీ మానేద్దాం అంటే డబ్బు రాగానే ఓ ఉదార పురుషుణ్ణి కాదన్న అపఖ్యాతి వచ్చి తీరుతుంది! పోనీ పెళ్ళి చేసుకుందామంటే ఇంత ప్లాన్ వేసిన నయవంచకుణ్ణి చేసుకుని అతని ప్లాన్ సక్సెస్ చేసిందాన్నవుతాను!

అందుకే నేనూ, కల్పనా బాగా ఆలోచించి ఎత్తుకు పై ఎత్తుగా ఓ డ్రామావేసి రక్తికట్టించి నలుగురిముందు అతని నీచగుణాన్ని బైటపెట్టాం!

ఇప్పుడు చెప్పండి మామయ్యా అతనెంత ఉదార పురుషుడో! ఆదర్శయువకుడో! అతని ప్రేమ వెనుక ఇంత కుట్ర వుందని ఊహించనైనా ఊహించగలరా?" నిప్పులు కురిపిస్తున్నాయి పావని కళ్ళు

అంతరూ వెల్లబోయారు

చలపతి నిలువుగుడ్లేసుకుని అలా నిల్చుండి పోయాడు.

"మిస్టర్! చలపతి! గాంధీ నాకు చెప్పిన మాట నిజం! నాకు పది లక్షలు వచ్చిన మాట నిజం! కానీ మన ప్రేమా, పెళ్ళీ మాత్రం పచ్చి అబద్ధం!

నీ ప్లాన్ నిన్ననే తెలిసి ఆ టికెట్ సేఫ్టీగా బేంక్ లాకర్‌లో ఉండిపోయింది! ఇంక దాన్ని గురించిగానీ, ఈ అనాథ గురించిగానీ పూర్తిగా మర్చిపోయి పాపం! మీ నాన్నగారు చెప్పిన సంబంధం చేసుకుని శ్రీరామచంద్రుడన్న బిరుదు సంపాయించు!

చిత్రమేమిటంటే పాపం! ఈ డబ్బు గురించి మీ అమ్మా, నాన్నలుకూడా ఈ నాటకంలో పాత్రలు ధరించారు! కానీ నాటకం పూర్తికాకుండానే రసాభాసై తెర పడింది! కావాలంటే నువ్వు మరో కన్నెనుద్ధరించడానికి కంకణం కట్టుకో!" కోపం, అసహ్యం కల్సిన గొంతుతో అంది పావని

శ్రోతలు ప్రతిమల్లా బిగుసుకుపోయారు!

"కానీ – పావనీ! నిన్ను! నేను" ఇంకేదో చెప్పబోయాడు చలపతి


"యూ ఫస్ట్ గెటవుట్!" అరిచింది పావని అంతే! నిమిషాల్లో అతను సర్దుకొన్న సామాన్లన్నీ ఒకటొకటిగా వీధిలోకి చేరుకున్నాయి


అంత బలం ఎక్కణ్ణించి వచ్చిందో అన్నీ విసిరి తర్జని చూపిస్తూ "పో! బ్రతికి పో! ఇంకముందీ పరిసరాల్లో అడుగుపెట్టకు!" అంటూ ఆవేశంగా కూలబడిపోయి జరిగిన అవమానానికి తెచ్చిపెట్టుకున్న నిగ్రహం సడలిపోగా చేతుల్లో ముఖం దాచుకుని భోరుమంది పావని

"ఇంకా దిక్కులు చూస్తావేం? పో! ముందు! నీ చదువు చట్టుబండలు ఎందుకు తగలెయ్యనా? డబ్బుకోసం ఓ కన్నెజీవితంతో ఆడుకుంటావా? దయదల్చి వదలడమేగానీ ఆ గాంధీగాణ్ణి సాక్ష్యంగా తీసుకొచ్చి కేసుపెడితే పెళ్ళిమాటలావున్నా ఉద్యోగం ఊడ్డమేకాదు శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉండి కటకటాలు లెక్కబెట్టాలి!" రుద్రుడే అయ్యారు ముకుందం గారు

చూడవచ్చినవారి అసహ్యమైన చూపులు ముళ్ళలా గుచ్చుకుంటూంటే కాస్తలో తప్పిపోయిన స్వర్గాన్ని తల్చుకుని విలపిస్తూ సిగ్గుపడుతూ నిష్క్రమించి వీధిలోని సామాన్లు కూడదీసుకున్నాడు చలపతి

(ఇంకా ఉంది)





బి. ఎల్. - ముదిగుబ్బ

'గ్లూటావిల్' టానిక్ కోసము మేము అనంతపురం, హైదరాబాద్, బెంగుళూరు మొదలగు చోట్ల విచారించాము కాని దొరక లేదు

★ గ్లూటావిల్ మందు తయారు చేసే వారి అడ్రసు అస్పామిన్ లేబరేటరీస్, 11, మొదటి అంతస్థు, డిప్యూటీ కలెక్టర్స్ కాలనీ, మధురై-625020

డి. పి. ఎల్. - మదనపల్లి

'ఐబ్రోస్' కట్ చేయిస్తే వెంట్రుకలన్నీ ఊడిపోతాయా? ఐబ్రోస్ నైస్ చేయటం వల్ల కంటికి ఏమైనా ప్రమాదమా?

★ కట్ చేయించి నంత మాత్రాన వెంట్రుకలు ఊడవు ఐబ్రోస్ నైస్ చేయించినంత మాత్రాన కళ్లకి ఏ ప్రమాదమూ రాదు.

ఎల్. పి. - అడపావారిపాలెం

నా వయస్సు 22 సంవత్సరములు నాకు అప్పుడప్పుడు అజీర్తి విరేచనాలు అవుతాయి కాని ఇప్పుడు విరోచనంలో జిగురు పడుతోంది ఏమి తిన్నా అరగటం లేదు

★ మలంలో జిగురు పడటానికి చాలా కారణాలు ఉన్నాయి వాటిలో ముఖ్యమైనది అమీబియాసిస్ ఈ రోగం ఉన్నదీ లేనిదీ మల పరీక్ష, సిగ్మాయి డోస్కోపీ అనే పరీక్షల వల్ల నిర్ధారణ అవుతుంది మల పరీక్ష వరుసగా రెండు, మూడు సార్లు చేయవలసి రావచ్చును

అల్సరేటివ్ కొలైటిస్ మొదలయిన వాటి వల్ల కూడా కఫం పడే అవకాశం ఉంటుంది దీనికి బేరియం - ఎక్స్‌రేలు వైద్యుల సలహా ప్రకారం తీయించవలసి ఉంటుంది

రోగ నిర్ధారణకి తగినట్లు మందులు వాడితే మీ అజీర్తి తగ్గుతుంది

కె. వి. ఎస్. - గిద్దలూరు.

మా అమ్మ వయస్సు 40 సంవత్సరములు నాలుగు సంవత్సరముల నుండి మోకాళ్ల నెప్పులు వస్తున్నవి డాక్టరు దగ్గర మందులు వాడుతున్నాము అయినా తగ్గలేదు అప్పుడప్పుడు గుండె నెప్పి గూడా వస్తున్నది

★ మోకాలు ఎక్స్-రే తీసి ఆర్థోపెడిక్ వైద్యుల వద్ద చూపించవలసి ఉంటుంది మీ అమ్మగారి గుండె నెప్పికీ కీళ్ల నెప్పికీ సంబంధం లేదని నా అనుమానం వారిని ఫిజీషియన్ల దగ్గర చూపించి హృదయంలో గాని, ఊపిరి తిత్తులలో గాని లోపం ఉన్నదీ, లేనిదీ తెలుసుకోవటం మంచిది ★

GET READY TO FILL-IN THE BLANKS

On
and
Ma
And
Th
EC
the
And
sen

1980 Olympics	1984 Olympics	1980 Olympics	1984 Olympics	1980 Olympics

Track and Field Events (Men)

100 Meters
- ● A Wells (G B) 10 25 secs
- ▶ S Leonard (Cuba) 10 25 secs
- ■ P Petrov (Bulgaria) 10 39 secs

200 Meters
- ● P Mennea (Italy) 20 19 secs
- ▶ A Wells (G B) 20 21 secs
- ■ D Quarrie (Jamaica) 20 29 secs

400 Meters
- ● V Markins (USSR) 44 84 secs
- ▶ R Mitchell (Australia) 44 84 secs
- ■ F Schaffer (GDR) 44 87 secs

800 Meters
- ● S Ovett (G B) 1 45 4
- ▶ S Coe (G B) 1 45 9
- ■ N Kirov (USSR) 1 46 0

1500 Meters
- ● S Coe (G B) 3 38 4
- ▶ J Stranb (GDR) 3 38 8
- ■ S Ovett (G B) 3 39 0

Marathon
- ● W Cierpinski (GDR) 2h 11 03
- ▶ G Nijboer (Holland) 2h 11 20
- ■ S Dzhumanazarov (USSR) 2h 11 35

110 Meters Hurdles
- ● T Munkelt (GDR) 13 39
- ▶ A Casanas (Cuba) 13 40
- ■ A Puchkov (USSR) 13 44

High Jump
- ● G Wessig (GDR) (2 36m)*
- ▶ J Wszola (Poland) (2 31m)
- ■ J Freimuth (GDR) (2 31m)

Pole Vault
- ● W Kozakiewicz (Poland) (5 78m)*
- ▶ K Velkov (USSR) (5 65m)
- ■ T Slusarski (Poland) (5 65m)

Long Jump or Broad Jump
- ● L Dombrowski (GDR) (8 54m)
- ▶ F Paschek (GDR) (8 21m)
- ■ V Podluzhnyi (USSR) (8 18m)

Triple Jump-Hop, Step and Jump
- ● J Vudmae (USSR) (17 35m)
- ▶ V Saneyer (USSR) (17 24m)
- ■ J de Oliveira (Brazil) (17 22m)

Discus Throw
- ● V Rasshchupkin (USSR) (66 64m)
- ▶ I Bugar (TCH) (66 38m)
- ■ L Delis (Cuba) (66 32m)

Shot Put
- ● V Kiselyov (USSR) (21 35m)*
- ▶ A Baryshnikov (USSR) (21 08m)
- ■ U Beyer (GDR) (21 06m)

Hammer Throw
- ● Y Sedykh (USSR) (81 80m)*
- ▶ S Litvinov (USSR) (80 64m)
- ■ Y Tamm (USSR) (78 96m)

Javelin Throw
- ● D Kula (USSR) (91 20m)
- ▶ A Makarov (USSR) (89 64m)
- ■ W Hanisch (GDR) (86 72m)

Decathlon
- ● D Thompson (G B) 8495 Points
- ▶ Y Kutsenko (USSR) 8331 Points
- ■ S Zhelanov (USSR) 8135 Points

Track and Field Events (Women)

100 Meters
- ● L Kondrateva (USSR) 11 06
- ▶ M Gohr (GDR) 11 07
- ■ I Auerswald (GDR) 11 14

200 Meters
- ● B Wockel (GDR) 22 03 *
- ▶ N Bochina (USSR) 22 19
- ■ M Ottey (Jamaica) 22 20

400 Meters
- ● M Koch (GDR) 48 88
- ▶ J Kratochvilova (TCH) 49 46
- ■ C Lathan (GDR) 49 66

800 Meters
- ● N Olizarenko (USSR) 1 53 5*
- ▶ O Mineyeva (USSR) 1 54 9
- ■ T Providokhina (USSR) 1 55 5

1500 Meters
- ● T Kazankina (USSR) 3 56 6 *
- ▶ C Wartenberg (GDR) 3 57 8
- ■ N Olizarenko (USSR) 3 59 6

100 Meters Hurdles
- ● V Komisova (USSR) 12 56*
- ▶ J Klier (GDR) 12 63
- ■ L Lenger (Poland) 12 65

High Jump
- ● S Simeoni (Italy) (1 97m)*
- ▶ U Kielan (Poland) (1 94m)
- ■ J Kirst (GDR) (1 94m)

Long Jump
- ● T Kolpakova (USSR) (7 06m)*
- ▶ B Wujak (GDR) (7 04m)
- ■ T Skachko (USSR) (7 01m)

Shot Put
- ● I Slupianek (GDR) (22 41m)*
- ▶ S Krachevskaya (USSR) (21 42m)
- ■ M Pufe (GDR) (21 20m)

Discus Throw
- ● E Jahl (GDR) (69 96m)*
- ▶ M Petkova (Bulgaria) (67 90m)
- ■ T Lesovaya (USSR) (67 40m)

Javelin Throw
- ● M Colon (Cuba) (68 40
- ▶ S Gunba (USSR) (67 7
- ■ U Hommola (GDR) (66

Pentathlon
- ● N Tkachenko (USSR) 5
- ▶ O Rukavishnikova (US
- ■ O Kuragina (USSR) 4

Boxing

Light Flyweight
- ● S Sabyrov (USSR)
- ▶ Hipolito (Cuba)
- ■ B Uk Li (P R K)
- ■ I Moustafov (Bulgaria)

Middle Weight
- ● J Gomez (Cuba)
- ▶ V Savchenko (USSR)
- ■ J Rybicki (Poland)
- ■ V Silaghi (Rumania)

Heavy Weight
- ● T Stevenson (Cuba)
- ▶ P Zaer (USSR)
- ■ I Levai (Hungary)
- ■ J Fanghanel (GDR)

Wrestling

Free Style-Light Fly W
- ● C Pollio (Italy)
- ▶ S H Jang (P R K)
- ■ S Kornilaev (USSR)

Free Style-Middle Weig
- ● I Abilov (Bulgaria)
- ▶ M Aratsilov (USSR)
- ■ O Koracs (Hungary)

Free Style-Heavy Weigh
- ● I Mate (USSR)
- ▶ S Tchervenkov (Bulgar
- ■ J Strnisko (TCH)

Hockey (Men)
- ● India
- ▶ Spain
- ■ USSR

Basketball (Men)
- ● Yugoslavia
- ▶ Italy
- ■ USSR

Volleyball (Men)
- ● USSR
- ▶ Bulgaria
- ■ Rumania

Archery (Men's Dou
- ● T Poikolainen (Finland
- ▶ B Isachenko (USSR) 2
- ■ G Ferrari (Italy) 2449 p

● Gold ▶ Silver ■ Bronze
* Olympic record

TCH Czechoslovakia
PRK Peoples Republic of Korea

Data, Courtesy SPORTS DIGEST (Hyderabad)

ce again, the excitement of the games is warming up to bring to the world, a breath-taking spectacle I record breaking performances

‹e a note of these results in the blanks provided or better still, ask your child to do it

I once again ECtv becomes the centre of your attention Bringing the action without interruption

›se who haven't as yet bought a tv, but are planning to buy one Here's a timely reminder

‹v adds yet another performer to its range, the ECtv Minisuper It's a portable which works as well as much bigger set

I finally remember, there is nothing to beat the combination of a proven tv and a prompt after-sales ‹ice Think about it

1984 Olympics	1980 Olympics	1984 Olympics	1980 Olympics	1984 Olympics

m)
›m)
56m)

083 points*
›R) 4937 points
5 points

ght

›t

t

ia)

›le F I T A Round)
) 2455 points
452 points
oints

Archery
(Women's Double F I T.A Round)
- ● K Losaberidze (USSR) 2491 points
- ▶ N Butozora (USSR) 2477 points
- ■ P Meriluoto (Finland) 2449 points

Cycling
4000 mts Team Pursuit
- ● USSR
- ▶ East Germany
- ■ Czechoslovakia

Shooting
Rapid Fire Pistol
- ● C Ion (Rumania) 596 points
- ▶ J Wiefel (GDR) 596 points
- ■ G Petritsch (GDR) 596 points

Small Bore Rifle (Three positions Prone, Kneeling, Standing)
- ● V Vlasov (USSR) 1 173 points
- ▶ B Hortstein (GDR) 1,166 points
- ■ S Johansson (Sweden) 1 165 points

Trap Shooting
- ● L Giovannetti (Italy) 198 points
- ▶ R Yambulatov (USSR) 196 points
- ■ J Damme (GDR) 196 points

Weight Lifting
Heavy Weight
- ● L Taranenko (USSR) 422 5 Kgs
- ▶ V Khristov (Bulgaria) 405 Kgs
- ■ G Szlai (Hungary) 390 Kgs

Swimming (Men)
100 Mts Free Style
- ● J Woithe (GDR)
- ▶ P Holmertz (Sweden)
- ■ P Johansson (Sweden)

100 Mts Back Stroke
- ● B Baron (Sweden)
- ▶ V Kuznetsov (USSR)
- ■ V Dolgov (USSR)

100 Mts Breast Stroke
- ● D Goodhew (G B)
- ▶ A Miskarov (USSR)
- ■ P Evans (Australia)

100 Mts Butterfly
- ● Arridsson (Sweden)
- ▶ R Pyttel (GDR)
- ■ D Lopez (Spain)

Swimming (Women)
100 Mts Free Style
- ● B Krause (GDR)
- ▶ C Metschuck (GDR)
- ■ I Diers (GDR)

100 Mts Back Stroke
- ● R Reinisch (GDR)
- ▶ I Kleber (GDR)
- ■ P Reidel (GDR)

100 Mts Breast Stroke
- ● U Geweniger (GDR)
- ▶ E Vasilkova (USSR)
- ■ S Neilsson (Denmark)

100 Mts Butterfly
- ● C Metschuck (GDR)
- ▶ A Pollack (GDR)
- ■ C Knacke (GDR)

Gymnastics
Individual (Men)
Floor Competition
- ● R Bruckner (GDR)
- ▶ N Andrianov (USSR)
- ■ A Ditiatin (USSR)

Rings
- ● A Ditiatin (USSR)
- ▶ A Tkachyov (USSR)
- ■ J Tabak (TCH)

Parallel Bars
- ● A Tkachyov (USSR)
- ▶ A Ditiatin (USSR)
- ■ R Bruckner (GDR)


Individual (Women)
Asymmetrical Bars
- ● M Gnauck (GDR)
- ▶ E Eberle (Rumania)
- ■ S Kraker (Hungary)
- ■ M Ruhn (Rumania)
- ■ M Filatova (USSR)

Balance Beam
- ● N Comaneci (Rumania)
- ▶ Y Davydova (USSR)
- ■ N Shaposhnikova (USSR)

Floor Exercise
- ● N Kim (USSR)
- ● N Comaneci (Rumania)
- ■ N Shaposhnikova (USSR)
- ■ M Gnauck (GDR)

Team Competition (Men)
- ● USSR 589 60 points
- ▶ GDR 581 15 points
- ■ Hungary 575 00 points

Team Competition (Women)
- ● USSR 394 90 points
- ▶ Rumania 393 50 points
- ■ GDR 392 55 points





MINISUPER ECtv PREMIER ECtv AJANTA ECtv SPECTRA SUPER

A·SP/ECIL/8412



సినిమా విశేషాలు

-జి. వి. జి.

బి ఎల్ వి ప్రసాద్ దర్శకత్వంలో సుమన్

అందరి హృదయాలను దోచుకునే ఒక విచిత్రమైన దొంగ పాత్రను సుమన్ ధరిస్తారు అన్నారు డైరెక్టర్ బి ఎల్ వి ప్రసాద్ ఈయన గతంలో కె ఎస్ ఆర్ దాస్ వద్ద పలు చిత్రాలను సహకార దర్శకుడుగా పని చేశారు ఆగస్టులో పాటల రికార్డింగ్ సెప్టెంబరులో షూటింగ్ ప్రారంభమయ్యే జి వి ఆర్ ప్రొడక్షన్స్ చిత్రంలో సుమన్ సుమలత వేలు వీరభద్రరావు జీవా మరొక ప్రముఖ నటి పాల్గొంటారని నిర్మాత గాలి వెంకటేశ్వర రావు తెలిపారు సత్యమూర్తి రచన సత్యం సంగీతం బి కోటేశ్వర రావు ఛాయతో బి నారాయణరావు నిర్మాణ సారధి

ఉగ్ర రూపం లో ఉపాయం

అరుగు మీద కూర్చుని పంచాంగం చూస్తున్న పంతులి తలమీద పది రూపాయల నోటు పడింది పంతులు తలెత్తి చెట్టు వంక చూశారు

పక్క నుంచి పొట్టోడు పంతులుగారు పది రూపాయల కాగితం-కాకి రెట్టేసింది అనుకుంటున్నారు అన్నాడు

పంతులు అయోమయంగా చూస్తూనే ఏమో చెప్పలేం నాయనా! బాతు బంగారం గుడ్డెట్టినట్టు కొన్ని కాకులు పది రూపాయల రెట్ట వెయ్యొచ్చు అన్నాడు

గబాలున పంతులు చేతిలోని నోటును పొట్టోడు లాక్కున్నాడు మీరో పని చేస్తే ఇది ఇలా మీ బొడ్లో దూరిపోతుంది ఆ ఇంట్లో ఒకాయన అమెరికా బయలుదేరుదామనే దురుద్దేశంతో ఉన్నాడు మీ రొచ్చి రాహువు సరిగ్గాలేదు రాహువు కార్లో ఉన్నాడు శని విమానం ఎక్కుతున్నాడు గనుక ప్రయాణం చేయరాదు చేస్తే ప్రాణగండం అని అబద్ధమాడాలి అన్నాడు

జయమాలిని లింగడు-రామలింగడు





విజ్జి "ఉగ్ర రూపం"



జయసుధ 'బంగారు కాపురం'

ఆ నోటు వంకే ఆశగా చూస్తూ, "అమ్మమ్మ. అబద్ధాలాడటం ఎంత బాబూ? అసలే వేదాలు వల్లించిన నోరు. ఈజీగా ఆడిస్తుంది అబద్ధాలు," అన్నాడు పంతులు.

"ఐతే, పద !" అంటూ పొట్టోడు బయలుదేరాడు. పంతులు అనుసరించాడు.

ఎం. రోసిరాజు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎన్. ఆర్. భారతి సమర్పించే జయభారతి ఆర్ట్ ప్రొడక్షన్స్ "ఉగ్ర రూపం" చిత్రానికి ఎన్. ఆర్. హనుమంతరావు నిర్మాత.

శ్రీవాణి సినీ ఆర్ట్స్ "యమదూతలు" చివరి షెడ్యూల్

"నరేష్ చెల్లెలుగా శ్రీవాణి అనే కొత్త నటిని పరిచయం చేస్తున్నాం," అన్నారు ఎన్. వి. సుబ్బరాజు. ఈయన కథ, సమర్పణలో వి. ఎస్. రంగనాథ వర్మ నిర్మించే పై చిత్రంలో నరేష్, భానుచందర్, శ్రీవాణి, శ్యామలగౌరీ, స్మిత, అనూరాధ, లక్ష్మి, త్యాగరాజు, రాజేంద్రప్రసాద్, రాళ్లపల్లి, రాజ్‌వర్మ, సుదర్శన్ పాల్గొంటున్నారు. సాయినాథ్ మాటలు, రాజ్‌కోటి సంగీతం, ఎన్. ఎస్. రాజు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, గౌతమ్‌రాజు కూర్పుతో ఎన్. బంగారురాజు నిర్మాణసారథి. "ఆగస్టులో పదిహేను రోజులు షూటింగ్‌తో ఆఖరి షెడ్యూల్ పూర్తవుతుంది," అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే పి. చంద్రశేఖరరెడ్డి.

నందమూరి బాలకృష్ణ "పల్నాటి పులి" చిత్రీకరణ ముగింపు

"జులై 16 నుంచి 30 వరకు జరిగిన మూడవ షెడ్యూల్‌తో షూటింగ్ ఫినిష్ అయింది," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో శాయి చక్ర ప్రొడక్షన్స్ అధినేత గోగినేని సుబ్బారావు నిర్మించే పై చిత్రంలో రిక్షా వాడుగా నటించే బాలకృష్ణ సరసన భానుప్రియ నాయిక. ఇంకా సత్యనారాయణ, జగ్గయ్య, గోకిన రామారావు, మాడా, ప్రమీల, శ్యామల గౌరి, భీమరాజు ఇతర పాత్రలు ధరిస్తున్నారు. భీశెట్టి కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, వేటూరి గీతాలు, నవకాంత్ ఛాయ, బి. ఎన్. కృష్ణ శిల్పం, నాయని మహేశ్వర రావు కూర్పుతో రోహిణీ చక్రవర్తి సమర్పించే ఈ యాక్షన్, సెంటిమెంట్ చిత్రం సెప్టెంబరు విడుదల.

"యమ దూతలు"లో సిల్క్ స్మిత.



"చిరంజీవి"గా చిరంజీవి

"ప్రముఖ తమిళ డైరెక్టర్ సి. వి. రాజేంద్రన్ దర్శకత్వం వహిస్తారు. ఆగస్టు, సెప్టెంబరులలో షూటింగ్ పూర్తి చేసి, అక్టోబర్‌లో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు కైకాల సత్యనారాయణ. ఈయన ఒక విశిష్ట పాత్రను నిర్వహిస్తూ సమర్పించే అజయ్ క్రియేషన్స్ వారి "చిరంజీవి" చిత్రంలో చిరంజీవి, మురళీ మోహన్, విజయశాంతి, భాను ప్రియ రంగనాథ్, నూతన్ ప్రసాద్, వేలు, వీరభద్రరావు ఆదిగా గల వారు పాల్గొంటారు. సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, జయరామ్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, కె. నాగేశ్వర రావు కూర్పుతో కె. లక్ష్మీ నారాయణ, కె. వి. రామారావు నిర్మాతలు.

ఎ. ఎన్. ఆర్. జయసుధతో అనూరాధా ఆర్ట్స్ కంబైన్స్ చిత్రం

"జులై 11 నుంచి 14 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది," అన్నారు ఎ. కోదండ రామిరెడ్డి. ఈయన దర్శకత్వం వహించే పై సంస్థ చిత్రంలో ఎ. ఎన్. ఆర్., జయప్రద, సుహాసిని, తులసి, రాజ్యలక్ష్మి, ఆదిగాగల వారు పాల్గొన్నారు. ఆగస్టు 11 నుండి 22, సెప్టెంబరు 11 నుండి 20 వరకు జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది. సత్యమూర్తి కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, నవకాంత్ ఛాయ, భాస్కర రాజు శిల్పం, వెంకటరత్నం కూర్పు, సలీం నృత్యాలతో తెనాలి ప్రముఖ పారిశ్రామికవేత్త చదలవాడ తిరుపతిరావు సమర్పిస్తారీ చిత్రాన్ని. డిసెంబరులో విడుదల చేయదలచినట్లు నిర్మాతలు నన్నపనేని సుధాకర్, ఆర్. వి. కృష్ణారావులు తెలియజేశారు.

జయసుధ, "దండయాత్ర"



హిందీ చిత్ర విచిత్రాలు

★ బొంబాయి బ్రీచ్ కేండీ హాస్పిటల్‌లో రూమ్ నెంబర్ 317లో అమితాబ్ బచ్చన్ రూమ్ నెంబర్ 212లో మనోజ్ కుమార్ చికిత్స పొంది విడుదలయ్యారు 1982లో కూలీ చిత్రంలో నటిస్తూ గాయపడిన అమితాబ్ అస్వస్థతకు లోనైనప్పుడు అతని కోసం కొందరు రక్త దానం చేశారు వారిలో ఎవరి రక్తం మూలంగానో అమితాబ్‌కు కండరాలు బిగుసుకునే మ్యాస్తెనియాగ్రావిస్ వ్యాధి సంక్రమించి ఉండొచ్చని కొందరి భావన మనోజ్ కుమార్ ప్రేగులకు సంబంధించిన జాడ్యంతో ఆ హాస్పిటల్‌లో అమితాబ్ ఉన్నప్పుడే చికిత్స పొంది జూన్ 20వ డిశ్చార్జ్ అయ్యాడు.

★ మధుర గాయకుడు స్వర్గీయ మహ్మద్ రఫీ భార్య గడ్డు పరిస్థితులలో ఉందట చీరలకు జరీ వేసే పని ఎక్కడైనా దొరుకుతుందేమోనని అన్వేషిస్తోందట ఆ రోజుల్లో రఫీ పాటకు పది వేలు చొప్పున నెలకు 25 నుంచి 30 పాటల దాకా పాడేవాడు ఇరవై ఏళ్లల్లో కోటికి పడగెత్తి ఉండాలి అతనికి దుర్వ్యసనాలేవీ లేవు దుబారాగా ఖర్చు చేసేవాడు కూడా కాదు మరి అతను ఆర్జించిందంతా ఏమైంది? ఇంతటి దుర్గతి ఎందుకు పట్టిందని అడిగితే అతని భార్య సమాధానం చెప్పలేకపోతోందట

★ ప్రేక్షకుల తీరు విచిత్రంగా ఉంటుంది ఏడాదిన్నర క్రితం విడుదలైన రాజశ్రీ వారి నదియాకే ప్యారే చిత్రం బొంబాయి ప్రాంతాలలో ఫ్లాప్ అయింది అయితే ఆ చిత్రం షూటింగ్ జరిగిన అలహాబాద్ పాట్నా కలకత్తా సూరత్ గుజరాత్‌లలోని కొన్ని ముఖ్యమైన కేంద్రాలలో అనూహ్యమైన విజయాన్ని సాధించింది అలహాబాద్‌లో 91వ వారం దాటింది 25 కేంద్రాలలో రజతోత్సవం జరుపుకునే విజయోత్సాహంలో రాజశ్రీ వారు ఆ చిత్రాన్ని ఇంటీవల బొంబాయిలో మళ్లీ విడుదల చేస్తే ఇప్పుడు జనం విరగబడి చూస్తున్నారట

★ తన అనుమతి లేకుండా దీపార్ ప్రేమ్ బెంగాలీ చిత్రంలో తన ఫోటోను ఉపయోగించినందుకు కలకత్తా వాసి బిశ్వసేన్ గుప్త ఆ చిత్ర నిర్మాతపై కేసు పెట్టాడు ఆ చిత్ర నాయిక తండ్రిగా తన ఫోటోను పలు సన్నివేశాలలో చూపించినందుకు నష్ట పరిహారం కోరాడాయన

సైకిల్ షాప్ చుక్కమ్మలో సిల్క్ స్మిత.







'మార్చండి మన చట్టాలు' శారద

కె. బాపయ్య దర్శకత్వంలో దేవీ వరప్రసాద్ చిత్రం

''చిరంజీవి సరసన మాధవి, సుమలత నాయికలు,'' అన్నారు కె. బాపయ్య. ఈయన దర్శకత్వంలో దేవీ వరప్రసాద్ నిర్మించే దేవీ ఫిలిమ్ ప్రొడక్షన్స్‌వారి చిత్రం షూటింగ్ జూలై 10 నుంచి జరుగుతోంది. రావు గోపాలరావు, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య ఇతర భూమికలు పోషిస్తున్నారు. పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, సలీం నృత్యాలు, విజయన్ సాహసాలు తెరవెనుక హంగులు.

'కంచు కాగడా'లో నగేష్, కృష్ణ, శ్రీదేవి



షూటింగ్ పూర్తయిన "ఎదురు లేని మొనగాళ్ళు"


"ఆగస్టులో డబ్బింగ్, రీ రికార్డింగ్ ప్రారంభిస్తాం," అన్నారు గీతా ఆర్ట్ పిక్చర్స్ అధినేత కె. మహేంద్ర. ఈయన నిర్మించే పై చిత్రంలో సుమన్, శివకృష్ణ, నూతన్‌ప్రసాద్, సుదర్శన్, వేలు, వీరభద్రరావు, భానుప్రియ, శ్యామలగౌరి, అనూరాధ, జయమాలిని. గెస్ట్‌గా నరసింహరాజు పాల్గొన్నారు. పేరాల కథ, మాటలు రాశారు. సత్యం సంగీతం, ఎం.వి. రఘు ఛాయ, బి. ఎస్. కృష్ణ శిల్పం, నాయని మహేశ్వర రావు కూర్పుతో కె. వాసు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు. ఇది కౌబాయ్ తరహా యాక్షన్ చిత్రమని నిర్మాత తెలిపారు.



"ఎదురులేని మొనగాళ్ళు"లో శ్యామలగౌరి

ఎ. ఎన్. ఆర్., దాసరితో రామానాయుడు నిర్మించే "కీర్తి సింహాసనం"

"సెప్టెంబరు 20న నాగేశ్వరరావుగారి షష్టిపూర్తి మహోత్సవ శుభ ఘడియలలో ప్రారంభిస్తాను," అన్నారు సురేష్ ప్రొడక్షన్ అధినేత డి. రామానాయుడు. ఎ.ఎన్.ఆర్. ఒక మరపు రాని పాత్రను నిర్వహించే 'కీర్తి సింహాసనం' మధుర మనోహర దృశ్య కావ్యానికి దాసరి నారాయణరావు రచన, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు.




కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.

ఎలాగో చూడండి:



మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి



కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది



ఫలితం ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుంచి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు

గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!



"మహా సంగ్రామం"లో జయసుధ, శోభన్‌బాబు.



విజయశాంతి, మురళీమోహన్, "సీత పుట్టిన దేశం"లో

కోటారెడ్డి దర్శకత్వంలో "తమాషాలో తదిగిణతోం"

'ఆగస్టు 1న పాటల రికార్డింగ్, ఆగస్టు 22న హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభిస్తున్నాం.' అన్నారు సి. హెచ్. వి. నాగయ్య. ఈయన సమర్పించే ప్రసాద్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ వారి పై వినోదాత్మక చిత్రంలో నరేష్, బాలాజి, అరుణ, రాళ్ళపల్లి, వేలు, వీరభద్రరావు, హేమసుందర్, నీరజ, మైత్రేయ నటిస్తారు. కాశీ విశ్వనాథ్ మాటలు, శంకర్ గణేశ్ సంగీతం, ఓ. ప్రభాకర్ ఛాయ, రమేష్ రెడ్డి కూర్పుతో శ్రీమతి నాగయ్య నిర్మించే ఈ చిత్రానికి ఎం. ఎస్. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు.

రేలంగి నరసింహారావు దర్శకత్వంలో స్థిర ఛాయా చిత్రకారులు మోహన్‌జీ - జగన్‌జీ రూపొందించే చిత్రం

'రమేష్ నాయుడు మ్యూజిక్ డైరెక్షన్‌లో పాటలన్నీ రికార్డ్ చేశాం.' అన్నారు మోహన్‌జీ. ఈయనా, గంధం జగన్ మోహన్ నిర్మించే రమా సినీ చిత్రాలయవారి తొలి చిత్రంలో చంద్రమోహన్, శరత్ బాబు, సత్యనారాయణ, పి. ఎల్. నారాయణ, రావి కొండలరావు, భానుప్రియ, రాజ్యలక్ష్మి, సంగీత, అత్తిలి లక్ష్మి వగైరా తారాగణం. పూసల సంభాషణలు. డి. కోటేశ్వరరావు ఛాయ, భాస్కర రాజు శిల్పం, కే. బాలు కూర్పు, జార్జి ప్రొడక్షన్‌తో రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. "ఆగస్టు 1 నుంచి 10, సెప్టెంబరు 1నుంచి 7, సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 10 వరకు మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే జగన్‌జీ. గుమ్మడి గెస్టుగా నటిస్తున్నారు.



"నన్ను సినిమాకు తీసుకెళ్ళంటం ఇష్టం లేకపోతే మానేయండి. అంతేగానీ, వచ్చి మీరు హాల్లో నిద్ర పోతుంటే, సిగ్గుతో నే చచ్చిపోతున్నాను!"


"సినీ తార"

నిర్మాణంలో ఉండగానే గొప్ప సంచలనం సృష్టించిన "లేఖయుడే మరణం ఒరు ఫ్లాష్ బాక్" అనే మలయాళ చిత్రాన్ని పై పేరున లావణ్యా ఆర్ట్ ఎక్సర్స్ అధినేతలు వి. ఎస్. వి. నరసింహారావు, పర్వతరెడ్డి శివకుమార్ తెలుగులో అనువదిస్తున్నారు. ఢక్కా మక్కీలు తిన్న సినీ తారగా నళిని ప్రధాన భూమికను నిర్వహించిన ఈ చిత్రంలో శారద, జయచిత్ర, శుభ ఇతర పాత్రధారులు. మాటలు, పాటలు గోపి రాశారు. కె. జి. జార్జ్ దర్శకుడు.

పూర్ణిమ, విజయశాంతి, రాజ్యలక్ష్మి "ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు ?"



"రుస్తుం"లో అన్నపూర్ణ, చిరంజీవి, గుమ్మడి






BRIEFS
VESTS
CASUALS
KIDSWEAR
new YOU PANTIES
అమరిక, సుఖం, ఆకర్షణలలో సాటిలేనిది...
టాన్‌టెక్స్®
Imageads M-1944 Tel

సీరియల్

శ్రావణి

మాడుగుల కృష్ణకుమారి



(గత సంచిక తరువాయి)

కంపార్ట్ మెంటులో జనం ఒక మాదిరిగా వున్నారు. 'ఎదురుగా ఎవరో గర్భిణి స్త్రీ. ఆమె పక్కన తల్లి తండ్రులు కాబోలు వున్నారు. ఆమెను చూస్తుంటే శ్రావణి మనసు మరింత కలత చెందింది. ఆడదాని జీవితంలో మరుపు రాని మధురస్మృతి మాతృత్వం. ఆ భాగ్యం తనకికలేదు అని గుర్తుకు రాగానే, మరింత తల్లడిల్లింది ఆమె మనసు. ఎలా జరిగింది. ఎక్కడ జరిగిందో అంతుపట్టటం లేదామెకు. తనకి తెలియకుండానే జరగటం సాధ్యమేనా? అవును తేల్చుకోవాలి. అమ్మా నాన్నలను అడిగి తేల్చుకోవాలి. తన నిర్దోషిత్వం రుజువు చేసు కోవాలి. తనను ఎంతగానో ప్రేమించి, అభిమానించే మనుషులు తన గురించి (జరిగింది నిజంకానీ అబద్ధంకానీ) ఒక్కమాట తెలియగానే ఎంత ద్వేషం, అసహ్యం చూపించారు. ఎన్ని మాటలు అన్నారు. ఆఖరుకి ఆ ద్వేషం మనిషి కళ్లెదుట వుండటానికి కూడా ఒప్పుకోలేదు.

పెళ్లయి వచ్చాక ఎంత ప్రేమలో ముంచెత్తారు.

కష్టాల్లో వున్నపుడు సుఖపడిన రోజులు గుర్తుకు వస్తాయికానీ, సుఖపడుతున్న రోజుల్లో కష్టాలు గుర్తుకు రావంటారు.

అదే జరిగింది శ్రావణి కిప్పుడు. చేదు భవిష్యత్తుకన్నా, తియ్యని భూతకాలం వైపు ఆమె ఆలోచనలు దొర్లినాయి. అలసటగా కళ్లు మూసుకుంది.

4

ఇరవై సంవత్సరాల శ్రావణికి తొలిసారిగా జరుగుతున్న పెళ్లిచూపుల హడావిడికి ఖంగారుగా వుంది. ఇంట్లో వారందరూ తన వారయినా, కొత్తగా వచ్చిన ఇద్దరు వ్యక్తుల ముందు కూర్చోవాలంటే ఏదో తెలియని భయం, సిగ్గు, బెదురు.

బొద్దుగా పచ్చటి శరీరచ్ఛాయతో, ఆల్చిప్పల్లాటి పెద్ద పెద్ద కళ్లు నవ్వుతుంటే బుగ్గన పడే సొట్టలతో, వధువుగా శ్రావణి రూపం తొలిసారిగా శ్రీహరిని ఆకర్షించినా, అందమైన ఆ కళ్లలో కొట్టవచ్చినట్లుగా ఉన్న అమాయకత అతని హృదయాన్ని ముఖ్యంగా ఆకట్టుకుంది. తప్పకుండా ఈ పిల్లనే చేసుకోవాలన్న తన నిర్ణయాన్ని కళ్లతోనే తల్లికి తెలియు చేశాడు.

భర్త పోయాక కొడుకునే రెండు కళ్లుగా చూసుకుంటున్న రవణమ్మ కూడా శ్రీహరి మాటను కాదనలేకపోయింది. దానికి కారణం కాబోయే కోడలి రూపం ఆవిడకి కూడా పూర్తిగా నచ్చటమే.

అదే విషయాన్ని వెంటనే తెలియచేసింది.

ఒకపక్క ఆనందంతోనూ, మరొకపక్క సంశయంగా "మిగతా విషయాలు" అని నసిగాడు శ్రావణి తండ్రి లక్ష్మయ్య.

"ఇంకేమున్నాయి మా అభిప్రాయం చెప్పాం. ముహూర్తాలు పెట్టించండి" అంది.

"అదే కట్నాలు కానుకలు" అంటూ...

"చూడండి అన్నయ్యగారు మీ అమ్మాయి మా అబ్బాయికి నచ్చింది. ఇక మిగిలిన మాటలు అనవసరం. వెంటనే పెళ్లి ఏర్పాట్లు చూడండి" అందావిడ గంభీరంగా.

కాకపోతే కాబోయే కోడలిని ఒకే ఒక కోరిక కోరింది.

"పెళ్ళయిన ఏడాది లోపలే పనసపండు లాటి మనవడిని మాత్రం కని తనకు కానుకగా ఇవ్వాలని నల్గురి సమక్షంలో గట్టిగా చెప్పింది" చిరునవ్వుతో.

కాబోయే అత్తగారలా అనటం చూసి శ్రావణి ముఖం సిగ్గుతో ఎర్రబడింది. ఓర కంటితో శ్రీహరివైపు చూసింది. మా అమ్మ కోరిక సమంజసమేసుమా అన్నట్లు అతడి కళ్ళు కూడా చిలిపిగా నవ్వాయి. దాంతో మరింత కందిపోయిందామె ముఖం.

"మీరేం దిగులు పడకండి. మా మరదలు తల్చుకోవాలేకానీ అదెంతపని" అన్నాడు శ్రావణి బావ శేషు కూడా నవ్వుతూ.

ఆ మాటకు అందరూ ఘొల్లున నవ్వారు.

> **జరిగిన కథ—1 :** బిడ్డలులేని శ్రీహరి, శ్రావణి దంపతులు డాక్టరు దగ్గరకు వెళుతారు. శ్రావణిని పరీక్షచేసి ఆమెకు పెళ్లికి ముందే బిడ్డలు పుట్టకుండా ఆపరేషన్ జరిగినట్లు చెపుతుంది డాక్టర్. శ్రీహరి శ్రావణిని పుట్టింటికి పంపించేస్తాడు.

వెళ్ళేముందు ప్రత్యేకంగా లోపలికి వచ్చి "మా అబ్బాయి నీకు నచ్చాడా ?" అని అత్తగారు చిరునవ్వుతో అడుగుతుంటే సిగ్గులో తల వూపింది తప్పనిసరిగా.

ఆడపిల్ల పెళ్ళిచెయ్యటం కన్నా అశ్వమేధ యాగం తేలికని అనుకుంటున్న ఈ రోజుల్లో తనకింత తేలికగా పెళ్ళి కుదరటం, అదీ తన కోరిక మేరకి పట్నం సంబంధం కావటం ఎంతో ఆనందంగా వుంది శ్రావణికి.

కానీ తల్లితండ్రులు ముఖం కళ తప్పి నట్లుగా అన్పించిందామెకు. తన అత్తగారు వాళ్ళు ఏమీ కట్నం కూడా కోరలేదు. మరి అమ్మా—నాన్నా ఎందుకు అలా వున్నారో అన్న అనుమానం కొద్దీ చాటుగా అక్కను అడిగింది.

తల్లిదండ్రుల దగ్గరున్న డబ్బు కనీసం పెళ్ళి ఖర్చులకుకూడా చాలదని, నీ పెళ్ళిగురించి ఏం కంగారు పడవద్దని మీ బావ సాయం చేస్తారని చెప్పింది అక్క రాజ్యం.

ఆ క్షణంలో బావ నిజంగా దేముడిలాగా అన్పించాడు శ్రావణికి. మొత్తానికి ఎలాఅయితేనేం పెద్ద ఆర్భాటంగా కాకుండా తమకున్న దాంట్లో పెళ్ళి జరిపించి శ్రావణిని అత్తవారింటికి పంపారు.

5

ఏ లోటు లేకుండా ఒక రకంగా చెప్పాలంటే పుట్టింట్లో కన్నా కూడా వైభవంగా జరిగి పోతోంది శ్రావణికి.

కోడలు ఇంటికి రాగానే తాళంచెవులతో పాటు ఇంటి పెత్తనం కూడా అప్పగించింది అత్తగారు.

పట్టెమంచం మీద కూర్చుని వెండికంచంలో జాజిపూలు పోసుకుని మాలగా కడుతోంది శ్రావణి.

వెనకాల్నించి మెల్లిగా వచ్చిన శ్రీహరి చటుక్కున భార్య కళ్ళుమూసి "ఎవరో చెప్పుకో చూద్దాం" అన్నాడు.

కిలకిల నవ్వుతూ "నన్నస్తమానం అమాయ కురాలినంటారు. మీరెంత అమాయకు లంటే కళ్ళుమూసి నోటితో ఎవరో చెప్పుకో మంటే మీకు మీరుగా పట్టుపడి పోలేదు" అంది.

తన పొరపాటుకు నాలిక కర్చుకుని ఆమె భుజాల మీద తలానించి "ఆరు నెలలు కాపురం చెయ్యగానే అమ్మగారి అమాయకత్వం నాక్కూడ అంటుకుందే" అన్నాడు పరిహాసంగా.

"నేనేం అమాయకురాలిని కాను" అంది చిరుకోపంగా ముఖం పెట్టి.

'ఎందుక్కాదు. మరి గడుసుదానివయితే అమ్మ అడిగిన కోర్కె తీర్చే ప్రయత్నాలు ఏమన్నా చేస్తున్నావా మరి ?' అన్నాడు చెవిలో గుసగుసగా.

"ఛీ ! ఛీ ! ఆ విషయం ఏమిటి నేనంది" అంది సిగ్గుగా.

''ఏం శ్రావణీ! మనం అర్జంటుగా ఒక బిడ్డని కని అమ్మకి ఇచ్చేస్తే బాధ్యత తీరి పోతుంది. ఏమంటావ్ ?'' అన్నాడు.

''ఏమిటండీ మీ మాటలు. అర్జంటుగా బిడ్డని కనటం అంటే అటక ఎక్కి ఆవకాయ తియ్యటం అనుకున్నారా. దానికి చాలా తతంగం వుంది. అయినా ఎప్పుడూ అదే ధ్యాసేనా, సరదాగా ఏవన్నా కబుర్లు చెప్పండి'' అంది మాల సరిగా వుందా ? లేదా అని చూస్తూ.

''ఎంతసేపూ ఆవకాయ ధ్యాస తప్ప ఇంత మంచి మొగుడ్ని కనిచ్చిన అత్తగారికి ఒక మనవడ్ని కనివ్వాలన్న ఆలోచన లేదయ్యే'' అన్నాడు గొణుగుతున్నట్లుగా.

''అదిగో మళ్ళీ అదే మాట. నన్ను కొన్నాళ్ళు పాటు స్వేచ్ఛగా వుండనివ్వరా ఏమిటి. మీ అమ్మగారి కోర్కె తీర్చాలంటే మీకు నాకు దూరం పెరుగుతుంది తెల్సునా ?'' అంది బెదిరింపుగా.

''ఎందుకుట ?'' అన్నాడు.

''మీకు సుపుత్రుడు కల్గాడంటే నా ఒడి లోంచి మీ పడక మారుతుంది. మీరు పిల్చి నప్పుడల్లా రావటానికి కుదరదు. వాడి పనితోనే నాకు క్షణం తీరికవుండదు. మరొక ముఖ్య విషయం ఆడదానికి పిల్లలు పుడితే భర్తమీద ప్రేమ తరుగుతుందని, మా రుక్మిణత్తయ్య చెపుతూవుండేది. ఇప్పుడు చెప్పండి మీ అభిప్రాయం'' అంది లోలోపల నవ్వుకుంటూ.

''అయ్యబాబోయ్ నా జూనియర్ వస్తే ఇన్ని ప్రోబ్లమ్స్ వుంటాయా? అయితే కొన్నాళ్ళు ఈ ప్రయత్నం వాయిదా వేద్దాం. ఈ ఒడిలో పడుకునే ఛాన్సు మరొకళ్ళకి ఇస్తానా'' అన్నాడు భయం నటిస్తూ.

అతని మాటలకు పకపకా నవ్వింది శ్రావణి.

అప్పటినుంచీ శ్రీహరి ఆ ప్రసక్తి మానేసినా అత్తగారు మాత్రం వూరుకోలేదు. ఒక్కరోజు శ్రావణి ఆలస్యంగా నిద్రలేచినా, అన్నం సరిగా తినకపోయినా ''ఒంట్లో ఎలావుందీ ? ఏదన్నా విశేషమా ?'' అని ఆత్రుతగా అడుగుతుంటే శ్రావణికి చచ్చేసిగ్గుగా వుండేది.

మరీ అంత పిల్లల ధ్యాస ఏమిటో అనుకునేది.

శ్రావణి అత్తగారు ఆశ పడుతున్నకొద్దీ అది మరింత వెనక్కి వెళ్ళింది.

అలాగే మొదటి సంవత్సరం గడిచిపోయింది. శ్రావణి మాత్రం అత్తగారి కోర్కె తీర్చలేదు. దానికావిడ మనసులో బాధపడినా అదిపైకి మాత్రం వ్యక్తం చెయ్యలేదు. ఆ క్షణం కోసం ఎదురుచూస్తూనే వుంది ఓర్పుగా.

కానీ శ్రీహరి ప్రేమలో ఏ మార్పులేదు. రోజులు గడుస్తున్నకొద్దీ అతని ప్రేమ మరింత వృద్ధి అవసాగింది.

శ్రావణికి మాత్రం ఏ లోటు తెలియకుండా గడిచిపోతోంది.

6

''శ్రావణి? నీకా పేరు పెట్టిందెవరూ?'' అన్నాడు శ్రీహరి.

''మా అమ్మా - నాన్నా'' అంది.

''నాకు చాలా నచ్చిన పేరది'' అన్నాడు.

''అయితే నేను నచ్చలేదా ?'' అంది బుంగమూతితో.

''ఉహూ !'' అన్నాడు అల్లరిగా.

''అంత నచ్చకపోతే పెళ్ళిచూపుల నాటి నుంచే కొరుక్కుతిన్నారెందుకు ?''

''నేను నిన్ను కొరుక్కుతిన్నానా ?'' అన్నాడు.

''ఆ! మీరే'' అంది రెట్టిస్తూ.

''ఏదీ ఎక్కడో చూడనివ్వు'' అని ఆమె శరీరాన్ని తడుముతుంటే అతన్ని వారిస్తూ...

''మీ బుద్ధి తెల్సిందిలేండి. ఏదో నెపంతో అల్లరిచెయ్యాలని కాకపోతే వాచేత వాగిస్తున్నారు ఎందుకు'' అంది అలిగినట్లుగా ముఖంపెట్టి.



"ప్లీజ్ శ్రావణీ! అలా కోపంగా ఫోజు పెట్టకు నేను చూడలేను" అన్నాడు బతిమాలుతూ.

ఆ మాటకు శ్రావణి మనసు గర్వంతో నిండిపోయింది.

"నీకు అక్షరాలు వచ్చాయిగా రేపటినుంచీ పుస్తకం చదవాలి తెల్సిందా?" అన్నాడు.

"హాయిగా కాపురం చేసుకుంటున్నదానికి ఈ చదువు ఎందుకండీ?" అంది.

"నువ్వు చదివి ఉద్యోగం చెయ్యకపోయినా కనీస లోకజ్ఞానం అన్నా ఏర్పరుచుకుంటావని అందుకే నాకీ తపన" అన్నాడు శ్రీహరి.

"అంత చదువుకునికూడా మీ రెందుకు ఉద్యోగం చెయ్యరు?" అంది చాలా కాలంనుంచీ వున్న అనుమానం బయటపెడుతూ.

"మా అమ్మకి నేను ఒక్కడినే కదా? ఉద్యోగంకోసం పొరుగూరు వెళ్ళటం ఆవిడకి సుతరామా ఇష్టంలేదు. పైగా, నేను సంపాదిస్తేనే జరిగే పరిస్థితి కాదుగా మనది. మనకున్న ఆస్తిని మేనేజ్ చెయ్యటమే ఒక పెద్ద ఉద్యోగం ఏం నాకీ ఉద్యోగం చాలదా?' అన్నాడు.

"అమ్మగారికి ముద్దులకొడుకు కదు. ఎప్పుడూ కళ్ళెదురుగానే వుండాలి. అయినా ఈ అల్లరి అబ్బాయి శ్రద్ధగా మనసుపెట్టి ఉద్యోగం మాత్రం చేస్తాడని ఏముంది" అంది.

"అవును చెయ్యాలన్నా ఎలా చెయ్యను. ఒకావిడకు ముద్దుల కొడుకును. మరొక ముద్ద మందారానికి ముద్దుల మొగుడిని అయ్యే" అన్నాడు కొంటెగా నవ్వి.

"నన్నస్తమానం ఏం హేళాకోళం చెయ్య నక్కర్లేదు. బొద్దుగా వున్నాననేగా ముద్ద మందారం అంటున్నారు. సన్నగా వున్న దాన్ని చేసుకోవాల్సింది. ఒంటిరెక్క మందారంలా వుండేది" అంది.

"అబ్బో! ముద్దమందారానికి కోపం వస్తే చాలా ముద్దు వస్తుందే" అని దగ్గరకు రాబోతున్న భర్తని చూస్తూ "అబ్బాయిగారికి అల్లరి మాత్రం తక్కువలేదు" అంటూ చిన్నగా నవ్వుకుంది.

"ఈ అబ్బాయి అల్లరి తగ్గాలంటే మరొక బుల్లి అబ్బాయి మనింట్లోకి వస్తే సరి. ఏమంటావు" అన్నట్లుగా చూశాడు భార్య వైపు

"అది, నేనేమైనా అంటే ఇదీ వరుస" అంది.

"ఏం? నేను కానిమాట అన్నానా?" అన్నాడు శ్రీహరి.

"మీరన్నమాట నిజమే కానీ ఎందుకండీ అంత తాపత్రయం. మనమేం ముసలివాళ్ళమా? వయసు మీరిపోయిందా? పిల్లలు పుట్టకపోవటానికి" అంది.

ఎంతగా ఆలోచించినా భార్య తత్వం అర్థం కాదు శ్రీహరికి. అసలు మగవాళ్ళకన్నా ఆడవాళ్ళలోనే అమ్మ కావాలన్న ఆశ అధికమంటారు. కానీ అందుకు విరుద్ధంగా వుంది శ్రావణి ప్రవర్తన. తమిద్దరి మధ్య ఎప్పుడు ఈ ప్రసక్తి వచ్చినా ఏదోగా మాట్లాడుతుందేమిటా అని అనుమానం వచ్చినా నిజంగా శ్రావణి తనను, అమితంగా ప్రేమిస్తోందేమో! పిల్లలు కల్గితే ఆ ప్రేమ తరిగిపోతుందేమోనన్న ఆమె భయం నిజమేనేమో.

స్త్రీ మాతృమూర్తయాక భర్త మీద ప్రేమ తరిగిపోతుందని శ్రావణి అపోహ అయితే...

తనను తండ్రిగా చేసిన భార్య మీద పురుషుడికి మరింత మక్కువ పెరుగుతుందన్న నిజం ఆమెకి తెలియదేమో. తెలిస్తే నిజంగా ఇలా ప్రవర్తించదేమో.

ఏ కలతలు లేకుండా గడిచిపోతున్న సంసారమయినా శ్రీహరి మనసులో తనకి పిల్లలు లేరన్న విషయం అనుక్షణం దొలుస్తూనే వుంటుంది. దానికి సాయం తల్లి మాటలు ఒకటి. నిన్నకాక మొన్న పెళ్ళి అయిన వాళ్ళందరూ పిల్లల తండ్రులవుతున్నారు. మనింట్లో పసి పిల్లలు పారాడేదెప్పుడని ఆవిడ తపన.

అదే మాటలు కోడలి దగ్గర వ్యక్తం చేసినప్పుడు శ్రావణి మౌనంగా వుండిపోవటం చూసి "దేముడు కరుణించాలి కానీ అది మాత్రం ఏం చేస్తుంది" అని ఒక్కొక్కసారి తనకి తనే సరిపెట్టుకునేది

పిల్లల గురించి వాళ్ళుపడే ఆరాటం చూసిన శ్రావణి మనసు అప్పుడప్పుడూ చివుక్కుమనేది. కానీ అంతలోనే పెళ్ళయి ఎన్ని సంవత్సరాయిందని వీళ్ళు మరీ సోద్యం మనుషులు అనుకునేది.

అలాగే రెండవ సంవత్సరం కూడా గడిచిపోయింది.

7

ఆ రోజు దీపావళి పండుగ. ఉదయాన్నే తలంటుకున్న శ్రావణి భర్తను లేపడానికి వెళ్ళింది.

"అబ్బా! చలిగా వుంది కాసేపిలా పడుకోనీద్దు. ఈచలిలో తలంటు ఏమిటోయ్" అన్నాడు బద్ధకంగా శ్రీహరి.

"చూడండి అప్పుడే అర్చన కూడ పూర్తయింది. అయినా, నాకు తెలియక అడుగుతా ఇంత పొద్దెక్కినా చలేమిటండీ" అంది వంగి అతని మీది దుప్పటి తొలగించబోతూ.

"దేవిగారు పక్కన లేకపోతే చలే. మరీ కాసేపిలాగే వుండు" అని భార్యను గుండెల మీదకు లాక్కుని ఒక చేత్తో పట్టుకుని, మరొక చేత్తో దుప్పటి బిడాయించాడు ఆమె అరుస్తున్నా వినకుండా.

"ఛీ! వదలండి. అత్తయ్య చూస్తే బాగుండదు. అయినా పాచిముఖంతో సరసాలాడే వారు పాపులై పుడతారుట" అంది విడిపించుకోవాలని ప్రయత్నిస్తూ.

"స్వామివారిని అర్చించటానికి వచ్చే దేవేరి కాసేపిలా గుండెల మీద శయనించపోతే, స్వామి ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుంది తెలుసా" అన్నాడు నవ్వుతూ.

"వయసు పెరుగుతున్న కొద్దీ మీకు మాత్రం చిలిపితనం ఎక్కువవుతోంది. ప్లీజ్ నన్ను వదలండి. వంటగదిలో చాలా పనుంది.

ఇటీవల హుజూరాబాద్ ఫిల్మ్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో "రంగులకల" చిత్ర దర్శకులు శ్రీ బి. నర్సింగరావు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ కేతిరి సాయిరెడ్డి నుండి మెమెంటో అందుకొంటున్న దృశ్యం.



మిమ్మల్ని లేపటానికి వచ్చి ఇంతసేపు వున్నానంటే అత్తయ్య ఏమనుకుంటారు'' అంది అభిమానంగా.

''ఏమీ అనదు. అనుకోదు. బుద్ధిగా అబ్బాయి చెప్పినట్లుగా వినమని మందలిస్తుంది. కావాలంటే అడుగు'' అన్నాడు.

''అబ్బబ్బా! ఈ అల్లరి భరించలేక పోతున్నాను బాబు. ఇంత అల్లరి చేస్తారని తెలిసుంటే అసలు నేను లేపటానికి వచ్చేదాన్ని కాదు. మీ అమ్మగార్ని పంపేదాన్ని. అప్పుడుండేది పని'' అంది.

''అమ్మను పంపిస్తానన్నావు కాబట్టి శిక్ష ఇంకా పొడిగిస్తున్నాను'' అని ఇంకా అల్లరి చేస్తున్న తీరుని భరించలేక—

''ఇక్కడ పావుగంటనుంచీ ఈ ముసుగులో ఉక్కపోసి ఛస్తున్నాను. వదలండి మహాప్రభు మీకు పుణ్యం వుంటుంది'' అని శ్రీహరికి చక్కిలిగింతలు పెట్టి తప్పించుకుంది.

''సరే! ఇప్పుడు తప్పించుకున్నావు. మళ్ళీ దొరక్కుండ వుంటావా అప్పుడు చూడు'' అన్నాడు వెక్కిరిస్తున్న భార్యను బెదిరిస్తూ.

''చూద్దాంగా! ముందు లేవండి. లేకపోతే అత్తయ్యను పంపిస్తే అర్చనకాదు. సుప్రభాతం చదువుతారు'' అంది వస్తున్న నవ్వు ఆపుకుంటూ.

ఆ మాట నిజమే అమ్మ రావటం అంత మంచిపనికాదు అనుకున్న శ్రీహరి భార్య మాటలకు నవ్వుకుంటూ బుద్ధిగా లేచాడు.

షాపింగ్‌కు వెళ్ళిన శ్రావణికి అన్ని చీరల ముందు ఏది తీసుకోవాలో తెలియక అయోమయంలో పడింది.

చివరకు శ్రీహరే ఒక చీరను సెలక్టు చేశాడు.

''నాకయితే అన్నీ బాగానే అన్పించాయి. ఏది తీసుకోవాలో తేల్చుకోలేకపోయాను. మీరొక్క చిటికలో సెలక్టు చేశారు. ఈ చీర చాలా బాగుంది'' అంది మెచ్చుకోలుగా భర్తవైపు చూస్తూ.

''మరేమిటనుకున్నావు. ఈ చీరలో ఎలా వుంటావో ఊహించుకున్నాను. నా మనసుకి నచ్చింది అంతే. వెంటనే తీసేసుకున్నాను'' అన్నాడు.

''ఏమయినా మీ సెలక్షన్ గొప్పది.''

''అందుకేగా మొదటి చూపులోనే నిన్ను చూడగానే ఓ.కే. చేశాను. నా జీవిత భాగస్వామినిగా చేసుకున్నాను'' అన్నాడు అనురాగ పూరితంగా చూస్తూ.

ఆ అనురాగానికి పులకించిందామె మనసు.

కబుర్లు చెపుతూ నడుస్తున్న శ్రీహరి మందుగుండు సామాన్ల కొట్టువైపు నడవటం చూసి.

''ఇక్కడికెందుకు?'' అంది అర్థం కాక.

''సామాన్లు కొనడానికి'' అన్నాడు ముందుకు నడుస్తూనే.

మనింట్లో ఇవన్నీ కాల్చే చిన్న పిల్లలు ఎవరున్నారని అని అందామని నోటిదాకా వచ్చి కూడా, సంభాషణ మరొకవైపు తిరిగే ప్రమాదం వుందని అనుకునికూడా మళ్ళీ మనసుండబట్టక ఆ మాట పైకి అననే అంది.

''చిన్న పిల్లలు వచ్చేవరకు మనమే చిన్న పిల్లలం. ఏం మనం కాల్చకూడదా అవన్నీ'' అని రకరకాల క్రాకరీస్ అన్నీ పాక్ చేయించాడు శ్రీహరి.

పండగపూట అంత ఆనందంలోనూ ఒక్కసారి చివుక్కుమంది శ్రావణి మనసు. ఈయన ఎంత సరదామనిషో. ఎవ్వరూ లేకపోతే ఇన్ని కొన్నారు. ఆయన కోరికతీర ఒక్క నలుసున్నా ఈ షాపులన్ని కొనేస్తారేమో. ఇంతగా ఆశపడుతున్న వ్యక్తి కోరిక తనవల్ల తీరుతుందా అన్న అనుమానంకూడా వచ్చిందామె మనసుకి. ఎందుకో అనుకోకుండా కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. అతనికంట పడకుండ చప్పున కొంగుతో తుడిచేసుకుంది.

తలంటుకున్న జుట్టవటంతో వదులుగా వేసుకున్న జడనిండుగా వున్న ఎర్రటి కనకాంబరాలతో పోటీపడుతున్నట్లుగా వుంది శ్రావణి ఒంటిమీద ఎర్రటిరంగు జరీ పువ్వులున్న చందేరి కాటన్ చీర. అదే కలరు జాకట్టు. చేతుల నిండుగా బంగారు గాజులమధ్య ఎర్రటి గాజులు మరింతగా మెరుస్తున్నాయి. మెడలో ఎర్ర రాళ్ళ అడ్డిగ. పచ్చటి ఆమె శరీరానికి ఎరుపు రంగు చీరె ఎంతో వన్నెతెచ్చినట్లయింది.

కొత్తచీరలో భార్య అందం మరింత ఇనుమడించి దివినుండి, భువికి దిగివచ్చిన అప్సరసలా తోచింది శ్రీహరి కళ్ళకు.

''ఈ చీరలో ఎలా వున్నాను?'' అంది.

''అచ్చం నరకాసురుడిని వధించిన సత్యభామలా, ఈ ఇంటి గృహలక్ష్మిలా, మరొక మాట చెప్పాలంటే నా మదినేలే శ్రావణలక్ష్మిలా'' అన్నాడు నవ్వుతూ.

''అబ్బా! ఏమిటివాళ అయ్యగారికి కవిత్వం వస్తోంది'' అంది నవ్వుతూ.

''కావ్య నాయికలా అందాలు వెదజల్లే నిన్ను చూస్తుంటే కవిత్వం రాక మరేమొస్తుంది.''

''మీ పొగడ్తలకేం కానీ ముందు నన్ను దీవించండి'' అంటూ తనకు నమస్కరిస్తున్న భార్యను రెండు చేతులతోనూ పైకెత్తి ప్రేమగా గుండెలకు హత్తుకున్నాడు.

''అతని కౌగిలిలో తన్మయావస్థకు లోనవుతూ తమకంగా కళ్ళు మూసుకుని ''ఏమని దీవించారు?'' అంది మెల్లగా.

''జన్మ ఉన్నంతవరకు నువ్వే నా భార్యవి కావాలని'' అన్నాడు మృదువుగా ఆమె తల నిమురుతూ.

''నా కోరిక కూడా అదే'' అంది పారవశ్యంగా.

''మరి మా అమ్మ ఏమని దీవించింది'' అన్నాడు ఆసక్తిగా.

''ఈ ఇంటి నిండుగా పిల్లలతో కళకళలాడేటట్లుగా చెయ్యమని'' అంది నవ్వి.

శ్రీహరి కూడా నవ్వేశాడు భార్యతో కలిసి.

సందె చీకట్లు ముసురుకునే వేళ ప్రమిదల నిండుగా చమురుపోసి దీపాలు వెలిగించి ఇల్లంతా అలంకరిస్తుంటే భార్యకు సాయంగా తను కొన్ని పెట్టాడు శ్రీహరి.

మరికొన్ని కేండిల్స్ వెల్గించి డాబాముందు అందంగా వుంచాడు.

దీపాల వెలుగులో ''శ్రీ భాగ్'' ఎంతగానో మెర్సిపోతోంది. ''చూశారా మనిల్లు ఎంత కళకళలాడిపోతోందో దీపాల ఐశ్వర్య'' అంది సంబరంగా శ్రావణి.

''దానికి కారణం దీపాలొక్కటే కాదు'' అన్నాడు.

''మరి?'' అంది శ్రావణి.

''నువ్వు కూడా'' అన్నాడు.

''నేనా?'' అందిఆశ్చర్యంగా.

''అవునోయి అందాల శ్రీమతీ నువ్వు వచ్చాక మా ఇంట్లో జరుగుతున్న తొలి దీపావళి పండుగ ఇదేగా, గాజులచేతో హడావిడిగాతిరుగుతు నువ్వు నిజంగా దీపాలు వెలిగిస్తుంటే అదినిజంగా కొత్త శోభే తెల్సునా?'' అన్నాడు.

మరీ అంతగా పొగుడుతుంటే సిగ్గనిపించింది శ్రావణికి.

భయపడుతున్న శ్రావణిని దగ్గరుండి మరీ కాల్పించాడు శ్రీహరి.

అలా ఒకరినొకరు హాస్యాలాడుకుంటూ, సరదాగా, ఆనందంగా గడిపే కొడుకు కోడలిని చూస్తూ మురిసిపోతున్న రమణమ్మ, తన మనసులోని కోరిక కూడా తీర్చమని వేడుకుంది దేముడిని.

8

ఆ రోజు ఉదయం నూతి దగ్గర వాంతి చేసుకుంటున్న కోడలిని చూసి ఏదో అర్థం చేసుకున్న రమణమ్మ ఆనందంగా వెళ్ళి కొడుకుతో చెప్పింది.

అంతే! శ్రీహరి ముఖం పుచ్చపువ్వులా వెల్గిపోయి భార్య దగ్గరకు పరుగుతీశాడు.

''శుభవార్త'' అని రామాలయంలో పూజ జరిపించాలంటూ అప్పటికప్పుడే పరుగెత్తింది రమణమ్మ.

ముఖం కడుక్కున్న తనను రెండుచేతులతో అమాంతం చంటిపిల్లని మాదిరి ఎత్తుకు తీసుకు వెడుతున్న అతనివంక విస్మయంగా చూస్తూనే దింపమని గొడవ చేసింది.

''శ్రావణి! నువ్వింక ఇంట్లో ఏ పనీ

ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



అసూయకు ప్రతిఫలం

విశ్రవుని కుమారుడు వైశ్రవణుడు ఉత్తముడు. అతనికి కుబేరుడు, రాజ రాజు, ధనాధిపుడు అనే చాలా పేర్లు ఉన్నవి. తండ్రి అతనిని లంకలో నివసింపగోరి పుష్పక విమానాన్ని కూడా ఇచ్చాడు. కుబేరుణ్ని, అతని సవతి తమ్ముడైన రావణుడు బెదిరించి లంక నుంచి వెళ్లగొట్టాడు. తండ్రి ఆజ్ఞను అనుసరించి కుబేరుడు కైలాస పర్వతానికి పోయి, శివుని ఆశ్రయం పొంది అలకా నగరాన్ని పాలిస్తూ ఉండేవాడు.

మంచి గుణాలు ఎన్ని ఉన్నా, ఒక్క చెడ్డ గుణం ... అది ముప్పు తెచ్చి పెడుతుంది. అది కుబేరుడిపట్ల యదార్థమయింది. అతడు శివుణ్ని చూచినపుడు, ఆయన ప్రక్కనే ఉన్న పార్వతీ దేవిని చూసీ చూడనట్లు ఒక కన్నుతో చూచి, ఆమె సౌందర్యానికి ఆశ్చర్యపోయాడు. దేవ లోకంలోని ఏ అందకత్తె ఆమె కాలి గోటికి పోలరని గ్రహించాడు. "పర్వత పుత్రికి యింత చక్కదనమా? ఈ సౌందర్యం ఏ దేవ వనితకయినా ఉంటే బాగుండేది" అని అతడు అసూయపడ్డాడు. అతని అభి ప్రాయాన్ని గిరిజా దేవి గ్రహించింది. కోపం వచ్చి ఆమె "నీవు ఏ కంటితో నన్ను చూచావో, ఆ కన్ను పోవుగాక!" అని శపించింది. కుబేరుడి కన్నొకటి పోయింది.

కుబేరుడు తన తప్పు తెలుసుకుని మిక్కిలి పశ్చాత్తాపం పొందాడు. తిరిగి తన నేత్ర దృష్టిని సంపాదించడానికి మహేశ్వరుని అనుగ్రహం సంపాదించే సంకల్పంతో ఆ దేవ దేవుని గురించి శైవ నియమానుసారంగా హిమ వత్పర్వతపు ఉత్తర శిఖరమున చాలా ఏండ్లు తీవ్రంగా తపస్సు చేశాడు. ఆ తపస్సు మహేశ్వరునికి మిక్కిలి సంతృప్తిని కలిగించింది. ఆయన కుబేరునికి ప్రత్యక్షమయి "నీ తప స్సును మెచ్చుకున్నాను. నీకు నాతో సమానమైన ప్రభావాన్ని ఇస్తున్నాను. నా స్నేహాన్ని కూడా స్వీకరించు. నీకు పోయిన దృష్టి లభిస్తుంది. కాని, ఏ కంటితో దేవిని చూశావో, ఆ కన్ను నేల దుమ్ముతో ఆవృతమైన జ్యోతి వలె గోరోచన వర్ణం కలిగి ఉంటుంది. నీ రెండు కన్నులూ ఒక్క రంగులో ఉండవు. ఇది నీ అసూయకు సూచ కంగా ఉంటుంది. దీనిని బట్టి నీకు ఏక పింగనయనుడు - ఏకపింగుడు - అనే పేర్లు వాడుకలోకి వస్తాయి." అని చెప్పాడు.

కుబేరుడికి తన కన్నుతో పాటు అధికంగా - మహేశ్వరుని మైత్రీ, అతనితో సరియైన ప్రభావం లభిం చాయి.

అయితే - అతని పింగాక్షి అతని అసూయకు చిహ్నంగా నిలిచి పోయింది. ✱

చెయ్యటానికి వీల్లేదు. మనం రేపే డాక్టరు దగ్గరకెళ్ళి మందులు రాయించుకొద్దాం. అవును దొంగా నాకే విషయం ఇన్నాళ్ళు చెప్పలే దెందుకని" అని హుషారుగా ఏదేదో మాట్లాడు తున్న అతని మాటలు ఒక్కటికూడా అర్థంకాని శ్రావణి బిత్తరపోయి చూస్తూ–

''ఏమండీ మీకేమయింది ? ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు'' అంది.

''నాకేం కాలేదు. అయింది నీకే మనింట్లోకి బుజ్జి పాపాయి రాబోతున్నాడుటగా! ఇంకా దాస్తావెందుకు ?'' అన్నాడు నవ్వుతూ.

''ఎవరు చెప్పారు ?'' అంది అసహనంగా.

''అమ్మ'' అన్నాడు.

''ఇది మరీ బాగుంది. నాకు తెలియ కుండానే ? ఏమిటండీ ఇదంతా. నాకేం కాలేదు. నేను ఎప్పటిలాగే వున్నాను. మీరు విన్నది నిజంకాదు'' అంది.

''మరి ఉదయం నూతి దగ్గర,'' అంది అనుమానంగా అప్పుడే గుడి నుండి వచ్చిన రవణమ్మ సీరసంగా.

''ఛా ! అదేం కాదత్తయ్యా! రాత్రి రెండో

శ్రావణి

ఆట సినిమాకి వెళ్ళి వచ్చాక భోజనం చేశాంకదు. అరగక అలా అయింది. అంతకంటే ఏ విశేషం లేదు'' అంది.

ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయిందావిడ.

శ్రీహరి ముఖం మాత్రం గాలిపోయిన బెలూన్‌లా వడిలిపోయింది. ముభావంగా వుండి పోయాడు.

శ్రావణికి కూడా ఒక రకంగా సిగ్గు, మరొక రకంగా అభిమానం అన్పించింది. ఎంతో ఆశ పడిన వాళ్ళను అలా చిన్నపర్చటం ఆమె మనసు కదోలా అన్పించింది.

''ఏమండీ కోపం వచ్చిందా ? మిమ్మల్ని నిరాశ కల్గించాను. నన్ను క్షమించండి'' అంది అతడి పక్కగా కూర్చుంటూ.

లోపల బాధగా వున్నా పైకి లేని నవ్వు తెచ్చుకుని ''అబ్బే దాన్దేముంది ఈసారి అబద్ధ మయినా మరొకసారి నిజం కాదేమిటి'' అన్నాడు. శ్రీహరి.

పదినిమిషాలపాటు ఇద్దరూ నిశ్శబ్దంగా వుండిపోయారు.

''మనం ఒకసారి డాక్టరు దగ్గరకు వెడితే మంచిదేమో అన్పిస్తోంది'' అన్నాడు.

''ఎందుకుట ?''

''అవసరమయితే ఏదన్నా మందులు...''

అతని నోటినుండి ఆ మాట పూర్తి కాకుండానే–

''ఎందుకండీ మీకే ఛాదస్తం. మనలో ఏ లోటు లేదు. మనకెవరూ చెప్పక్కర్లేదు కొందరికి వెంటనే పుడుతారు. మరికొందరికి ఆలస్యం అవుతుంది. మన విషయంలో బహుశా అదే అయివుంటుంది'' అంది.


''అలాకాదు శ్రావణి ఒకసారి వెడితే ఏం పోయింది.''

''మీరా విషయాన్ని గురించి అంత ఇది కాకండి. త్వరలోనే మనకీ అటువంటి అవకాశం రావచ్చు'' అంది.

భార్య మాటలకు ఎదురుచెప్పలేక పోయాడు శ్రీహరి.

ఉదయం జరిగిన సంఘటన నిజమయితే బాగుండేదేమోనని పదే పదే అతని మనసుకు అన్పించసాగింది.

(ఇంకా వుంది)



వలయం

కుప్పాల వెంకట సుబ్బారావు

‘‘సీతమ్మగారూ . సీతమ్మగారూ...’’ అన్న పోస్ట్‌మాన్ కేకకి ఆత్రంగా బయట కొచ్చింది సీతమ్మ.

పోస్ట్‌మాన్ చేతిలో ఎయిర్ మెయిల్ లెటరు.

ప్రాణం లేచొచ్చినట్టయింది ఆమెకి.

గత వారం రోజులుగా ఈ ఉత్తరం కోసమే ఎదురు చూస్తోందమె.

‘‘సింగపూర్ నుంచమ్మా’’ అన్నాడు పోస్ట్‌మాన్.

‘‘మరే’’ అంటూ ఉత్సాహంగా అందుకొంది సీతమ్మ.

లోపలికెళ్ళి కవరు చించింది.

‘‘అమ్మా ...

విజ్జికి సంబంధం చూస్తున్నామని వ్రాశారు. బహుశః అది కుదరొచ్చనీ వ్రాశారు ఆ సంబంధం ఏమైందో తెలుసుకోవాలని చాల ఆత్రంగా వుంది నాకు.

విజ్జి ఉత్త అమాయకురాలు. వయసొచ్చినా ఇంకా దానికి పసితనం వదల్లేదు. దాన్నిచ్చే దగ్గర ఒకటికి పదిసార్లు ఆలోచించవలసిన అవసరం వుంది. కాస్త కలిగిన వాళ్ళకీ, మంచి వాళ్ళకీ ఇస్తే మన బాధ్యత తీరుతుంది. అదీ సుఖపడుతుంది. దాని సుఖంకంటే మనకు కావలసిందేముంది? కొద్ది నెలల్లో నేనెలాగూ వస్తాను, ఈలోగా పెళ్ళికి మీరు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయగలరు. డబ్బు విషయంలో ఏమీ సంకోచించవద్దు’’.

అదీ సారాంశం.

కొడుకు ప్రసాద్ వ్రాసిన ఆ ఉత్తరాన్ని మళ్ళీ మళ్ళీ చదివింది సీతమ్మ. తామందరినీ వదలి...ఈ దేశాన్నే వదలి . ఎక్కడో సముద్రాల కావల తమ కోసమే ఆలోచిస్తూ...తమకోసమే కలవరిస్తోన్న తన ముద్దుల బిడ్డడి హృదయ సౌందర్యాన్ని ఆ అక్షరాల చాటున చూస్తో మళ్ళీ మళ్ళీ సీతమ్మ ఆ ఉత్తరాన్ని చదివింది.

పిచ్చితండ్రి...ఇప్పుడెలా వున్నాడో...ఏం చేస్తున్నాడో...దాదాపుగా రెండేళ్ళు కావొస్తోంది

వాడిని చూచి. ఇక్కడ షిప్‌యార్డ్‌లో ఫిట్టర్‌గా ఉద్యోగం చేస్తుండేవాడు. అనుకోకుండా సింగపూర్ షిప్‌యార్డ్‌కి వెళ్ళే అవకాశం వచ్చింది. అంతే, అన్నీ లెక్కలు గట్టాడు. రెండేళ్ళ కాలంలో ఎంతలేదన్నా నలభై యాభై వేలు మిగిలించవచ్చు చెల్లెలు పెళ్ళి చేయడానికి, ఇంటి మీదవున్న అప్పు తీర్చడానికి, తమ్ముడిని ఆఖరు చెల్లినీ కాలేజీలో చదివించడానికి, ఇంత కంటే మంచి అవకాశం రాదు. ఇది అనుకోని అదృష్టం !

తనతో ఆ మాటే అన్నాడు.

కానీ...

తిరిగొచ్చాక, వాడికి తిరిగి ఇక్కడ ఉద్యోగం వుండదు. మళ్ళీ ఎక్కడో దేవులాడాలి. పెద్ద చెల్లెలు పెళ్ళీ, తమ్ముడూ ఆఖరు చెల్లెలి చదువులూ గట్టెక్కినా, వాడి జీవితం తిరిగి కష్టాల పాలవుతుంది. తనవాళ్ళ జీవితాల్లో వెలుగు నింపడంకోసం తన జీవితం క్రొవ్వొత్తి చందంగా మారుతుంది.

అందుకే... ''నువ్వు సాహసం చేస్తున్నా వయ్యా. ఏదెలా జరగాలో అలాగే జరుగుతుంది. వాళ్ళకోసమని, నీ జీవితాన్ని త్యాగం చేయొద్దు'' అంది తను.

''అంతమాటెందుకమ్మా. ఇది బాధ్యతే తప్ప త్యాగం కాదు. నువ్వొప్పుకుంటే నేను మిగతా ఏర్పాట్లు చూస్తాను'' అన్నాడు.

ఇంటి యజమాని తమ నర్వాంతరంగా వదిలేసి కాలంచేశాక, కంపెనీవాళ్ళు ఆయన వారసుడిగా, ఇంటికి పెద్దనాడయిన ప్రసాద్‌కి ఉద్యోగం ఇచ్చారు. సంసార భారాన్ని తన లేత భుజాలమీదకి ఎత్తుకోవలసి వచ్చింది ప్రసాద్‌కి.

వాడి ఆలోచనంతా చెల్లెలి పెళ్ళి చేయాలని.

పెద్ద చెల్లెలంటే వాడి కమితమైన ప్రేమ. దాన్ని ఎక్కడో అందలం ఎక్కించాలని వాడి తాపత్రయం.

ఈ వరకట్నాల బజారులో, వరుళ్ళ వేలం పాటలో ఏ రాజకుమారుడినో తన చెల్లెలుకోసం కొనాలనీ, అందుకు తన శ్రమనీ, శక్తినీ ధార పోయడానికి సిద్ధపడి... ఈ పుట్టి పెరిగిన వూరునీ, నేలనీ వదలి, సముద్రాలుదాటి అక్కడ రేయింబవళ్ళు కార్ఖానాలో కష్టపడుతున్నాడు.

కొడుకు పడుతున్న అవస్థలు తలపుకు రాగానే సీతమ్మ కళ్ళు తడిబారాయి. హృదయం భారమైంది.

క్రమేణా ఆమె ఆలోచనలు, విజ్జికిచూసిన సంబంధంవైపుకి మళ్ళాయి.

విజ్జికి చూసిన ఆరో సంబంధం ఇది.

అన్ని సంబంధాలలోకీ, అన్ని విధాలుగా మెరుగ్గా అన్పించింది ఇదే !

ఈ సంబంధాన్ని ఖాయం చేసుకున్న ఆ రోజు కళ్ళముందు కదులాడింది.

* * *

పెళ్ళికొడుకు పోర్టులో ట్రేడ్స్‌మన్. ఇద్దరు తమ్ముళ్ళూ, ఇద్దరు చెల్లెళ్ళూ వున్నారు. అందరూ చదువుకుంటున్న వాళ్ళే. తండ్రికి కూడ పోర్టులోనే ఉద్యోగం. సొంత ఇల్లు వుంది. పెళ్ళికొడుకూ, తండ్రీ, తల్లీ, పెళ్ళిపెద్దా, మరొకరెవరో వచ్చారు.

పెళ్ళిచూపుల తతంగం అయింది.

పిల్లా పిల్లాడూ ఈడూ జోడుగా వున్నారు.

పరస్పరం సంబంధం నచ్చింది.

ఇక 'వేలంపాట' మొదలయింది.

''వీళ్ళ స్థితిగతు లేమిటో మీకు ముందే మనవి చేసుకున్నా గదా! అన్నీ తెలినవారు. పెద్దవారు. కష్టసుఖాలెరిగినవారు. కట్నం సంగతి మీరే ఇంతని చెప్పండి'' అన్నాడు పెళ్ళిపెద్ద.

పెళ్ళికొడుకు తండ్రి మీసం సవరించు కున్నాడు.

పెళ్ళికొడుకు తల్లి బింకంగా చూస్తోంది.

పెళ్ళికొడుకు తలొంచుకున్నాడు.

సీతమ్మ గుండెలదురుతున్నాయి.

ఆయన నోటి నుంచి ఏమాట వినవలసి వస్తుందో ...

ఆయన నోరు పెగిలింది : ''ప్రత్యేకం చెప్పేదేముంది ? ఈ మధ్యే ఓ సంబంధం వచ్చింది. అన్ని రకాలుగా బాగానే వుంది. ముప్ఫై వేలిస్తామన్నారు.'' బాంబు ప్రేలనే ప్రేలింది.

''ఆడపడుచులకు ఒక్కొక్కళ్ళకీ వేయి నూటపదహార్లు, పెళ్ళికొడుక్కి వాచీ, ఉంగరం, ర్యాలీ సైకిలు, సూటుకో వెయ్యినూటపదార్లు, డబల్ కాటూ పరుపూ వగైరా లాంఛనాలు ఎలాగూ వుంటాయనుకోండి'' పెళ్ళికొడుకును కన్న మాతృమూర్తి మాటలవి.

''మేం నలభై అడిగాం. పోనీ ముప్ఫై యయిదు ఇవ్వామన్నాం. వాళ్ళు తూగలేమన్నారు'' అందుకే అది తప్పిపోయిందని తేల్చాడు తండ్రి.

పెళ్ళిపెద్ద, 'మహా అయితే ఏ పాతిక వరకో వుండొచ్చు' అన్నాడు అంతకు ముందు సీతమ్మతో.

ఇప్పుడీ మాటలు వింటున్న సీతమ్మకి కళ్ళు బైర్లు కమ్ముతున్నట్టయింది.

పెళ్ళిపెద్ద తన అంచనా ఘోరంగా తప్పి నందుకు కాబోలు... ఆయన మొఖం మ్లాన మయింది.

ఇంటాయన బ్రతికున్న రోజుల్లో ఈయనా ఆయనా స్నేహితులు. ఆ అనుబంధాన్ని పురస్క రించుకొని ఈ తతంగానికి పెళ్ళిపెద్దగా ఆయన కార్యభారాన్ని మోయడానికి సిద్ధపడ్డాడు.

ముందుగా ఆయనే తెప్పరిల్లుకొని, ''తమరలా అంటే మేమేం మాట్లాడగలం. ఒక్కసారి ఆ సీతమ్మ తల్లి మొఖం చూడండి. చిన్నవాడైనా, చెల్లెలి పెళ్ళి చేయాలన్న ఆరాటంతో అష్టకష్టాలు పడుతున్న ఆ అబ్బాయి గురించి ఒక్కసారి ఆలోచించండి.

ఈ ఇంటి సాంప్రదాయం... మంచితనం ...దృష్టిలో వుంచుకోండి. మీరూ ఆడపిల్లలున్న తల్లిదండ్రులే గదా ! ... మరొక్కసారి ... '' కంటనీరు పెట్టలేదు, కాళ్ళు పట్టలేదు తప్ప... మనసుంటే కరిగేలా... రాళ్ళైనా కరిగేలా ... ప్రాధేయపడ్డాడాయన.

అవతలి వాళ్ళలో ఏ పాప చింతన మెదిలిందో, ఏ హృదయ స్పందన కలిగిందో ... పాతికవేలకి దిగారు. లాంఛనాలలోనూ కొద్దిగా మినహాయింపు.

ఆ మాత్రానికే సంతోష మన్పించింది సీతమ్మకి.

పెళ్ళి పెద్ద తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు.

సంబంధం సెటిలయింది.

* * *

తన 'బాండు' కాలం పూర్తయి పెళ్ళి నాటికి ప్రసాద్ కూడ వచ్చాడు.

సంబంధం సంగతులు స్వయంగా తెలుసు కొని తృప్తిపడ్డాడు.

తన కోరిక నెరవేరినందుకు ఆనంద మయ్యింది.

ప్రసాద్ హుషారూ, చెల్లెలంటే అతను చూపే ఆప్యాయతా, అనురాగం అన్నీ చూశాక మగ పెళ్ళి వారికి సరికొత్త కోర్కెలు పుట్టు కొచ్చాయి.

పెళ్ళి 'కళ్యాణ మండపం'లో జరిపిస్తే బావుంటుందన్నారు. మంచి బ్యాండు మేళం వుంటే బావుంటుంది అన్నారు. రెండు మూడు రీల్సు కలర్ ఫోటోలు లాగితే బావుంటుందన్నారు. వచ్చే బంధు మిత్రులకి టేబిల్ మీల్స్ అరేంజ్ చేస్తే బావుంటుందన్నారు.

ఉప్మాలో జీడిపప్పులు, లడ్డూల్లో కిస్‌మిస్‌లూ ఎక్కువేస్తే బావుంటుందన్నారు. అది కోరికల సముద్రం. దాని కంతూ దరీలేదు.

ప్రసాద్ కొక్కటే ఆలోచన. అది తన చెల్లి పెళ్ళి.

తానేంచేస్తున్నా అది చెల్లి పెళ్ళి గురించే చేస్తున్నాడు.

ఇదంతా ఆమె ఆనందం కోసం... ఇదంతా ఆమె సౌభాగ్యం కోసం ... తన చిన్నారి చెల్లెలు పచ్చగా పదికాలాలపాటు వర్ధిల్లాలి. అంతే.అంతే.


అంతటా తానే అయి, ఎక్కడా ఏ లోపం జరగకుండా తన శక్తినీ, తాహతునీ గూడా ఆలోచించనుండా చెల్లెలు పెళ్ళి ఘనంగా పూర్తిచేశాడు ప్రసాద్.

అతను పడుతున్న తాపత్రయానికి, అతను చేస్తోన్న త్యాగానికి ఆ తతంగం అయ్యేదాకా సీతమ్మ కళ్ళు చెమరుస్తూనే వున్నాయి.

* * *

కాలం మరికొంత ముందుకెళ్ళింది.

ప్రసాద్ ఇప్పుడో ప్రవేటు ఫర్మ్‌లో సూపర్‌వైజర్‌గా వుంటున్నాడు



వలయం

అతని తమ్ముడూ, ఆఖరి చెల్లెలూ కాలేజీల్లో చేరారు.

జీవితనౌక ఒడిదుడుకులకి తట్టుకొని, ఇప్పుడు సాఫీగా ప్రయాణం సాగిస్తోంది.

ప్రసాద్‌కి వివాహం చేయాలన్న తలంపు కలిగింది సీతమ్మకి.

సహృదయుడూ, బుద్ధిమంతుడూ, గుణవంతుడూ అయిన తన కొడుకు చేయందుకునే ఆ అదృష్టవంతురాలెవరో ... ఎంత అదృష్టం చేసుకు పుట్టిందో ఆ అమ్మాయి ...

తాను మరీ ఆశపోతేం కాదు.

కట్నం ఏ ముప్ఫై వేలో అయినా ఒప్పుకుంటుంది. ఉత్త ట్రేడ్స్‌మన్ అయిన అల్లుడికే దాదాపు నలభై వేలకు పైగా ఖర్చు పెట్టారు తాము. సూపర్‌వైజర్ అయిన తన కొడుక్కి ముప్ఫై వేలంటే అది చాల తక్కువన్న మాటే కదూ !

ఆ ముప్ఫై వేలతో ఆఖరుదాని పెళ్ళి చేయాలి !

దాంతో ఈ ఇంటి సమస్య తీరినట్టే.

ఈ బ్రతుకు ధన్యమైనట్టే !

సీతమ్మ ఆలోచనలు ఆ విధంగా సాగుతున్నాయి.

ఓ మామూలు 'అమ్మ'గా ఆమె రాత్రింబవళ్ళు తన కొడుకు పెళ్ళి గురించే వూహిస్తోంది ... ఆలోచిస్తోంది.

ఆమె వూహలు... ఆలోచనలు...ప్రసాద్‌కి అర్థమవుతున్నాయి. కానీ అతని మనసులో ఏముందో ఓ పట్టాన సీతమ్మకే తెలీడంలేదు.

ఓ శుభదినాన ...

తన కళ్ళెదురుగా కన్పించిన దృశ్యానికి స్థాణువై నిలబడపోయింది సీతమ్మ.

ఆమె కెదురుగా ప్రసాదూ, అతని చిటికెన వ్రేలు పట్టుకొని ఓ అమ్మాయీ ... ఇద్దరి మెడలలో పూలదండలు ...

జరిగిందేమిటో తెలియడానికి అరక్షణం పట్టలేదు.

కానీ ... తెలిసిందాన్ని అర్థం చేసుకోవడానికే ఆమె మనసు గందరగోళమవుతూంది.

ఇది నిజమా !

తన కొడుకు ప్రసాద్...తనతో ఒక్క మాటైనా చెప్పకుండా...ఇలా ఎవరినో పెళ్ళి చేసుకొని...ఏమిటిదంతా...

''అమ్మా...'' అన్నాడు ప్రసాద్.

ఇహలోకంలో కొచ్చింది.

''క్షమించమ్మా! నీకు తెలియకుండా ఇలా పెళ్ళి చేసుకున్నందుకు మన్నించు. నీకు ముందే చెబితే, ఎందుకో ఈ పెళ్ళి జరగదనిపించింది. ఎంతైనా నువ్వు 'అమ్మ'వి. మామూలు 'అమ్మ'వి! నీ కొడుకు పెళ్ళి నలుగురిలో వైభవంగా జరగాలని, కట్నాలూ కానుకలూ దండిగా రావాలని ... నువ్వూ కోరతావు... ఆశిస్తావు. నీ కోర్కెలూ...ఆశలూ...కొంతలో కొంత ఎరిగిన వాడిని కావడం వల్ల...నా అభిప్రాయం...ఆలోచన ముందుగా నీకు చెబితే అనవసరమైన వాగ్వివాదం అవుతుందని...నీ మనసు నొప్పించిన వాడినవుతానని అన్పించింది. అది జరగబోయే పనికి ఆటంకమవుతుందని తోచింది.

అమ్మా! ఓ ఆడపిల్ల పెళ్ళి చేయడానికి మనం ఎన్ని అవస్థలు పడ్డామో, మ్రింగలేక కక్కలేక ఎంత నరకయాతన అనుభవించామో, ఈ జీవితానికిక చాలన్నట్టుగా ఎంత బాధని మూటగట్టుకున్నామో నువ్వెరుగుదువు గదా! సాధారణంగా అన్ని ఇళ్ళలోనూ అందరి ఆడపిల్లల తల్లిదండ్రులకిది అనుభవైకవేద్యమే అయినా, తిరిగి తమ మగపిల్లల పెళ్ళి దగ్గరకొచ్చేసరికి అవన్నీ మర్చిపోతారు. తిరిగి మాయలో పడతారు. తిరిగి కట్నాలూ కానుకలూ కోరతారు. తిరిగి చరిత్ర పునరావృతం అవుతుంది. ఇదో వలయం. దీన్ని ఎక్కడో అక్కడ ఛేదించాలి...భేధించాలి... ఈ చరిత్ర మన ఇంట్లో పునరావృతం కాకూడదని నేనీ పని చేశాను. ఆదర్శవంతమైన పెళ్ళి...ఏ కట్న కానుకలూ ఆశించకుండా... ఏ పెళ్ళి దుబారాలు కోరకుండా ..చేసుకున్నాను. తప్పు చేశానా అమ్మా?''...

కొడుకు వంకే తదేకంగా చూస్తుండిపోయింది సీతమ్మ.

కళ్ళ ఎదుట కొడుకు మహోన్నతంగా, తానందుకోలేనంత ఎత్తుకెదిగి కన్పిస్తున్నాడు.

ఆమె హృదయం వెన్నలా కరుగుతోంది.

ఆమె కళ్ళంట కన్నీరు ధారలుగా కారుతోంది.

''అమ్మా!–నేనిలా చేశానని బాధ పడుతున్నావు గదూ.. ''

''లేదురా... ఇది బాధకాదు... ఆనందం!.. నీలాంటి బిడ్డను కన్నందుకు ఆనందిస్తున్నాను. గర్విస్తున్నాను. చెప్పేవాళ్ళేగాని చేసేవాళ్ళు లేని ఈ లోకంలో నీలాంటి బిడ్డను కన్నందుకు గర్విస్తున్నానయ్యా !''

మనసు లోతుల్లోంచి మాటలు పొంగి వచ్చాయి.

ఆ వధూవరులిద్దరూ తల్లి కాళ్ళకు నమస్కరించారు.

ఆమె ఆనందభాష్పాలే వాళ్ళకు అక్షింతలయ్యాయి. ★

సైకిళ్ళలో ఆరవస్థానం !

భారతదేశం ఏటికి అరవై లక్షల సైకిళ్ళు తయారుచేస్తూ ఆ పని చేసే ప్రపంచదేశాల్లో ఆరో స్థానం ఆక్రమించిందట. సైకిల్ విడి భాగాలే సుమారు 124 కోట్ల కిమ్మత్తుకు తయారు చేస్తోందట భారతదేశం. మొత్తం దేశంలోని సైకిలు తయారీ కంపెనీలలో 83 శాతం పంజాబుకు చెందిన లూధియానాలోనే వున్నాయట. జి హ !

రచయిత్రిగా మారిన గాయని !

బ్రిటనుకు చెందిన లెన్నెడిపాల్ అనే వో వృద్ధగాయని తను నమ్ముకున్న విద్య తనకు అన్నంపెట్టకపోడంతో, చిత్రెత్తి వో కొత్త పథకం వేసిందట. ఆమె తన నునులేత యవ్వనం లోనూ, ముదిరిన యవ్వనంలోనూ నడిపిన ప్రేమాయణాలన్నీ కథలు కథలుగా రాస్తే వో పత్రికవారు మూమ్మని అచ్చేస్తామని ముందు కొచ్చి మన లెక్కల్లో అయిదు లక్షల రూపాయలు ఎడ్వాన్సుగా యిచ్చారుట.

నిద్రపోని మనిషి !

యు. యస్. ఎ. న్యూజర్సీ ట్రెంటన్‌కు చెందిన ఆల్ హార్బిన్ తన 94 ఏళ్ల జీవితంలో వో నిమిషమైనా కునక లేదని చేసిన ప్రకటన కాతన్ని కోతలరాయుడుగా జమకట్టిన కొందరు డాక్టర్లు దీనంతు చూస్తామని కొన్ని వారాలు షిఫ్టు సిస్టమ్ మీద అతనింట్లో మకాం వేసి, కాసారట. ఆ హార్బిన్ నిద్రపోక పోడమేగాక, కన్ను మూత కూడా పడలేదట. దాంతో హ్వామన్ బీర్లైత్లే అని వారావలిస్తూ వొప్పు కున్నారట. ఈ ఆల్ హార్బిన్ 1947 జనవరి మూడోతేదీన తన 94 వ ఏట చనిపోయాడట.



ఫాలాక్షుని డైరి

స్కూటర్‌ల దొంగగా మారిన పోస్టు గ్రాడ్యుయేట్ !

వరంగల్లుకు చెందిన వి. కృష్ణ అనే వో యం. కాం. ప్యాసయిన వ్యక్తి ఉద్యోగం దొరక్క, కోటి విద్యలూ కూటి కోసమేనన్న ఆర్యోక్తిని వొంటికి పట్టించుకుని హైదరాబాదు వెళ్ళి అక్కడ చిక్కడపల్లి ప్రాంతంలో స్కూటరు దొంగతనాలు చేస్తూ స్థిరపడ్డాడట జీవితంలో. అయితే యీ విద్య దేశం మెచ్చనిదేగాక, ఒప్పనిదీ అయినందువల్ల తన భార్యతో జూన్ 20వ తేదీన పోలీసులకు దొరికిపోయాట్ట.

కురుపులకి కారణమైన బావినీరు !


మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూరు తాలూకా కాశీపురం అనే గ్రామంలోని వో దిగుడు బావిలో నీరు త్రాగిన ఆ వూరు జనాభాలో చాలా మందికి వొంటిమీద నారి కురుపులు విపరీతంగా లేచాయట. పద్నానుగొందల జనమున్న ఆ గ్రామంలో సుమారు 400 మందికి యీ రకం కురుపులు విపరీతంగా లేచాయిట. దీనిక్కారణ మా దిగుడు బావిలోని నీరే అని తెలిసినా, నీటికి వేరే గత్యంతరం లేక ఆ నీరే వాడుతున్నారటా గ్రామవాసులు—శ్రీరామ రక్ష.

అతిమూత్ర రోగుల చేతి గడియారాలు !

సోవియట్ యూనియన్ యెనేస్క బయలో రుషియా అనే వో చోట వో పెద్ద కంపెనీ కొత్తరకం వాచీలు కనిపెట్టిందట. ఆ వాచీ డయబెటిస్ (అతిమూత్ర వ్యాధి) రోగులు చేతికి కట్టుకుంటే అది వారి నాడి మండలాన్ని, దాని స్థితిగతులనూ పరికిస్తూ ఇన్సులిన్ ఇంజక్షను అవసరమైన కాలాన్ని అలారం కొట్టి తెలియ జేస్తుందట.


తరిగిపోతున్న అరణ్యాలు !

భారత దేశంలోని భూభాగంలో కేవలం 11 శాతమే అరణ్య భాగంగా వుందట. ప్రపంచ దేశాలలో 33 శాతం భూభాగం అరణ్య భాగంగా వుందట. ఇదిలా వుండగా ప్రపంచంలో ఏటికి 2,50,000 చతురపు కిలోమీటర్ల అరణ్య భాగాన్ని నివాస స్థలాలుగా తప్పనిసరి పరిస్థితులలో మార్చేస్తున్నారట. ప్రపంచ క్షేమానికి వనరులు, వృక్షాలూ అత్యవసరమనీ వారే చెప్తున్నారు కదా !



విమానయానంలో పదవ స్థానం !

భారతదేశంలో రోజుకు ఎంతలేదన్నా ఇరవై మూడు వేలమంది విమాన ప్రయాణీకులు లెక్కలు తేలుస్తున్నారట. వీరిని 72 స్థావరాలకు 55 ఎయిర్ క్రాఫ్ట్, 10 ఎయిర్ బస్సులు, 25 బోయింగ్, 12 ఏవ్రోస్, 8 ఫొక్కర్ విమానాలు చేరుస్తున్నాయట. వుదయం ఆరు నుంచి రాత్రి 10 గంటలు లోపల ప్రతి రెండు నిముషాలకూ దేశంలో ఎక్కడో వో చోట వో విమానం దిగడమో, లేక ఎగురడమో జరుగు తోందట. జూన్ నాటికి గత 10 వారాలలో ఇంజను ఫెయిల్యూరువల్ల జరిగిన ప్రమాదాలు ఆరు యీ శాఖలో లెక్కలు తేలాయట. ఇండియన్ ఎయిర్‌లైన్స్ రోజుకు లక్షన్నర మైళ్ళు గగన విహారం చేస్తుందట. ప్రపంచంలో పదో స్థానం సంపాదించిందట మన దేశం, అయినా యీ విమాన ప్రమాదాలేమి ! అందునా యీ ఇంజను చెడిపోడాలేమి అని తత్సంబంధశాఖనీ ప్రశ్నించ గలిగిన శాఖవారు ప్రశ్నిస్తున్నారట – ఏవ్వో డొంకతిరుగుడుగా వుంది కొండొకచో ! ★



(గత సంచిక తరువాయి)

ముగ్గురూ సమోసాలు తిని 'టీ' తాగి మళ్లీ ఆఫీసుకి తిరిగి వచ్చారు.

ఉష అప్పుడే తను తెచ్చుకున్న టిఫిన్ తినడం పూర్తిచేసి మంచినీళ్లు తాగుతోంది.

"నాకు 'టీ' తెమ్మని చెప్పారా ఆచారి గారూ ?" అడిగిందామె.

ఆచారి నాలిక్కొరుక్కున్నాడు.

"ఇదిగో ఈ కృష్ణతో మాటల్లోపడి మర్చిపోయాను– ఒరే హబీబ్—వెళ్లరా ! త్వరగా 'టీ' తెమ్మని చెప్పు వాడికి" హబీబ్‌ని బయటకు తరిమాడతను.

కృష్ణ మళ్లీ తన పనిలో లీనం కాబోతూంటే ఉష అతనిని పిలిచింది.

"కృష్ణగారూ ! మీ కోసం ప్రసాద్‌గారట ఫోన్ చేశారు" అంది తన సీటు దగ్గరే కూర్చుని.

"ఏమయినా చెప్పారా ?" పుస్తకాల్లోనుంచి తలెత్తి అడిగాడతను.

"సాయంత్రం తను ఇక్కడికి రావడం కుదరదట — మిమ్మల్ని ఇంటికి వచ్చేయమన్నారు."

"సరే" అనేసి మళ్లీ తన పనిలో మునిగిపోయాడతను.

కనీసం 'థాంక్స్' అనయినా అనకపోవడం చూసి ఆశ్చర్యపోయిందామె. ఎంఏ చదవాడట— ఆ మాత్రం కల్చర్ తెలీదూ ? అనుకుంది లోలోపల.

సాయంత్రం పుస్తకాల బండిల్స్ అన్నీ రిక్షాల్లో వేసుకుని స్టేషన్‌కి తీసుకుపోయాడు హబీబ్.

"హమ్మయ్య ! ఈ నెల గండం గడిచింది" అన్నాడు ఆచారి కుర్చీలో జేరగిలబడి.

ఉష నవ్వింది.

"ఇంక వారం రోజులు వరకూ మీకు రెస్ట్—కదూ ?" అడిగిందామె.

"ఆ రాజయ్య ఇంకేదో పని నెత్తిన పడేయకుండా ఉంటే" ఈలోగా ఫోన్ మోగడంతో వెళ్లి ఫోన్లో మాట్లాడ సాగిందామె. రెండు నిముషాల తర్వాత తిరిగి వచ్చింది.

"రాజయ్యేనా ?" అడిగాడు ఆచారి.

"అవును !"

"అన్నీ స్టేషన్‌కి పంపించేశామని చెప్పేశావా ?"

"ఆ !"

"మనని వెళ్ళిపొమ్మన్నాడా ?"

"అయిదింటివరకూ చూచి వెళ్ళమన్నాడు"

"అయితే ఇంక ఈరోజుకి రాడన్నమాటే— నేను వెళ్ళిపోతున్నాను– ఒకవేళ రాజయ్య వస్తే ఇప్పుడే వెళ్ళాడు అని చెప్పేయండి" అంటూ తన బాగ్ తీసుకుని వెళ్ళిపోయాడు ఆచారి.

ఉష టేబుల్ సొరుగులోనుంచి బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ గైడ్ తీసి చదువుకోసాగింది.

హబీబ్ బయట ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

కృష్ణకేమి చేయడానికీ తోచటం లేదు. టేబుల్‌మీదున్న న్యూస్ పేపర్ తీసి చూడసాగాడు.

ఎంత కాలమయిపోయింది తను బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెంచుకుని ! పేపర్లో వార్తలేమీ అర్థం కావటం లేదు.

మరి కాసేపట్లో రాజయ్య వచ్చాడు హడావుడిగా.

"ఆచారి ఏడీ ?" ఉషనడిగాడతను.

"ఇప్పుడే వెళ్ళిపోయారు "

"నిజంగా ఇప్పుడే వెళ్ళాడా– లేకపోతే అలా అని చెప్పమన్నాడా ?"

"అలా అని చెప్పమన్నారండీ !" నవ్వుతూ అందామె.

"రేపు చెప్తాను వాడి పని... అది సరేగాని ఇదిగో ! ఈ కాగితాలు అర్జెంటుగా టైప్ చేసివ్వు..." కొన్ని కాగితాలు ఆమె చేతి కందిస్తూ అన్నాడతను.

ఆమె కాగితాలు అందుకుని టైప్ చేయసాగింది.

"ఏమయ్యా ! నువ్వేం చేస్తున్నావ్ ?" కృష్ణ నడిగాడు రాజయ్య.

"ఏమీ లేదండీ ఖాళీగా కూర్చున్నాను —"

"అలా కూర్చుంటే ఎలా ! ఏమమ్మా ఉషా! ఆ ఇంగ్లీష్ ఆర్టికల్స్ అతనికిచ్చి తెలుగులో ట్రాన్స్‌లేట్ చేయించకపోయావా ?"

"మీరు చెప్పలేదని ..."

"నేను చెప్పేదేమిటి ? ఇచ్చెయ్ ముందు — నేను ఇంటికెళ్తున్నాను. అవి టైప్ చేయడం పూర్తవగానే హబీబ్‌తో ఇంటికి పంపించు. ఆ తరువాత మీరు వెళ్ళిపోవచ్చు —"

ఆమె తలూపింది.

రాజయ్య ఇంటికెళ్ళిపోయ్యాడు.

"రండి ! మీకు ఆర్టికల్స్ ఇస్తాను ..." అంది ఉష అతని వంక చూసి.

కృష్ణ ఆమెతోపాటు ఫోన్ ఉన్న గదిలోకి నడిచాడు.

ఆమె తన దగ్గరున్న తాళంచేతితో అల్మారా తెరచి లోపల ఉన్న ఓ ఫైల్ తీసి అతనికిచ్చింది.

"చూడండి — ఇలా గుర్తుపెట్టి ఉన్న ఆర్టికల్స్ ట్రాన్స్‌లేట్ చేయండి ! మిగతావి అవసరం లేదు —"

"సరే —" ఫైల్ అందుకుని మళ్ళీ తన సీట్లోకెళ్ళి కూర్చున్నాడతను.

ఏదో ఇంగ్లీష్ మాగజైన్ నుంచి కట్

జరిగిన కథ—9 : కృష్ణ సావిత్రిని ప్రేమిస్తున్నానని చెపుతాడు. అతని తత్వం తెలీని సావిత్రి తనూ అతనిని ప్రేమిస్తున్నట్లు చెపుతుంది. ప్రసాద్ ఉద్యోగంలో చేరను హైదరాబాదు వెళ్లిపోతాడు. కృష్ణ తన మాయమాటలతో సావిత్రిని లొంగతీసుకొని మోహం చాటువేస్తాడు. సావిత్రి తనకు పెళ్లి కుదిరిందని చెప్పినా కృష్ణ ఆ విషయాని కంత ప్రాముఖ్యత నీయకపోవడం ఆమెకు కలవరపాటును కలిగిస్తుంది. సావిత్రిని ఏ విధంగా వదిలించుకుందామా ! అని ప్లాన్స్ వేస్తుంటాడు కృష్ణ. కృష్ణ ఆంతర్యం తెలుసుకొన్న సావిత్రి తల్లడిల్లిపోతుంది. చెల్లెలు రుక్మిణి మరణంతో కృష్ణకు కనువిప్పు కలుగుతుంది. సావిత్రిని పెళ్లి చేసుకోడానికి నిర్ణయించుకొని వచ్చేటప్పటికి సావిత్రి ఆత్మహత్య వార్త వింటాడు. ఆమె చనిపోకముందు తనకు రాసిన ఉత్తరం చదవసాగాడు. సావిత్రి రాసిన ఉత్తరం చదివి చిత్రవధ ననుభవిస్తాడు కృష్ణ. సంగతి తెలిసికొన్న సీతారామయ్య కృష్ణను అనకాపల్లికి తీసుకొని వెళ్లిపోతాడు. కృష్ణ దిగులుతో కృశించిపోవడం చూసిన అనూరాధ అతనికి పెళ్లి చేస్తే మనుష్యులలో పడతాడేమో ! అని భర్తతో చెపుతుంది. కృష్ణ అన్న, వదినలకు భారంగా ఉండటం ఇష్టం లేక ఉద్యోగాన్వేషణకై హైద్రాబాదు వెళుతాడు. ప్రసాద్ సహాయంతో అక్కడ దీపిక పత్రికాఫీసులో ఉద్యోగంలో చేరుతాడు.

చేసిన ఆర్టికల్స్ అవి. రెండు మూడుసార్లు క్షుణ్ణంగా చదివి అనువాదం చేయడం ప్రారంభించాడను.

ఆమె టైపు చేయడం ముగిసేసరికి అయిదున్నరయిపోయింది. ఆ కాగితాలు హబీబ్‌కిచ్చి రాజయ్య ఇంటికి పంపించి వేసింది. తను ఇంటికి వెళ్ళడానికి రడీఅయి బాగ్ తీసుకుని అతని టేబుల్ దగ్గరకొచ్చి ఆగింది.

''అదంతా ఇప్పుడే ట్రాన్స్‌లేట్ చేయనక్కరలేదండీ! రేపు చేయవచ్చు—'' అంది అతనికి తెలీదేమో అన్న భావంతో.

''సరే! ఈ పేరా పూర్తయ్యాక ఆపేస్తానులెండి'' అన్నాడు తలెత్తకుండానే.

ఉషకు అతని ప్రవర్తన చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇంతవరకూ ఏ మగాడూ తననింత నిర్లక్ష్యం చేయలేదు. కాలేజిలో, కాలేజీ చదువైపోయాక — అందరూ తనతో పరిచయం కోసం ప్రాకులాడినవారే! పరిచయమయిన వారందరూ ప్రేమపాఠాలు చదవబోయారు. చనువు తీసుకోడానికి ప్రయత్నించారు.

అంత సంచలనం కలిగించిన అందం తనది.

అందుకే తను ఏ మగాడితోనూ పరిచయం చేసుకోదు. అందరినీ ఏ మాత్రం చనువివ్వకుండా చాలా దూరంగా ఉంచుతుంది. ఏ ఒక్కరితోనూ నవ్వుతూ మాట్లాడదు. మాట్లాడితే మర్నాడే ప్రేమలేఖో లేక సినిమాకు రమ్మని ఆహ్వానమో, లేక సాయంత్రం మీ ప్రోగ్రామ్ ఏమిటండీ' లాంటి ప్రశ్నలు— విసిగిపోయింది వీటితో!

కానీ మరి ఇతనేమో అసలు తనను ఏ మాత్రం లెక్కచేయడమేలేదు. తనను చూడడం లేదు సరికదా, తనతో మాట్లాడడం కూడా అయిష్టం అన్నట్లే తూచి తూచి మాట్లాడుతున్నాడు.

'బహుశా తను అందంగా ఉంటాడని గర్వమేమో.'

అవును! అంతే అయుండాలి!

లేదా— తనకంటే అందమయిన అమ్మాయి అతని ప్రియురాలయి ఉండాలి!

ఆమెకు నవ్వు వచ్చింది.

తను ఏమిటో పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తోంది అన్నీ!

అతనికి కొత్తగా ఉందేమో — ఈ వాతావరణం! అందుకే కలివిడిగా ఉండలేకపోతున్నాడు.

అయినా తనెందుకింతగా ఆలోచిస్తోంది అతని గురించి?

''మీ పనయ్యాక హబీబ్‌ని పిలుస్తే ఆఫీస్ తాళాం వేసేస్తాడు'' అతనితో చెప్పిందామె.

''ఓ.కే...'' తలవంచుకుని ఏదో రాస్తూనే అన్నాడతను.

ఉష బయటికెళ్ళిపోయింది.

మరి కాసేపటికి తన పని పూర్తిచేసి లేచి బయటికొచ్చాడతను.

''అయిపోయిందా సార్?'' అడిగాడు హబీబ్.

''ఓ!''

''తాళం వేసేస్తాను.'' లోపలికెళ్ళి తలుపులన్నీ మూసి తాళం వేశాడతను.

''మీ ఇల్లెటువేపు సార్?''

''ప్రస్తుతం అమీర్‌పేట...''



''నేనూ బస్‌స్టాప్ వరకూ వస్తాను ! – ఒక్క నిమషం ఆగండి ! ప్రొప్రయిటర్ గారింట్లో తాళాలు ఇచ్చేసి వస్తాను...''

కృష్ణ అతనికోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు.

రోడ్డుమీద ప్రవాహంలా పోతున్నాయ్ వాహనాలు.

అతనికి ఆ ఉద్యోగం చాలావరకూ సంతృప్తి నిచ్చింది. ముఖ్యంగా తనను తను మర్చిపో గలిగేంత పని ఉండడం ఎంతో నచ్చింది. అదే కావాలి తనకు. తీరికనేది ఉండకూడదు –

ఇప్పుడు తనకు కావలసింది• ఉండడానికి ఓ గది –

వీలయినంత త్వరగా ప్రసాద్ ఇంటినుంచి బయటపడాలి. అతని భార్య మంజు తనను ఓ హంతకుడిలా చూడడం తను భరించలేదు. వీలయితే రేపే తన ఇంటినుంచి వచ్చేయాలి.

కాని ఎక్కడం దొరుకుతుంది గది ఇంత త్వరగా ?

ఎక్కడని వెతుకుతూ తిరగ్గలడు తను ?

తనకు ఎవరు సహాయం చేయగలరు ?

ప్రసాద్‌ని అడగడం తన కిష్టంలేదు. వాడు ఇది అంత అత్యవసరనుయిన విషయంగా భావించడు.

''పదండి సార్ !'' అన్నాడు హబీబ్.

ఇద్దరూ పుట్‌పాత్‌మీద నడవసాగారు.

''అమీర్‌పేటలో ఎక్కడ సార్ మీ ఇల్లు?'' అడిగాడతను.

''ఏమో ! అక్కడికెళ్ళే కనుక్కోగలను–''

అతను నవ్వాడు.

''అక్కడెవరున్నార్ సార్ ? మీ బంధువులా ?..

''ఊహుఁ! ఫ్రెండ్ !''

హఠాత్తుగా ఓ ఆలోచన వచ్చిందతనికి.

జీవితం — సెంటిమెంట్

తను హబీబ్ సహాయం తీసుకుంటే ?

అతనికి తప్పక తెలుస్తుంది– ఎక్కడయినా ఖాళీ గదులు ఉన్నదీ, అసలు ఎక్కడ దొరికే అవకాశం ఉన్నదీ–

''నువ్వు నాకో సహాయం చేయగలవా ?'' అడిగాడు కృష్ణ.

''చెప్పండి సార్ !''

''నాకు అర్జంటుగా ఉండడానికో గది కావాలి ! ఎక్కడయినా దొరుకుతుందా ?''

హబీబ్ కొద్దిక్షణాలు ఆలోచించాడు.

''ఇక్కడెక్కడా దొరకవు సార్ ! దిల్‌షుక్ నగర్‌లో అయితే దొరుకుతాయ్.''

''ఎంతదూరం ఇక్కడికది ?''

''చాలా దూరం సార్ ! అయినా అక్కడయితేనే దొరుకుతాయ్.''

''అద్దె ఎంత ఉంటుంది ?''

''షుమారు వంద రూపాయలుంటుంది.''

''అయితే ఒకటి చూసి పెడతావా ?''

''కనుక్కుంటాను సార్ !''

''ఎప్పుడు ?''

''రేపు పొద్దున్నే ఆ ఏరియాలో ఓ రౌండ్ కొడతాను.''

''మీ ఇల్లెక్కడ ?''

''అక్కడే సార్ ! అందుకే చెప్తున్నాను.''

''ఎలాగోలా– ఏదోక గది దొరుకుతే చాలు హబీబ్ ! వీలయితే రేపు సాయింత్రమే ఆ గదిలోకి మారిపోతాను.''

''మీ కెందుకు సార్ ! నేను చూస్తానుగా!''

కృష్ణకు సంతృప్తి కలిగింది.

బస్‌స్టాప్‌లో ఆగిపోయాడతను.

''నేను వెళ్తాన్సార్ !'' అతనితో చెప్పి తను నడుచుకుంటూ వెళ్ళిపోయాడు హబీబ్.

ఇంటికి చేరుకునేసరికి ఏడయిపోయింది కృష్ణకి.

ప్రసాద్ అతనికోసమే ఎదురుచూస్తున్నాడు.

''ఇంత ఆలస్యం అయిందేమిటి ?'' అడిగాడతను.

''ఆఫీసులోనే అయిదున్నరవరకూ ఉన్నాను –''

''రాజయ్యః రుబ్బేస్తున్నాడా ఏమిటి ?''

''అదేంలేదు – ఇంటికొచ్చి చేసేదేముందని అక్కడ ఉండిపోయాను.''

తను గది కోసం వెతుకుతున్న సంగతి ప్రసాద్‌తో చెప్పలేదు కృష్ణ. చెప్తే ఓ పట్టాన అందుకు వప్పుకోడు.

''మూడు వందల యాభయ్ జీతం అంటే ఎంత ఘోరంరా ! ఏ మూలకి సరిపోతుందది హైద్రాబాద్‌లో ?'' నవ్వుతూ అన్నాడు ప్రసాద్.

''ఏదొకటి !''

''నీ మొఖం ! నీకు ఇంకా హైద్రాబాద్ ధరలు ఏమీ తెలీవు కాబట్టి అలా అంటున్నావ్ ! మూడు వందల యాభయ్ నీకు టీలు హోటల్ తిండికే చాలదు. కనుక పిచ్చివేషాలేయకుండా ఇక్కడే ఉండు ! వేరే ఇల్లు గిల్లు – అంటూ ఆలోచనలు చేయకు !''

కృష్ణ ఏమీ మాట్లాడలేదు.

తను మాట్లాడడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. గది దొరికాక సూట్‌కేస్ తీసుకుని గుడ్‌బై చెప్పడమే సరయిన పని ! వీలయితే వాడు ఇంట్లో లేనప్పుడే సామాను తీసుకెళ్ళిపోవాలి !

''నీకు అంతగా సపరేట్‌గా ఉండాలనుంటే వేరే ఉద్యోగం దొరికాక చూద్దాంలే ! జీతం కనీసం అయిదువందలేనా లేందే – అద్దె ఏం కడతావ్ – నువ్వేం తింటావ్ ?''

''సరేలే !'' ఆ సంభాషణ అక్కడితో ఆపివేస్తూ అన్నాడు కృష్ణ.

మర్నాడు ఆఫీస్ కెళ్ళేసరికి టైము తొమ్మిదే అయింది. రాజయ్య ఒక్కడే తన గదిలో కూర్చుని ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతున్నాడు.

''రా. కూర్చో !'' అన్నాడు కృష్ణను చూసి.

కృష్ణ అతని కెదురుగ్గా కుర్చీలో కూర్చున్నాడు.

ఫోనులో మాట్లాడడం ముగించాక అల్మారాలోనుంచి ఓ లావుపాటి ఫైల్ తీసి కృష్ణకిచ్చాడతను.

''ఇందులో కథలున్నాయ్. వాటిల్లో నీకు నచ్చిన కథలు అరడజను సెలక్ట్‌చేసి మధ్యాహ్నానికల్లా ప్రెస్‌కి పంపించు...''

కృష్ణ ఆశ్చర్యపోయాడు.

''నాకు ఎలా సెలక్ట్ చేయాలో తెలీదు సార్...'' అన్నాడు ఆందోళనగా.

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ వారు ఇటీవల నిర్వహించిన అఖిలభారతస్థాయి సంగీత, నృత్య, పాటల పోటీలలో ఉత్తమ గాయనిగా ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం అవార్డుని జి. ప. ఛైర్మన్ డా. బాల చెన్నయ్యవద్దనించి అందుకుంటున్న కుమారి టి. ఎస్. వాసంతి, నృత్య దర్శకుడు శ్రీ శేషువద్దనించి ఉత్తమ బాల నర్తకి అవార్డుని అందుకున్న చి. యమున, ఉత్తమ నర్తకిగా స్వర్గీయ తుర్లపాటి కృష్ణకుమారి అవార్డుని శ్రీ కుటుంబరావు ద్వారా అందుకుంటున్న కుమారి నాగమణి, నెఫ్జా సుందరరామిరెడ్డిని చిత్రంలో చూడవచ్చు.



''ఓసారి సెలక్ట్‌చేస్తే అదేతెలుస్తుందిలే— పెద్ద బ్రహ్మవిద్యా ఏమిటది ? మీరు ఇంతింత పెద్ద చదువులు చదివారు గాని ఇంతకుముందు ప్యూన్‌గా పనిచేసినవాడి ముందు ఎందుకూ పనికి రారోయ్ ! వాడికి తెలుగు చదవడం, రాయడం వచ్చు. అదే క్వాలిఫికేషన్ ! అవునా ? అయినా వాడేమయినా మీలాగా బెదిరాడా, అదిరాడా ? లేదే ! బోర్న్ ఎడిటర్‌లాగా మొత్తం ఎడిటర్ చేసే పనులన్నీ చేసేశాడు. సర్క్యులేషన్ పెంచేశాడు. నువ్‌చెప్తే నమ్మవ్! ఎడిటోరియల్ రాసేవాడయ్యా! వాడు వెళ్ళేముందు ప్రశ్నలూ— సమాధానాలూ శీర్షిక కూడా ప్రారంభించాడు— ''నువ్వు అడుగు—నేను చెపుతా'' అదీ దానిపేరు. అది ఎంత పాప్యులర్ అయిపోయిందో తెలుసా ? చాలామంది రిక్షావాళ్ళు కూడా మన పత్రికకొని ముందు అవే చదివేవాళ్ళు— అంత మాస్ ఎట్రాక్షన్ అయిపోయిందది— కనుక నువ్వు తెలీదు తెలీదని కూర్చుంటే ఇంతే ! జారబడి పోవాలి ! దాంతో అన్నీ వాటంతటవే తెలుస్తాయ్—''

''అలాగేనండీ !'' తలూపాడు కృష్ణ.

''నేను వెళ్తున్నాను — మన పత్రిక్కి కొన్ని ఎడ్వర్‌టైజ్‌మెంట్లు పట్టావాలి — ఎవడికయినా టోపీవేసి ... ''

వెళ్ళిపోయాడాయన.

కృష్ణ ఆ ఫైల్ తీసుకుని బయటికొచ్చి తన టేబుల్ ముందు కూర్చున్నాడు. ఫైల్లో పైన ఉన్న కథ తీసుకుని చదవసాగాడు. చివరి కంటా చదవడానికి చాలాసేపు పట్టింది. అసలు చదవబుద్ధి కావడంలేదు. ఎప్పుడూ తన కసలు పత్రికలు, వాటిల్లో కథలు చదవడం అలవాటే లేదు. ఏదయినా పత్రిక కనబడ్డా అందులో బొమ్మలు చూసి అవతల పడేయడమే ! సినిమా మాగజైన్లా అంతే ! మేటర్ చదవడం పెద్ద తలనొప్పి.

చదవడం పూర్తయేసరికి ఉష వచ్చేసింది.

అతనిని చూసి పలుకరింపుగా చిరునవ్వు నవ్విందామె. కానీ కృష్ణ మళ్ళీ చదవడంలో మునిగిపోయాడు.

ఆమెకు కోపం ముంచుకొచ్చిందతనిమీద.

'మేనర్స్‌కూడా తెలీదు' అనుకొంది మనసులో.

తన సీట్లో కూర్చుని గైడ్ తీసుకుని చదువుకోసాగింది. మరో పదిహేనురోజులుంది బ్యాంక్ పరీక్ష. ఈసారి ఎలాగయినా సెలక్టవా లన్న పట్టుదలతో ఉంది తను.

అంతకుముందు రెండుసార్లు ఫెయిలయింది. మొదటిసారి పరీక్షలోనే తప్పింది. ఇంటర్‌వ్యూ వరకూ రానేలేదు. రెండోసారి ఇంటర్‌వ్యూలో ఫెయిలయింది.

మరి కాసేపట్లో హబీబ్ వచ్చాడు.

జీవితం— సెంటిమెంట్

''ఇల్లు చూశాను సార్ ... '' అన్నాడు విజయగర్వంతో.

కృష్ణ నమ్మలేనట్లు అతనివంక చూశాడు ''నిజంగానా ?''

''అవున్సార్ ! కానీ అద్దె కొంచెం ఎక్కువ — ''

''ఎంత ?''

''నూటపాతిక —''

కృష్ణ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు — ''ఫరవాలేదులే! అసలు దొరకని దానికంటే ఇది నయం కదా !''

''అయితే ఇల్లు బాగుంది లెండి ! రెండు గదులున్నాయ్ — కాపోతే పెంకుటిల్లు —''

''నీకు చెప్పాను కదా -ప్రస్తుతానికేదయినా ఫరవాలేదని !''

''అయితే మీ ఇష్టం ! కావాలంటే సాయింత్రం వెళ్ళి దిగిపోవచ్చు !''

''సరే ...''

''సాయింత్రం కొంచెం పెందలాడే అమీర్ పేట వెళ్ళి సామాను తీసుకుని ఆటోలో వెళ్ళి పోదాం— సరేనా ?''

''ఓ ! రడీ !''

వాళ్ళ మాటలు వింటూన్న ఉష ఆశ్చర్య పోయింది.

స్త్రీ శక్తి

నరుని శక్తి వ్యక్తపరచు
ఆంతర ప్రేరణము నారి;
నారి లేక నరుడు లేడు
ఇరువురి కవినాభావం !

రజోహరణ మొనరించును
సత్వ్వభూతి కలిగించును
నిర్విరామ సృష్టి చక్ర
పరిభ్రమణ మొనరించును

సేదతీర్చు తరువులలో
అంతరువులు యెన్నుటేల ?
అభివ్యక్తి వేరైనను
మూలగుణమ్మది వొక్కటె !

తల్లి ప్రేమ వాత్సల్యం
భార్య ప్రేమ అనురాగం
దేవి కొలుచు ప్రేమ — భక్తి
పేర్లు వేరు, ఆర్ద్రతొకటె !

ఆ ఆర్ద్రత సంసారపు
తాపమ్మును పరిహరించి
చల్లదనం పల్లవించి
పునీతులను గావించును.

— లతిక

అతను అంత త్వరగా ఇల్లు ఎందుకు వెతుక్కోవలసి వచ్చిందో ఆమెకు అర్థం కాలేదు.

ఒకవేళ అతను వివాహితుడేమో !

అందుకే భార్యను తీసుకురావడానికి అర్జంటుగా ఇంటికోసం వెతుకుతున్నాడేమో —

ఆ ఆలోచన ఆమెలో అశాంతిని కలగించ సాగింది.

తన భ్రమగానీ అప్పుడే పెళ్ళేలా చేసుకుం టాడతను ? ఉద్యోగం రాందే ఎలా పోషించ గలడని చేసుకుంటాడు.

ఆ ఆలోచన మళ్ళీ కొంత సంతృప్తిని కలుగజేసింది.

మరి కాసేపటి తర్వాత ఫైలు తీసుకుని ఉష దగ్గరకొచ్చి నిలబడ్డాడతను.

''కథలు ఎలా— ఏ బేసిస్ మీద సెలక్ట్ చేయాలో మీకు తెలుసా ?'' ఆమె వంక చూస్తూ అడిగాడతను.

ఆమెకు నవ్వొచ్చింది ఆ ప్రశ్నకి.

''మీకు రాజయ్యగారు చెప్పలేదా ?'' అడిగింది నవ్వుతూ.

''ఊహు ! ఓసారి సెలక్ట్ చేస్తే అదే తెలుస్తుందన్నారు ... ''

''కిందటి నెల పత్రికకు నేనే సెలక్ట్ చేశాను — ఎలా చేశానో చెప్పమంటారా ?''

''చెప్పండి !''

''ఉన్న కథలన్నిటికీ నెంబర్లు ఉంటాయి కదా ! ఆ నెంబర్లు లాటరీ వేశాను. లాటరీలో గెలిచిన ఎనిమిది కథలూ పబ్లిష్ చేశాము.''

కృష్ణక్కూడా నవ్వాగలేదు.

మరో మాట మాట్లాడకుండా మళ్ళీ తన సీటు దగ్గరకెళ్ళి కూర్చున్నాడు. అతను తనంతట తను వచ్చి మాట్లాడడం ఉషకి ఆనందం కలిగించింది.

అతనితో ఇంకాసేపు మాట్లాడితే బావుండు ననిపించేదిగానీ అతను వెంటనే మళ్ళీ తన సీట్లోకెళ్ళి కూర్చోవడంతో చేయగలిగిందేమీ లేకపోయింది. అలా 'టచ్ మీ నాట్'లా ప్రవర్తించడం ఉక్రోషం కలిగిస్తోంది.

ఆచారి వచ్చి చేతిలోని సంచీ టేబుల్ మీదుంచి ఉష దగ్గరకు నడిచాడు.

''ఏమ్మా ! రాజయ్య నా గురించి అడిగాడా నిన్న ?''

''అవునండీ !''

''ఏం చెప్పావు మరి ?''

''ఇప్పుడే వెళ్ళారని చెప్పాను.''

''నమ్మాడా ?''

''లేదండీ ! అది అబద్ధమని తెలిసి పోయింది.''

''నాకు డౌటుగానే ఉంది కనిపెట్టేస్తాడని! వాడొట్టి నక్క కదమ్మా ! మేమిద్దరం చదువుకునే రోజుల్లోనే చావు తెలివితేటలు చూపించేవాడు ... '' వెళ్ళి తన టేబుల్ దగ్గర కూర్చుని కృష్ణవేపు చూశాడతను.

''ఏమిటయ్యా ! నిన్న క్లర్కుగా ఎపాయింట్ అయి ఇవాళ అప్పుడే ఎడిటర్ అయిపోయావన్న మాట ! నీ సంపాదకత్వంలో వచ్చే ఆ మాస పత్రికను తెలుగు ప్రజలు చదివి తరిస్తారన్న మాట ! తెలుగుదేశమా ! నిన్ను ఇంకెవ్వరూ రక్షించలేరు –'' అన్నాడతను.

కృష్ణకు నవ్వొచ్చింది.

''లేద్సార్ ! నేను ఎడిటర్ని కాలేదు – కాను !''

''ఇప్పుడు చేస్తోందేమిటో మరి ?''

''కేవలం కథలు చదవడమేగా ?''

''అది చాలు– ప్రజల్ని చీల్చి చెండాడ డానికి ! ఇంతకూ మంచి కథలేమయినా సెలక్ట్ చేశావా ?''

''అదే తెలీడం లేదండీ ఎలా చేయాలో–''

''ఉషాదేవి పద్ధతొకటి చాలా పాప్యులర్ అయింది మన దేశంలో. అదే చేసెయ్ నువ్ కూడా !''

''అంతేనంటారా ?''

''ఇంక అనుమానమెందుకు ? లేపోతే ఆ కథలన్నీ చదివి బుర్ర బద్దలు కొట్టుకొంటామా ఏమిటి ?''

''సరే సార్ ! మీరు చెప్పినట్లే చేస్తాను.''

అప్పుడే ఓ యువతి ఆఫీస్‌లో కొచ్చి ఆచారి గారిని చూసి నవ్వుతూ పలుకరించింది.

''నమస్తే ఆచారిగారూ ! బావున్నారా ?''

''మీ నాన్నా దయవల్ల బాగానే ఉన్నానమ్మా !''

''మా నాన్నగారు లేరా ?'' అడిగిందామె అనుమానంగా రాజయ్య కూర్చునే గదివేపు చూస్తూ.

''లేరులే– సంగతేమిటో చెప్పు ! సినిమా పానులా ?'' నవ్వుతూ అడిగాడు ఆచారి.

''ఈ నెల కథలేం వేస్తున్నారు 'దీపిక'లో ?''

''అదిగో– కొత్త ఎడిటర్‌గారు ఆ పని మీదే ఉన్నారు– ఆయన్నే కనుక్కోండి'' అంటూ కృష్ణని చూపించాడతను.

''కొత్త ఎడిటరా ?'' ఆశ్చర్యంగా కృష్ణ వంక చూస్తూ అందామె.

''అవును – మీకు తెలీదేమిటి ? నిన్నే ఎపాయింట్ అయారు. ఏమయ్యా కృష్ణా ! లేచి నిలబడు ! ఈవిడెవరనుకుంటున్నావ్ ? మన ప్రొప్రయిటర్ గారి అమ్మాయ్ జయలక్ష్మి ! మర్యాద ఇవ్వకపోతే ఉద్యోగం పీకిపారేస్తుంది జాగ్రత్త !''

''ఛీ ఊరుకోండి ! ఆయన నిజమే అను కుంటారు'' అంటూ కృష్ణ దగ్గరకు నడిచిం దామె. కృష్ణ ఆకర్షణీయమైన రూపం చూస్తూనే ముగ్ధురాలయిందామె.

''ఇదిగో ! ఈ కథ మా స్నేహితురాలు రాసింది–చాలా బావుంది. ఈ నెల మన పత్రికలో వేసేయండి.'' అంది అతని వంకే కళ్ళార్పకుండా చూస్తూ.

కృష్ణ లేచి నిలబడి ఆమె అందించిన కథ అందుకున్నాడు.

''మీరు కూడా ఓసారి చదవండి !'' అంది జయలక్ష్మి.

''అలాగేనండీ !''

''కంపోజింగ్‌కి ఇంకా కథలేమీ పంపలేదు కదా ?'' అడిగిందామె.

''లేదండీ !''

''అయితే ప్రాబ్లెమ్ లేదు. ఇది మాత్రం పంపడం మర్చిపోకండి ! ఎలాగయినా ఈ నెలలో ప్రింటవాల్సిందే. లేపోతే మా ఫ్రెండ్స్ దగ్గర నా పరువు పోతుంది.''

''అలాగే.''

అతనితో మాట్లాడుతుంటే అలాగే మాట్లాడాలనిపిస్తోందామెకి. అంత అందమయిన యువకుడు తమ ఆఫీసులో పని చేస్తున్నాడన్న విషయమే తనకు తెలీదు.

అతనితో ఎంత త్వరగా స్నేహం చేసు కోవాలా అని మనసు ఉవ్విళ్ళూరుతోంది.

తనకు కాలేజీలో చాలా మంది మగపిల్లలతో పరిచయముంది గానీ ఎవరూ ఇంత అందంగా, ఆకర్షణీయంగా లేరు.

ఆమె అతని టేబుల్ దగ్గర నుండి వచ్చి ఆచారి కెదురుగ్గా కూర్చుంది. మరికొంతసేపు అక్కడే గడపాలనీ, కృష్ణతో ఏదొకటి కల్పించు కుని మాట్లాడాలనీ ఉందామెకి

''కాఫీ, కూల్‌డ్రింక్స్ లాంటివేమయినా తెప్పించమంటారా ?'' ఆచారి ఆమెనడిగాడు.

''డబ్బెవరిస్తారు ?'' నవ్వాపుకుంటూ అడిగిందామె.

''ఆఫీస్ ఖర్చుకింద రాస్తాము ..''

''అంటే మా డబ్బుతో మాకే ఇప్పిస్తా రన్నమాట !''

''మాకంత స్తోమతుంటే రిటైరయి మళ్ళీ మీ ఆఫీసులో ఎందుకు పనిచేస్తాను తల్లీ...''

''సరే–ఆఫీసు ఖర్చులోనే తెప్పించండి...''

''ఏం కావాలి ?''

''మాజా కూల్‌డ్రింక్స్...''

''ఒరే హబీబ్ – ఒక మాజా కూల్‌డ్రింక్ తీసుకురా !''

''ఒకటేమిటి ? ఇక్కడెంతమంది ఉన్నాం ? ఒకటి రెండు మూడు, నాలుగు – హబీబ్‌తో అయిదు – అయిదు తీసుకురా...''

''నాకు స్పృహ తప్పుతోంది...'' నవ్వుతూ అన్నాడు ఆచారి.

''ఎందుకు ?''

''మీకింత దానగుణం ఉన్నందుకు...''

''ఛీ ! దానగుణమేమిటి – అసహ్యంగా !''

''ఒకవేళ నాకు తప్పకపోయినా – ఇవాళ ఆఫీసు ఖర్చు బిల్లు చూస్తే మీ నాన్నగారికి తప్పకుండా స్పృహ తప్పుతుంది...''

ఆమె నవ్వేసింది.

హబీబ్ కూల్‌డ్రింక్స్ తీసుకొచ్చి అందరికీ తలొకటీ ఇచ్చాడు.


కూల్‌డ్రింక్ తాగుతూ ఆమె కృష్ణవేపే చూడడం గమనించింది ఉష.

'తనలాగానే ఆమెకూడా అతని రూపానికి ఆకర్షితురాలయిందేమో' అనిపించిందామెకి.

కూల్‌డ్రింక్ తాగి ''నేను వెళ్తాను'' అని చెప్పేసి, కృష్ణ టేబుల్ దగ్గర మరోసారి ఆగిందామె.

''కృష్ణగారూ ! నేను చెప్పిన విషయం మర్చిపోరుగా ?'' అంది చిరునవ్వుతో.

''మర్చిపోనండీ !'' అన్నాడతను,



ఆమె వెళ్ళిపోయింది.

కాసేపటి తర్వాత కొన్ని కథలు కట్టకట్టి హబీబ్‌కిచ్చాడతను.

''ఇవిగో ఇవన్నీ ప్రెస్‌లో ఇచ్చేసెయ్...''

''జయలక్ష్మిగారిచ్చిన కథ ఉందా అందులో ?'' అడిగారు ఆచారి

''ఉందండీ !''

''మర్చిపోయావంటే ఉద్యోగం ఊడి పోతుంది జాగ్రత్త !'' నవ్వుతూ అన్నాడతను. హబీబ్ వెళ్ళిపోయాడు.

ఈలోగా ఓ యువకుడు వచ్చాడక్కడికి.

''నమస్కారమండీ !'' అన్నాడు కృష్ణను చూసి.

''నమస్తే !'' అతనెవరా అని ఆలోచిస్తూ అన్నాడు కృష్ణ.

''నాపేరు చంద్రబాబండీ—రైటర్‌ని...''

''రాజయ్యగారు లేరండీ !'' అన్నాడు కృష్ణ అతను ఎడిటర్ కోసమే వచ్చి ఉంటాడని ఊహించి.

అతను ఊసూరుమని కుర్చీలో కూలబడ్డాడు.

''ఇప్పటికిది నాలుగోసారండీ రావడం ! నా కథ నా కివ్వమని అడుగుదామనుకుంటే ఆయన కనిపించడమే లేదు...''

''ఎంత కాలమయింది మీరు పంపించి ?'' అడిగాడు ఆచారి.

''ఆరు నెలలయిందండీ !''

''ఇంతేనా ? మూడేళ్ళ కిందటి కథల సంగతే ఇంకా ఏమీ తేలలేదు— అప్పుడే తొందర పడిపోతారేమిటి ?''

''ఇది ఇంత దౌర్భాగ్యపు పత్రికని నాకు తెలీదండీ ! తెలుస్తే పంపించేవాడినే కాదు. నా దగ్గర వేరే కాపీకూడా లేకపోవడంవల్ల ఇలా మీ ఆఫీసు చుట్టూ తిరగాల్సివస్తోంది...'' కోపంగా అన్నాడతను.

జీవితం - సెంటిమెంట్

''చూడు నాయినా ! నువ్వేదో కోపంతో మాట్లాడుతున్నావ్ గానీ కొన్ని వారపత్రికల్లో అసలు కథలు ఎంత వెతికినా దొరకవ్ ! ఎక్కడో పోతయ్.''

అతను నవ్వాడు.

''అన్ని తెలుగు పత్రికలకూ నమస్కారం సార్ ! వస్తాను.'' లేచి వెళ్ళిపోయాడతను.

హబీబ్ పోస్టాఫీస్ నుంచి ఉత్తరాలు తెచ్చి ఉష టేబుల్ మీదుంచాడు.

అన్నీ చదివి కొన్ని తన టేబుల్ మీదుంచుకుని మిగతావి రాజయ్య టేబుల్ మీద పెట్టిందామె.

''ఇవిగోండి ఎకౌంటెంట్‌గారూ ! ఇవన్నీ మీ ఉత్తరాలు. వీళ్ళందరి ఆర్టికల్స్ ప్రచురించి చాలాకాలం అయిందట— రెమ్యూనరేషన్ పంపమంటున్నారు.'' కొన్ని ఉత్తరాలు అతని టేబుల్ మీద ఉంచిందామె.

''బాగుందమ్మోయ్ ! నాకిస్తే నేనేం జేయను ? అవి కూడా ఆ రాజయ్య టేబుల్ మీదే పెట్టు !''

''మీరోసారి చదువుతే బాగుంటుంది.'' నవ్వుతూ అందామె.

''ఎందుకు ? లిటరేచర్ బాగా వాడారేమిటి రచయితలు'' అంటూ ఓ ఉత్తరం అందుకుని పైకే చదవసాగాడతను.

''ఎడిటరు గారికి,

నా కథ 'ఆలస్యం' మీ దీపిక పత్రికలో ప్రచురింపబడి రెండు సంవత్సరాలు అయింది. ఇంతవరకూ ప్రతిఫలం పంపలేదు. . మీలాంటి దగుల్బాజీ వెధవలు, రచయితల్ని దోచుకుతినే రాబందులు — పత్రికెందుకు పెడతారో నాకు అర్థం కావటంలేదు. కేవలం అందర్నీ దోచుకు తినడమే మీ ఉద్దేశ్యమయితే వేరే వ్యాపారం చేయచ్చు కదా ! ఆడాళ్లను అమ్ముకునే వ్యాపారం మన దేశంలో ఎలాగూ ఉండనే ఉంది. దానిమీద ఇంకా ఎక్కువ డబ్బు సంపాదించ వచ్చు కదా , ఇలా రాసినందుకు...''

చదవడం ఆపేసి ''ఏడుకొండలవాడా ...'' అని అరచాడు ఆచారి.

ఉష గట్టిగానే నవ్వేయసాగింది.

కృష్ణకు చాలా ఆశ్చర్యం కల్గించిందా ఉత్తరం.

మరి అంత ఘోరంగా ఉత్తరాలు రాయడం?

''రాయకపోతే ఏం చేస్తారు? ఎవరి కడుపు మంట వాళ్ళది. .'' అన్నాడు ఆచారి.

మధ్యాహ్నం రాజయ్య వచ్చాడు ఆఫీస్‌కి.

''కథలు పంపించావా కృష్ణా?'' అడిగాడతను రాగానే.

''పంపించానండీ !''

''వెరీ గుడ్ ! నిన్న ఇచ్చిన ట్రాన్స్‌లేషన్ వర్క్ అయిందా ?''

''ఇంకా లేదండీ! సాయంత్రానికి పూర్తయిపోతుంది ...''

ఆచారి లేచి తనూ రాజయ్య దగ్గరకొచ్చాడు.

''ఇవిగో— రెమ్యూనరేషన్ పంపటం లేదని బూతులు తిడుతూ ఉత్తరాలు రాస్తున్నారు రచయితలూ— రచయిత్రులూనూ ! నువ్వేమో పంపవద్దంటావ్ !'' అన్నాడతను చిరాకుగా.

''ఎట్లా పంపుతాం ? ఆ డబ్బంతా వేరే మాగజైన్ పెట్టటం కోసం నిలవ చేస్తున్నాం కదా !''

''మరి వాళ్ళకేం రాయమంటారు ? చాలా అసహ్యంగా రాస్తున్నారు ఉత్తరాలు— కావాలంటే నువ్వే చదువ్ ?''

''నాకేం పట్టిందయ్యా చదవడానికి – చింపి అవతల పారేయండి. రాసి రాసి వాళ్ళే చేతులు నొప్పెట్టి ఊరుకుంటారు...'' నవ్వుతూ అన్నాడు రాజయ్య.

''ఛీ ఛీ ! నువ్వు ఈ పత్రిక పెట్టి వర్తీ సిగ్గుమాలిన వాడివయిపోయావురా !'' నవ్వుతూ అన్నాడు ఆచారి.

''వ్యాపారం అన్నాక నీతీ నియమాలు వదిలేసుకోవాలి బ్రదరూ ! ఇంక నోర్మూసుకుని వెళ్ళి నీ పని చూసుకో...'' తనూ నవ్వుతూనే అన్నాడు రాజయ్య.


''నా సలహా వినకపోతే ఫో — ఎప్పుడో అనుభవిస్తావ్ ... '' అన్నాడు ఆచారి లేచి వెళ్ళిపోతూ.

''ఇంకేమిటోయ్ విశేషాలు ? ఎలావుంది జాబ్ ఇక్కడ ? బోర్‌గా ఉందా, వర్క్ మరీ ఎక్కువగా ఉందా – ఎలా ఫీలవుతున్నావ్ ?'' అడిగాడు రాజయ్య.

''బోర్‌గా లేదుగానీ వర్క్ చాలదండీ

ఇటీవల శ్రీకాకుళంలో శ్రీ భారతీయ విద్యానికేతన్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను విశాఖ కార్పొరేటర్ శ్రీమతి పి. భారతి జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం. సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ అంధవరపు సూరిబాబు, శ్రీ రత్నాల నరసింహమూర్తి, విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. రామకృష్ణారావుగార్లను చిత్రంలో చూడవచ్చు.




అమృతాంజన్‌కే
తెలుసు
తలనొప్పి
బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము.
క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ.
AMRUTANJAN
Pain Balm
Amrutanjan Ltd.
Luz Church Road, Madras 600004
AMRUTANJAN
PAIN BALM
AMRUTANJAN LTD
1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
OBM 8708 TG

మీరు ఊపిరి సలపనంత పని చెప్తేగానీ నాకు హాపీగా ఉండదు.''

''కొత్త అనీ వదిలేస్తున్నాంలే నాల్రోజులాగి చూడు నీకే తెలుస్తుంది ... '' నవ్వుతూ అన్నాడతను.

''ఇవాళ సాయంత్రం నాలుగ్గంటలకల్లా నాకూ హాబీబ్‌కీ వెళ్ళేందుకు పర్మిషన్ కావాల్సార్ ... ''

''ఎందుకు ?'' ఆశ్చర్యంగా అడిగాడతను.

''నాకు దిల్‌షుక్‌నగర్‌లో ఇల్లు చూశాడట హబీబ్ – అక్కడికి షిఫ్‌లు అయిపోదామని ప్లాన్ చేస్తున్నాను.''

''ఓ.యస్. ఎగ్రీడ్ !''

కృష్ణ బయటికొచ్చి హబీబ్‌తో చెప్పాడా విషయం.

ఇద్దరూ నాలుగ్గంటలకల్లా బయల్దేరి అమీర్‌పేట చేరారు. మంజు అతనిని చూస్తూనే లోపలికి వెళ్ళిపోయింది.

''చూడండి ! నాకు ఇల్లు దొరికింది. సామాను తీసుకెళ్ళిపోదామని వచ్చాను'' అన్నాడు కృష్ణ తలుపు దగ్గర నిలబడి.

ఆమె మాట్లాడలేదు కొద్దిక్షణాలపాటు.

కృష్ణ తన సూట్‌కేస్, బాగూ, బెడ్డింగూ అన్నీ రడీ చేస్తుండగా లోపల్నుంచే ''ఆయనతో చెప్పారా ?'' అనడిగింది.

''ఊహు లేదండీ ! రేపు వచ్చి చెప్తాను. ఇవాళ దిగకపోతే ఆ ఇల్లు ఇంకెవరికయినా ఇచ్చేస్తారు ... ''

ఆమె మౌనంగా ఉండిపోయింది.

జీవితం - సెంటిమెంట్

హబీబ్ వచ్చి సామాను తీసుకెళ్ళి బయట నిలబడ్డ ఆటోలో ఉంచాడు.

''నేను వెళ్తానండీ !'' అన్నాడు కృష్ణ లోపలకు చూస్తూ.

ఆమె కర్టెన్‌చాటునే నిలబడింది మాట్లాడకుండా.

కృష్ణకు మనసంతా కెలికివేసినట్లయింది ఆమె ప్రవర్తన. ఆమేకాదు. తన చరిత్ర తెలిసినవారంతా – ముఖ్యంగా ఆడవాళ్ళు ఇలాగే ప్రవర్తిస్తారేమో !

''మీకు ఈ కొద్ది రోజులూ ఎంతో శ్రమ ఇచ్చాను – క్షమించండి...'' అనేసి బయటి కొచ్చేశాడతను.

ఆటో మరో అరగంటకల్లా దిల్‌షుక్ నగర్‌లోని ఇంటికి చేరుకుంది. చాలా పాతకాలం నాటి ఇల్లది.

బయట అరుగులు – లోపల రెండు గదులున్నాయ్.

పెరట్లో కామన్ బాత్‌రూమ్ ఉంది.

కిటికీలు చాలా చిన్నవి కావడంవల్ల ఇంట్లోకి ఎక్కువ వెల్తురు రావడంలేదు.

''ఎలా వుంది సార్ ఇల్లు ?'' అడిగాడు హబీబ్ సామాను ఇంట్లోకి చేర్చి.

''ప్రస్తుతానికి ఫరవాలేదు...''

''సరే – మీరిక్కడే ఉండండి ! నేను వెళ్ళి ఇంటి ఓనర్ని తీసుకొస్తాను...'' అంటూ వెళ్ళాడతను.

తనున్న వాటా కాక మరో రెండు వాటాలున్నాయ్ ఆ ఇంటికి.

హబీబ్‌తోపాటు వచ్చాడు ఇంటి యజమాని.

''మీకు పెండ్లయిందా సార్ ?'' అడిగాడతను.

కృష్ణకు భయం వేసింది. లేదంటే ఇల్లు ఇవ్వనంటాడేమోనని. అయినా నిజం చెప్పక తప్పలేదు.

''పెళ్ళి అవలేదుగానీ – ఇంకో రెండు మూడు నెలల్లో అయిపోతుంది. అంతా సెటిలయిపోయింది...'' అన్నాడు హబీబ్ తను కల్పించుకుని అబద్ధమాడేస్తూ.

రెండు నెలల అద్దె ఎడ్వాన్స్‌గా తీసుకుని వెళ్ళిపోయాడతను.

''ఒక బక్కెట్, ఒక ఫోల్డింగ్ కాట్, కుర్చీ, టేబుల్ కొనుక్కుంటే బావుంటుంది సార్...'' అన్నాడు హబీబ్.

''ఆ పని రేపు...''

''మరి ఇవాళ రాత్రికి కిందే పడుకుంటారా ?''

''ఫరవాలేదులే – ఒక్క రోజుకేగా !''

''ఇంక నేను వెళ్ళనా సార్ ?''

''ఆగాగు – ఇద్దరం కలిసివెళ్ళి భోజనం చేద్దాం – నువ్వు అట్నుంచి అటు వెళ్ళిపోదువు గాని...''

''నాకెందుకు సార్ ! ఇంట్లో చేస్తాను కదా...''

''ఇవాళొక్కరోజు కలిసి చేద్దాంలే''

అతనింకేమీ మాట్లాడలేదు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి. ఆర్. ఆర్., సికింద్రాబాదు

పెళ్లిలో చేసిన ప్రమాణాలకి విలువ యివ్వరెందుకు?

★ వినలేదా? తుఫానులో చేసిన ప్రమాణాలు - ప్రశాంతంగా వున్నప్పుడు మరిచి పోవడం జరుగుతుందని?!

టి. జె. ఆర్., విజయవాడ

శ్రోతలకు ప్రేక్షకులకు తేడా ఏమిటి?

★ ఒకడు బాధ పడతాడు - విని రెండో వాడు - చూసీ - వినీ కూడా బాధపడతాడు!

వి. ఎస్., కోరాపుట్

ప్రేమ స్నేహంతో నా? పెళ్లితో నా? శరీర సంబంధంతో నా - మొదలవుతుంది

★ ప్రేమనంత సులభంగా - ఇదిగో యిక్కడ ప్రారంభం! అని చెప్పలేం. స్నేహంతో ప్రారంభం కావచ్చు పెళ్లితో పెరగవచ్చు. శరీర సంబంధంతో శాశ్వతం కావచ్చు

ఎస్. ఎల్., భువనేశ్వర్

అనుమాన పిశాచానికి పరిష్కారం ఏమిటి?

★ అనుమానం - మనిషి సంస్కారానికి సంబంధించినది అంచేత - పరిష్కారం కూడా వ్యక్తిగతంగానే వుంటుంది

ఎం. జి. ఎస్., దులియాజాన్

బ్రతుకు బాటను పాడు చేసిన ప్రధమ సోపానం ఏది?

★ ఆశ, ఆడది కాదు!

ఎన్. వై., నాగులవరం

ఈనాటి రచనా లోకంలో "ఆడపేరు" రచనలు పాపులర్ అవుతున్నాయని కొందరి ఇది - దీనికి కారణం ఏమిటి?

★ 'ఆడ' పేరుతో ఏం రాసినా 'కిక్' వుంటుందన్న భ్రమ

ఎ. కె. కె., పిండిప్రోలు

నేను పాటలు బాగా పాడతానని అనుకుంటున్నాను .. ... దయచేసి .

★ నేనూ అలాగే అనుకునేదాన్ని - కాని ఏం లాభం? ఎవరూ అలా అనుకో లేదు. పాడకుండా వుంటే బహుమతి ఇస్తానంటున్నారు దాంతో నిరాశ - కృంగు పాటు. ఏం చేయను? మీరు చెప్పండి?

కె. ఎస్. డి., హిల్ కోలనీ

అక్కయ్యా ఎవరేనా ఆత్మహత్య చేసుకునే ముందు ఒక చీటీ రాసి పెడతారెందుకు?

★ చావలేదు' చంపుకుంటున్నామని తెలియడానికి అనాధ ప్రేతంగా వుండిపోతుందేమోనని భయం చేత

ఎన్. ఎస్., సూర్యాపేట

నేటి సమాజ పరిస్థితులలో ఆడదానికి ముఖ్యంగా కావలసినది - చదువా? వివాహమా?

★ చదువే - అదీ జీవనోపాధి కల్పించ కల్గినది

సిహెచ్. ఎన్., నిడదవోలు

పెళ్లయి పాతికేళ్లు అయినా అత్తా కోడళ్ల దెబ్బలాటలు జరుగుతూనే వున్నాయి జీవితం అంతా యింతేనేమో! అసలివి ఎందుకొస్తాయో?

★ మనిషిని మనిషి అర్థం చేసుకొందుకు ప్రయత్నించకపోవడం వల్ల ప్రతి మాటకీ విపరీతార్థాలు తీయడం వల్ల పాతికేళ్లలో మీకు సఖ్యత ఏర్పడకపోవచ్చు ఏదో ఒక్క సంఘటనతో - అవి ఏర్పడనూ వచ్చు - యింకో దారి లేనప్పుడు ఓపిక పట్టడమే

హైదరాబాదు నోట్‌బుక్

ఆచార్య విస్సా అప్పారావు శత జయంతి :

ఆచార్య విస్సా అప్పారావు బహు ప్ర జ్ఞాశాలి.
మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఫిజిక్స్ ప్రొఫెసరుగాను, ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాశాలల ప్రిన్సిపాలుగాను అసంఖ్యాక విద్యార్థులను వైజ్ఞానికులుగా తీర్చి దిద్దిన వారు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ స్థాపన కారకులు క్షేత్రయ్య పదాలను పునరుద్ధరించి, త్యాగయ్య కృతులకు భాష్యం వ్రాయించిన కళోద్ధారకులు పంచాంగ సంస్కరణ కావించిన జ్యోతిశ్శాస్త్రజ్ఞులు, పెక్కు వైజ్ఞానిక రచనలు చేసిన రచయితలు వీటన్నిటికీ బంగారు పూతగా శీల వంతులు, విద్యార్థి వత్సలులు. ఆయన శత జయంతి సందర్భంగా జులై 9, 10తేదీలలో త్యాగరాజ సదనంలో రెండు రోజుల పాటు ఆకాశవాణి మాజీ డైరెక్టరు డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు అధ్యక్షతన ఉత్సవాలు మహోత్సాంతో జరిగాయి మొదటి రోజున లోకాయుక్త శ్రీ అవుల సాంబశివరావు ముఖ్య అతిధిగా విచ్చేసి ఆచార్య అప్పారావు చిత్ర పటాన్ని ఆవిష్కరించారు డాక్టర్ నటరాజ రామకృష్ణ, శ్రీ కల్లూరి వీరభద్ర శాస్త్రి, డాక్టర్ అర్క సోమయాజులు, డాక్టర్ యడ్లపాటి సూర్యనారాయణ, శ్రీ జైనుల్ అబ్దీన్ మున్నగు వారు ఆయన బహు ముఖ పాండిత్య, కార్య కలాప వైభవాన్ని ప్రశంసించారు

సంస్కృత శాసనాలలో తెలుగు పదాలు :

జులై 9న తెలుగు భాషా సమితి ఆవరణలో జగిన తెలుగు గోష్టి సమావేశంలో పల్లవ, కళింగ రాజుల సంస్కృత శాసనాలలోని తెలుగు పదాలపై చర్చ జరిగింది. 6వ శతాబ్దపు పల్లవ నరసింహవర్మ పాంటూరు (పాటూరు) శాసనంలో 170 తెలుగు పేర్లున్నాయని డాక్టర్ పి పరబ్రహ్మశాస్త్రి వివరించారు వాటిలో గోలశర్మ, అవలశర్మ, రాతశర్మ, బద్దశర్మ, కాపటశర్మ, శబరశర్మ, దోనశర్మ, వీధిశర్మ, కొట్టిశర్మ, స్కందభటముక్కశర్మ,, కాటశర్మ, కాటిశర్మ, రుద్రవిష్ణు హస్తిశర్మ అనే పేర్లపై చర్చ జరిగింది గోలశర్మ కోల (వరాహం) శర్మ కావచ్చునని, కాపటశర్మ కర్పచ శర్మ కావచ్చునని, కొట్టిశర్మ కోటప్ప అనే స్థానిక దేవత కావచ్చుని శ్రీ చీమకుర్తి శేషగిరిరావు అన్నారు అలాగే కాట, కాటి, కొండ స్థానిక దేవతల పేర్లన్నారు హరి హరా భేద సిద్ధాంతం తిక్కన కాలం నుంచే రాలేదని, అంతకు ముందే ఉందనడానికి రుద్ర విష్ణుహస్తి శర్మ పేరు తార్కాణమని డాక్టర్ పరబ్రహ్మశాస్త్రి అన్నారు. చందులూరు శాసనంలోని ఇరాడి మహాపథం రాజమార్గం కావచ్చునని, ఇరాడి అనే క్షత్రియ శాఖ కేరళులలో నేడూ వున్నదని, పల్లవుల మూల పురుషుడు వీర కురుచ అనేపేరు పహ్లవుల కురుష్ నుంచి వచ్చి వుంటుందని శ్రీ రాంబట్ల కృష్ణమూర్తి అన్నారు చర్చలలో శ్రీయుతులు చీమకుర్తి శేషగిరిరావు, డాక్టర్ పరబ్రహ్మ శాస్త్రి, యార్లగడ్డ ఆంజనేయులు, పాతూరి రామశాస్త్రి, డాక్టర్ ముదిగొండ వీరభద్రశాస్త్రి, డాక్టర్ అవధానుల విజయకుమార్, డాక్టర్ రమాపతిరావు, డాక్టర్ చింతా వేంకటేశ్వర్లు, డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ శివరామమూర్తి మున్నగువారు పాల్గొన్నారు

శ్రీ దేవులపల్లి వేంకటేశ్వర రావు కాలధర్మం :

రెవెల్యూషన్ కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట లెనినిస్ యూనిట్ సెంటర్ కేంద్ర కమిటీ కార్యదర్శి, నిజాం నిరంకుశ పరిపాలనను, రజాకర్ పరిపాలనను ఎదిరించి పోరాడిన వీరుడు శ్రీ దేవులపల్లి వేంకటేశ్వర రావు జులై 12వ తేదీ రాత్రి హైదరాబాదులో మరణించారు ఆయన వయస్సు 64 ఏళ్ళు ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు



ఆయన 1977లో వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామంలో జన్మించారు కాని, ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా, బండ మీది చందు పట్ల. చంద్రపట్లలో ఆయన భౌతికకాయానికి జల్లై 13న జరిగాయి ఆయన ఒక దఫా పార్లమెంటు సభ్యుడుగా వున్నారు 1948 సెప్టెంబరులో భారత ప్రభుత్వ సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ప్రవేశించి నిజాం పాలన నుంచి ప్రజలను విముక్తం చేసింది గనుక సాయుధ పోరాటం విరమించాలని శ్రీ రావి నారాయణ రెడ్డి వర్గం వాదించగా, దానిని తొలిసారిగా ప్రతిఘటించిన వాడు దేవులపల్లి ఆయన 1975లో శ్రీ తరిమెల నాగి రెడ్డితో పాటు భారత విప్లవకార సమైక్య కేంద్రం స్థాపించారు ఆయన ఎక్కు గ్రంధాలు రచించారు తెలంగాణా పోరాటంపె వేయి పుటల గ్రంథం చివరి దశలో వ్రాశారు అది ముద్రణలో వుందని ఆయన అనుయాయులు తెలిపారు.

భారత – గ్రీక్ సంబంధాలు :

జులై 12వ తేదీన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన సాహిత్య సమావేశంలో టెక్సాస్‌లోని ఆలింగ్టన్‌లో గ్రీకు భాషా చార్యులు శ్రీ ఎర్విన్‌బిషప్ గ్రీకు – సంస్కృత భాషల సంబంధాన్ని వివరించారు గ్రీస్ చిన్నదేశమైనా దాని భాషా సాహిత్యాల ప్రభావం పాశ్చాత్య దేశాలపై అపారమని, గ్రీక్ సంస్కృతాలు ఒకే భాషా కుటుంబానికి చెందినవని అలెగ్జాండర్ కాలానికి ముందే ఉభయ దేశాల సంబంధం వుందని ఆయన సోదాహరణంగా వివరించారు భారత దేశంతో ప్రాకృత సంస్కృతాలున్నట్లు ప్రాచీన గ్రీక్‌లోనూ వున్నది అతి ప్రాచీనమైన గ్రీస్ వ్యవహార భాష గ్రీకాయినే అని ఆయన అన్నారు భారతీయ పురాణాలకు, గ్రీసు పురాణాలకు చాలా పోలికలున్నాయని అన్నారు ఆధునిక గ్రీక్ భాషా వాఙ్మయాలపై పాశ్చాత్య ప్రభావం పడిందని అన్నారు సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ దాశరధి గ్రీక్ కవి శాఫో రచనలు వినిపించారు ముఖ్య అతిధిగా ఉన్న శ్రీ ఎల్లోరా జానపద సాహిత్యానికి తాము చేసిన కృషి తెలిపారు ఆచార్య తిరుమల ప్రసంగించారు టెక్సాస్ ఉంటున్న భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ ఎం రాజగోపాల్ తమ తెలుగు కవితను వినిపించారు సమావేశం ప్రారంభంలో భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం ఎల్ నరసింహారావు స్వాగతం చెప్పారు చివరకు శ్రీ అక్కిరాజు జగన్నాధరావు ధన్యవాదాలు సమర్పించారు నీలి ధర్మవరం పట్టుచీర కట్టుకున్న శ్రీమతి ఇర్విన్ బిషప్ శ్రోతలను విశేషంగా ఆకర్షించారు

ఉపశ్రుతి :

తాతా, సిటీ బస్సులు స్టాపుల్లో ఆగవుకదా ఎట్లా ఎక్కుదాం?– అని సందేహం వచ్చింది నా మనమడు ఉదయనకు అవి ఆగడానికి కాదు నాయనా, తిరగడానికే–అన్నాడు బస్సు స్టాపులో నిలుచున్న ఒక పెద్ద మనిషి ఎగతాళిగా మరి జనానికి ఏం లాభం?–– అన్నాడు ఉదయన నాయనా, ఈ ప్రశ్నకు రోడ్డు రవాణా శాఖకు తోచలేదుసుమా!– అన్నారు మరొక ప్రయాణీకుడు

–తిరుమల రామచంద్ర

అవీ ఇవీ అన్నీ

తెలుగు రచయితకు తమిళ యూనివర్సిటీ అవార్డు

తంజావూరు తమిళ విశ్వవిద్యాలయంవారు తమిళం నుంచీ ఇతర భాషలలోనికి పరివర్తనమైన ఉత్తమ అనువాదాలకు ప్రకటించిన అయిదువేల రూపాయల అవార్డు తెలుగు రచయిత మధురాంతకం రాజారాంగారికి లభించింది. భారతీయ జ్ఞానపీఠ బహుమానాన్ని అందుకొన్న శ్రీ అఖిలన్ నవల 'చిత్రప్పావై'ని శ్రీ రాజారాం తెనుగులోకి అనువదించారు. ఈ పుస్తకాన్ని విజయవాడ కమలా పబ్లిషింగ్ హౌస్ వారు ప్రచురించారు. *

ఉత్తరాలు

[6వ పేజీ తరువాయి]

పీపావిండా తీర్థం....

ఒక విలేఖరి తెలుగు వోటరుల వైఖరులని గురించి వ్రాసిన వ్యాఖ్య చదివాను.

భారత జాతీయోద్యమంలో కాంగ్రెస్‌పార్టీదే ప్రధాన పాత్ర. పండిత జవహర్‌లాల్ నెహ్రూ కొన్ని తప్పులు చేసి ఉండవచ్చు కాని, ఆయన (1) ప్రజాసామ్యవాది. (2) వ్యక్తిగా అవినీతికి అతీతుడు. (3) సోషలిస్టు.

పండిత నెహ్రూ సోషలిస్ట్ కాబట్టి కేంద్రీకృత ప్రణాళికా పద్ధతిని అనుసరించారు. ఆయన జీవితం మొదటినుంచి చివరిదాక త్యాగమయం.

అంతేకాదు పండిత నెహ్రూ అత్యవసర పరిస్థితి ఏదీలేకుండానే ఏలగలిగారు. పండిత నెహ్రూ కుమార్తెయొక్క రాజకీయ చరిత్ర అంత నిష్కళంకమైనది కాదు. అయినాసరే 1977 లో, 1978 లో, 1980 లో తెలుగు వోటరులు ఆమెను ఘనంగా గెలిపించారు.

శ్రీమతి గాంధీ ఎన్నో అపాయాలకి పాలుపడి యుండవచ్చు. పేరిగాళ్ళని ముఖ్యమంత్రులను చేసియుండవచ్చుగాని వోటరులు ఆమెని 1983లో గెలిపించకపోవడానికి ఇవన్నీ కారణాలు కావుకదా ?

శ్రీ రామారావు చరిత్రని తీసుకుంటే ఆయన జీవితంలో ధన సంపాదనతప్ప వేరే ఆశయం లేనివారని సందేహం లేకుండా తెలుస్తుంది. ఆయన ఎప్పుడూ ఏ త్యాగమూ చెయ్యలేదు, జాతీయోద్యమంలో పాల్గొనలేదు. దానధర్మాలు చెయ్యలేదు. ఏదో ఒకసారి రు. 10,000 ఒక కళాశాలకి ఇస్తానని ఎగగొట్టిన మహాశయుడు ఆయన.

శ్రీమతి గాంధీ కాంగ్రెస్ ఆదర్శాలకి దూరం అయితే, వోటరులు కోపంవచ్చి శ్రీ రామారావుకి వోటు వేశారా ?

ఆమెమీద కోపంగాఉంటే 1977 లోనే ఆ సంగతి బయటపడి వుండాలి.

నిజానికి 1983 లో గెలిచినది సినిమా మోజు. సగటు తెలుగు వోటర్లు, మదర్ థెరేసాకీ, జయమాలినికీ మధ్య పోటీవస్తే ఎవరికి తమ వోటు వేస్తారో, ఊహించడం కష్టంగాదు.

సినిమానటుల ఎంగిలినీళ్లు తాగేవారు, కాళ్ళని కొబ్బరినీటితో కడిగి ఆ నీటిని పవిత్రంగా భావించేవారూ రాజకీయంగా గొప్ప విచక్షణ కలవారంటే నేను నమ్మలేకుండా ఉన్నాను.

ఒకరిని తప్పు అంటే ఇంకొకరికి వప్పు చూపించటం కాదనటానికి బాగానే ఉంటుంది. అంతే.

కాంగ్రెస్ (ఇందిర) పార్టీమీద కోపంవచ్చి' తెలుగుదేశం పార్టీకి వోటు వెయ్యడం ఎలాగ ఉంటుందంటే — ఒక డాక్టరు మంచి మందు ఇవ్వటంలేదని కోపంవచ్చి రోడ్‌మీద తాయెత్తులు అమ్మేవారిని ఆశ్రయించినట్లు ఉంటుంది. ఆశ్రయించటమేకాకుండా అలాంటివారి ఎంగిలిని తీర్థంగా పుచ్చుకోవటం, వారి కాళ్ళని కొబ్బరి నీళ్ళతో కడగటమూకూడా చేస్తే ?!

ఒకప్పుడు పశ్చిమ బెంగాలు, తమిళనాడు అగ్రరాష్ట్రాలుగా ఉండేవి. ఈనాడు వాటి పరిస్థితి ఏమిటి ?

కొన్ని "ప్రతిపక్షాల" నాయకులు తెలుగు దేశం ముందు "దాసోహం" అంటూ తమ నడవడికి పెద్ద నీతి ఏదో ఉన్నట్లు నటిస్తున్నారు. భారతీయ జనతాపార్టీ నాయకుల నడవడి దీనికొక నిదర్శనం. ఒకప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇదే పని చేసేవారు. కాంగ్రెస్‌పార్టీ ఒకదానిని ఆశ్రయించి ప్రతిపక్షాలవారిమంటూ నాటకం ఆడేవారు !

జి. రామలింగం, మదరాసు. ★

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawad' 3,
Editor S Radhakrishna


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
Prem
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ


స్పందించే
నూలు చీరలు
రాజ్‌కమల్ ®
కాటన్ ప్రింటెడ్ చీరలు
International's
MARKET QUEEN
342178®
రాజ్‌కమల్ చీరలో సినీలాకాశపు తార రాధ.
kiron/rks/84